www.prajadarbar.net

31 YEARS

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G.VENU GOPAL SHARMA

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది అడ్రస్సుకు తెలుపగలరు

ప్రజాదర్బార్ కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040 - 27201814, 9440391525
Email: prajadarbar94@gmail.com

సంపుటి : 31, సంచిక : 109 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | FRIDAY, 01 AUGUST 2025 | పేజీలు : 12+8, వెల : రూ.4.00

## సరోగసి పేరుతో సృష్టిలో మోసాలు

**రిమాండ్ రిపోర్టులో వెల్లడించిన పోలీసులు**




**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** సృష్టి యూనివర్సల్ ఫెర్టిలిటీ సెంటర్ ముసుగులో దారుణాలు సాగించిన డాక్టర్ నమ్రత కేసులో అనేక అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. ఐవిఎఫ్ కోసం వచ్చిన వారిని సరోగసీ వైపు దారిమళ్లించి లక్షలు దండుకున్నట్లు గుర్తించారు. నమ్రతను 5 రోజుల పోలీసు కస్టడీకి కోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించిన కీలక అంశాలను పోలీసులు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు.

మిగతా 2లో

## దేశ ప్రయోజనాలపై రాజీపడేది లేదు

**ట్రంప్ వాణిజ్య సుంకాలపై పీయూష్ గోయల్**

**లోక్‌సభలో ప్రకటించిన కేంద్రమంత్రి**

**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :** దేశ ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోనున్నట్లు- వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఆగస్టు 1 నుంచి భారత వస్తువులపై 25శాతం టారిఫ్ విధిస్తున్నట్లు- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

మిగతా 2లో

# పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే తుది నిర్ణయం

- ఫిరాయింపులపై పార్లమెంట్ సమీక్షించాలి
- బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీం తీర్పు

**3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందే ..**





**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :** తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్‌ను అనుమతించిన సుప్రీం ధర్మాసనం.. వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అయితే, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు వేటు వేయాలంటూ బీఆర్ఎస్ చేసిన విజ్ఞప్తిని సీజేఐ గవాయ్ తోసిపుచ్చారు. అదే సమయంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించాలనే అంశంపై పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ గవాయ్ ఆదేశించారు. కాగా, ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపుల కేసుపై సుప్రీంకోర్టులో సుధీర్ఘ వాదనలు జరిగాయి. స్పీకర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలనే అంశంలో కోర్టులు జోక్యం చేసుకోవచ్చా లేదా అనే దానిపై సుప్రీంకోర్టులో సుధీర్ఘ వాదనలు నడిచాయి. ఈ వాదనల అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ 3వ తేదీన జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేసింది. బిఆర్ఎస్ నుంచి పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలను వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోపు నిర్ణయించాలని సూచించింది. ఏ ఎమ్మెల్యే అయినా.. స్పీకర్ ప్రక్రియను పొడిగించాలని అడగకూడదు. అలా చేస్తే స్పీకర్ ప్రతికూల నిర్ణయాలు తీసుకోవచ్చు. రాజకీయ ఫిరాయింపులు జాతీయ చర్చనీయాంశంగా మారింది. దాన్ని అరికట్టకపోతే.. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే శక్తి దానికి ఉందని వ్యాఖ్యానించారు. వివిధ సందర్భాల్లో ఈ అంశంపై పార్లమెంటులో చేసిన వివిధ ప్రసంగాలను కూడా పరిశీలించాం. రాజేష్ పైలట్.. దేవేంద్ర నాథ్ ముని లాగా.. అనర్హత చర్యలపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడం కోర్టుల ముందు జాప్యాన్ని నివారించడమే. పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు కట్టబెట్టారు. ఆర్టికల్స్ 136, 226, 227 లకు సంబంధించి న్యాయ సమీక్ష అధికారాలు చాలా పరిమితంగా ఉన్నాయి. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల్లో జోక్యం చేసుకోవడంలో డివిజన్ బెంచ్ తప్పు చేసింది. స్పీకర్ ఒక న్యాయనిర్ణేత

మిగతా 2లో



## ముగిసిన అమెరికా కాన్సుల్ జనరల్ పదవీకాలం

## జెన్నిఫర్ లార్సన్‌కు శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్‌గా తన పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న జెన్నిఫర్ లార్సన్‌కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే చేనేత చీరను ఆమెకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ - అమెరికా మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు ఆమె విశేష కృషి చేశారని కొనియాడారు. విద్య, సాంస్కృతిక మార్పిడి, వాణిజ్య రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. ఆమె అందించిన సహకారం,దార్శనికతకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లోనూ తెలంగాణ -అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అయ్యేలా సహకారం అందించాలని కోరారు. ఆమె తదుపరి ప్రయాణంలోనూ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## సీఐడీ మాజీ చీఫ్ సంజయ్‌కు షాక్

**ముందస్తు బెయిల్ రద్దు చేసిన సుప్రీం**

**మూడు వారాల్లోగా లొంగిపోవాలని ఆదేశం**



**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :** ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. సంజయ్‌కు ముందస్తు బెయిల్ ఇస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేస్తూ గురువారం ఆదేశాలు జారీ చేసింది. అగ్నిమాపక విభాగంలో అవినీతి కేసులో ఆయనపై ఏపీ ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో సంజయ్‌కు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. ఉన్నత న్యాయస్థానం తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీనిపై సుదీర్ఘ వాదనల తర్వాత జస్టిస్ అమానుతుల్లా, జస్టిస్ ఎస్.వి.ఎన్ భట్టి ధర్మాసనం ఇవాళ తీర్పు వెలువరించింది.

## సుప్రీం తీర్పుపై నిపుణులతో చర్చించి నిర్ణయం

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టీకరణ



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** ఫిరాయింపుల ఎమ్మెల్యేల వ్యవహారంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. తనకు మూడు నెలల గడువు విధించడంపై న్యాయ నిపుణులతో చర్చించాకే తదుపరి నిర్ణయానికి వెళ్తామని అన్నారు. ఈ క్రమంలో ధన్‌ఖడ్ వ్యాఖ్యల ప్రస్తావన తెచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు పై న్యాయ నిపుణులతో చర్చిస్తా. మాజీ ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఏం మాట్లాడారో అందరూ చూశారు. వాటిని కూడా మేము పరిశీలిస్తున్నాం. గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చాం. సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించాకే అన్ని వివరాలు త్వరలో చెప్తా అని అన్నారు. ఇదిలా ఉంటే.. పార్టీ మారిన పది మందిపై తొలుత తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఆ సమయంలో.. విచారణ షెడ్యూల్ కోసం సింగిల్ బెంచ్ జడ్జి తెలంగాణ స్పీకర్‌కు నాలుగు వారాల గడువు విధించారు. అయితే డివిజనల్ బెంజ్ దానిని కొట్టేసింది. ఇక ఇవాళ్టి తీర్పులో ఫిరాయింపులపై చర్యల విషయంలో స్పీకర్‌కు సుప్రీం కోర్టు మూడు నెలల కాలపరిమితి విధించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి, గవర్నర్‌లకు గడువు విధిస్తూ సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉప రాష్ట్రపతి హోదాలో ఓ కార్యక్రమానికి హాజరైన ధన్‌ఖడ్.. సుప్రీం కోర్టుపై తీవ్ర వ్యాఖ్యలే చేశారు. పార్లమెంటే సుప్రీం అని. ఎన్ని-కై-న ప్రజాప్రతినిధులే రాజ్యాంగ ప్రకారం అల్టిమేట్ మాస్టర్స్ అని అన్నారాయన. 'సుప్రీం కోర్టు రాష్ట్రపతికి గడువు విధించడం తగదు. ఇప్పుడు జడ్జీలు శాసనాలు చేస్తారు, కార్యనిర్వాహక విధులు నిర్వర్తిస్తారు, సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు' అని విమర్శించారు. న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్య శక్తులపై అణుక్షిపణి ప్రయోగించకూడదు అని తీవ్ర వ్యాఖ్య చేశారాయన. అయితే.. పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలన్న

మిగతా 2లో

## భారత ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం

**కేంద్రంపై రాహుల్ విమర్శలు**



**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :** భారతదేశ ఆర్థిక వ్యవస్థ నిర్జీవ స్థితిలో ఉందని ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మినహా అందరికీ తెలుసునని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక వ్యవస్థను

మిగతా 2లో

## నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం

**ప్రమాణ స్వీకారం చేయించిన చీఫ్ జస్టిస్**




**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** తెలంగాణ హైకోర్టులో కొత్తగా నియమితులైన నలుగురు జడ్జిలు ప్రమాణ స్వీకారం చేశారు. చీఫ్ జస్టిస్ వీరితో ప్రమాణం చేయించారు. జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్, జస్టిస్ రామకృష్ణా రెడ్డి, జస్టిస్ సుద్దాల చలపతిరావు, జస్టిస్ గౌస్ మీరా మొహియుద్దీన్‌తో సీజే జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ ప్రమాణం చేయించారు. హైకోర్టులో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు న్యాయమూర్తులు, లాయర్లు హాజరయ్యారు. హైకోర్టులో లాయర్లుగా ఉన్న ఈ నలుగురిని జడ్జిలుగా నియమించాలంటూ సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. దీంతో వారి

మిగతా 2లో

## రైల్వేలపై సమాచార హక్కు చట్టం కింద ఆరా

**విభజన చట్టం ప్రకారం కాజీపేట రైల్వే కోచ్**

**ఎపికి విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు**



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** సమాచార హక్కు కింద అడిగిన ప్రశ్నకు రైల్వే మంత్రిత్వ శాఖ నుంచి సమాధానం వచ్చింది. ఏపీ తెలంగాణ రెండు రాష్ట్రాలుగా విడిపోయి దాదాపు దశాబ్దకాలం దాటేసింది. ఈ క్రమంలో రెండు రాష్ట్రాలకు ఏం దక్కింది అనే ప్రశ్నకు రైల్వేల నుంచి వివరణ వచ్చింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం అమలులో భాగంగా.. రైల్వే మంత్రిత్వ శాఖ విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటు- చేస్తోందని వెల్లడించింది. ఇదే క్రమంలో తెలంగాణలోని కాజీపేటలో రైల్వే కేచ్ ఫ్యాక్టరీని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు- బదులిచ్చింది. దీనికి తోడు ఏపీ రాజధాని అమరావతిని ఇతర ప్రాంతాలతో కలిపేందుకు రైల్వే స్టేషన్లను నిర్మించనున్నట్లు- ప్రకటించింది. ఈ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు స్టార్ట్ అయినట్లు- రైల్వే శాఖ వెల్లడించింది. రైల్వే బోర్డు జాయింట్ డైరెక్టర్ సునీల్ ప్రభాత్ వివరాలను అందిస్తూ.. చట్టంలోని మౌలిక సదుపాయాలకు సంబంధించిన షెడ్యూల్ 13లోని 8, 10 ,11 అంశాలు మంత్రిత్వ శాఖకు సంబంధించినవని.. ఈ ప్రాజెక్టుల అమలు ప్రస్తుతం వివిధ దశల్లో ఉందని స్పష్టం చేశారు. షెడ్యూల్ లోని 8వ అంశం కింద కొత్తగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాని మోదీ జనవరి 8న శంకుస్థాపన చేశారు. భవనాల నిర్మాణానికి టెండర్లు కూడా పిలవబడ్డాయి. షెడ్యూల్ లోని 10వ అంశం కింద వివిధ రకాల ఆధునిక రైల్వే స్టాక్‌లను తయారు చేసి నిర్వహించగల సామర్థం గల రైలు తయారీ యూనిట్‌ను తెలంగాణలోని కాజీపేటలో అభివృద్ధి చేయాలని భారతీయ రైల్వే ఎ÷-లాన్ చేసింది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ అనుమతి మంజూరై రైల్ వికాస్ నిగమన్ లిమి-టె-డ్ కి అప్పగించబడింది. ఇక షెడ్యూల్ లోని 11వ అంశం కింద ఏపీ కొత్త రాజధాని అమరావతికి ప్రత్యక్ష రైలు కనెక్టివిటీ-ని అందించాలని నిర్ణయించారు.

## మీరు చెప్పే రాజ్యాంగాన్ని ఆచరిస్తారా?

- సుప్రీం తీర్పుపై రాహుల్‌కు హరీష్‌రావు ప్రశ్న



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు- పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ అంశాన్ని హరీశ్‌రావు ప్రస్తావిస్తూ.. మీరు బోధించే వాటిని మీరు ఆచరించగలరా..? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. మీ తండ్రి దివంగత రాజీవ్ గాంధీ 52వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశపెట్టిన ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్పీకర్‌ను మీరు కోరుతారా..? అని ప్రశ్నించారు. లేదా రాజ్యాంగాన్ని చేతిలో మోసుకెళ్లడం కేవలం ఎన్నికల మోసమా..? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు నిలదీశారు.

## ట్రంప్ టారిఫ్ ఒత్తిళ్లకు తలొగ్గొద్దు

**కేంద్రానికి శశిథరూర్ సూచన**



**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :** ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గదన్ని కాంగ్రెస్ సీనియర్ నేత,ఎంపి శశిథరూర్ అన్నారు. ఇఇ మన వాణిజ్యంపై తీవ్రప్రభావం చూపుతుందని అన్నారు. భారత దిగుమతులపై 25శాతం సుంకంతో పాటు అదనంగా జరిమానాలు విధిస్తున్నట్లు- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ స్పందించారు. వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్న తరుణంలో ఇలాంటి ప్రకటన సరికాదన్నారు. గురువారం పార్లమెంటు వెలుపల విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న మంత్రి జూపల్లి ఎమ్మెల్యే





**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి జూలై 31**

శ్రీశైల మహాక్షేత్రంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారిని గురువారం తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దర్శించుకున్నారు. వీరికి ఆలయ ప్రధాన గోపురం వద్ద దేవస్థాన అధికారులు, పండితులు, ఇతర సిబ్బంది వేద మంత్రోచ్చరణల మధ్య స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మల్లికార్జున స్వామి, భ్రమరాంభ అమ్మవారిని ఎన్నిసార్లు చూసినా తనివి తీరదని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. అనంతరం శ్రీశైలం డ్యాంలో మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బోటు ప్రయాణం చేశారు. భూపాలపల్లి నియోజకవర్గంలో పర్యాటక అభివృద్ధిపై మంత్రితో ఎమ్మెల్యే చర్చించారు. పర్యాటక అవకాశాలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన, భద్రత, మరియు పర్యాటక ప్రదేశాల అభివృద్ధి తదితర విషయాలను ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అంతకుముందు శ్రీశైలం లో ఆల్ ఇండియా వెలమ సంక్షేమ భవన్ ను మంత్రితో కలిసి ప్రారంభించి, అక్కడ జరిగిన సభలో పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న సదస్సులో ఆర్ఎంపీ, పీఎంపీలందరూ పాల్గొనాలి

**ఆర్.ఎం.పి, పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల అధ్యక్షులు ధర్మారపు హనుమంతు**

**ఈ సదస్సులో పాల్గొని ఆర్.ఎం.పి, పిఎంపీలపై చర్యలు**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (కొమ్మనబోయిన యాకయ్య) (తొర్రూరు) జులై 31 (ప్రజాదర్బార్):**

కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమక్షంలో ఆగస్టు 4న నిర్వహిస్తున్న ఆర్.ఎం.పి పి.ఎం.పి అవగాహన సదస్సులో ప్రతి ఒక్క గ్రామీణ వైద్యుడు పాల్గొనాలని ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల అధ్యక్షులు ధర్మారపు హనుమంతు అన్నారు. గురువారం స్థానిక పట్టణ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హనుమంతు మాట్లాడుతూ తొర్రూరు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్లుగా కొనసాగుతున్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ అవగాహన సదస్సులో పాల్గొనాలని లేనియెడల వారిపై సంఘం ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సూచనల మేరకు చర్యలు ఉంటాయని అన్నారు. ఆగస్టు 4న ఎన్ని పనులున్న వదులుకొని ఈ అవగాహన సదస్సులో తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్ఎంపీ పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనపురపు వెంకన్న, తొర్రూరు మండల గౌరవ అధ్యక్షులు సింగారపు భీమయ్య, ప్రధాన కార్యదర్శి మన్నెం వెంకన్న, కోశాధికారి గద్దల వెంకటేష్, ఉపాధ్యక్షులు గడ్డం రాజమౌళి, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మనబోయిన యాకయ్య, గౌరవ సలహాదారులు బైరి శంకరయ్య, కే విశ్వనాథం, బిక్షపతి, జంజీరాల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో ఇకపై ఫేస్ క్యాప్చర్ తప్పనిసరి సిడిపిఓ ముత్తమ్మ

**అశ్వారావుపేట ప్రజా దర్బార్ జులై 31**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని గెస్ట్ హౌస్ బజారులోని అంగన్వాడి కేంద్రంలో గురువారం సిడిపిఓ ముత్తమ్మ ఆధ్వర్యంలో సెక్టర్ మీటింగ్ నిర్వహించారు. సెక్టార్ మీటింగ్ లో 31 అంగన్వాడీ కేంద్రాలు వారు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇకపై ప్రతి అంగన్వాడి కేంద్రంలో ఫేస్ క్యాప్చర్ తోనే లబ్ధిదారులకి ఫీడింగ్ అందజేయాలి అని ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు గర్భిణీ స్త్రీలకు కచ్చితంగా పేస్ క్యాప్చర్ తోనే ఫీడింగ్ అందించి ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేసుకోవాలి అని వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ సూపర్వైజర్ పద్మ, అంగన్వాడీ టీచర్లు ఉష దేవి,రాదా, రాజేశ్వరి, మణి,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# ములుకనూరు సహకార సంఘం సేవలు భేష్

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ములుకనూరు పాల డెయిరీ, సహకార బ్యాంకును సందర్శించిన జిల్లా కలెక్టర్**



**హనుమకొండ ప్రజాదర్బార్ జూలై 31:**

ములుకనూరు మహిళా సహకార సంఘం ద్వారా నిర్వహిస్తున్న పాల డెయిరీ నిర్వహణ, అదేవిధంగా ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం అందిస్తున్న సేవలు బాగున్నాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని ములుకనూరు మహిళా సహకార పాల సంఘం (డెయిరీ), ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘంను హనుమకొండ జిల్లా కలెక్టర్ సందర్శించారు. పాల డియిరీ ని సందర్శించిన కలెక్టర్ మహిళా సహకార సంఘం ఆధ్వర్యంలో డెయిరీ ఎప్పుడు ప్రారంభించారు, ఎంత పెట్టుబడి, ఎలాంటి వనరులతో ప్రారంభించారు, గ్రామాలలో పాల సేకరణ ఎలా చేస్తారని, సేకరించిన పాల క్వాలిటీని ఎలా పరీక్షిస్తారని, రవాణా సదుపాయాలు, ప్రాసెసింగ్ ఏ విధంగా చేస్తుంటారని, రోజువారీగా ఎన్ని వేల లీటర్ల పాల సేకరణ జరుగుతుందని, మహిళా సంఘాల ప్రతినిధులకు ఎంత ప్రయోజనం కలుగుతుందని, ఏయే ప్రోడక్ట్లకు లాభాలు వస్తుంటాయని డెయిరీ జీఎం భాస్కర్ రెడ్డిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డెయిరీ నిర్వహణకు సంబంధించిన అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ వీక్షించారు. డెయిరీలో గ్రామాల వారీగా సేకరించిన పాలను ఏ విధంగా పాశ్చరైజేషన్, శీతలీకరణ, పాల ప్యాకెట్ల తయారీ భాగాలు, రవాణా వాహనాలను కలెక్టర్ పరిశీలించి వాటిని గురించిన వివరాలను జిఎం భాస్కర్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం భీమదేవరపల్లి గ్రామంలో పాల సేకరణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ కేంద్రం ద్వారా రోజుకు ఎన్ని లీటర్ల పాల సేకరణ జరుగుతుంది, పాల నాణ్యతను పరీక్షించే విధానం, పాడి రైతులకు బిల్లుల చెల్లింపు గురించిన వివరాలను పాల సేకరణ కేంద్రం నిర్వహిస్తున్న మహిళలను కలెక్టర్ మాట్లాడి వాటి వివరాలను తెలుసుకున్నారు. అదేవిధంగాములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం ను సందర్శించిన జిల్లా కలెక్టర్ అక్కడికి వచ్చిన రైతులతో మాట్లాడారు. ఈ బ్యాంకు ద్వారా ఎన్ని రకాల లోన్లు ఇస్తున్నారని, లోన్ రికవరీ ఎలా చేస్తుంటారని, సేవింగ్స్ చేస్తున్న ఖాతాదారులకు ఎలాంటి సౌకర్యాలు అందిస్తున్నారని కలెక్టర్ అడగగా జీఎం రామ్ రెడ్డి, సీనియర్ మేనేజర్ వెంకటేశ్వరరావు వాటి వివరాలను తెలియజేశారు. సహకార రంగంలో దశాబ్దాలుగా మహిళా డెయిరీ, సహకార గ్రామీణ పరపతి సంఘం విజయవంతంగా సాగుతుండడం పట్ల కలెక్టర్ సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ స్ఫూర్తితోనే పరకాల మహిళా డెయిరీ చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మహిళా డెయిరీని సందర్శించారు. ఈ సందర్భంగా డి ఆర్ డి ఓ మేన శ్రీను, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, మహిళా సహకార సంఘం డైరెక్టర్లు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనుల్లో వేగం పెంచండి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




**వికారాబాద్ జిల్లాప్రతినిధి, జులై31(ప్రజాదర్బార్)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం మినీ వీడియో కాన్ఫరెన్సు హాలు నందు హౌసింగ్ అధికారులతో వికారాబాద్, తాండూర్, పరిగి, కొడంగల్ మున్సిపాలిటీ ల పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించిన పనులు పురోగతి లో ఉండాలని అన్నారు. అర్హుడైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం ప్రభుత్వ ఉద్దేశమని , జీవితంలో సొంత ఇల్లు ఉంటె సమాజంలో వారికీ ఒక గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు.. జిల్లా లో ఇప్పటివరకు 11,785 మంజూరు అయ్యాయని, 5,778 గ్రౌన్డింగ్ అయ్యాయని ,882 ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకున్నారని తెలిపారు. గతం లో ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించి ఇండ్లు మంజూరు అయిన వారికీ బిల్లు తీసుకున్న లబ్దిదారులకు రెండవ సారి అవకాశము లేదని అన్నారు. స్లాబు లేవల్ వరకు జరుగుతున్న పనులు త్వరగా పనులు పూర్తి చేయాలి.ఇప్పటివరకు అయినంత వరకు బిల్లులు జమ అయ్యా యని .వికారాబాద్ మున్సిపల్ పరిధిలో ఇప్పటి వరకు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులలో వేగం పెంచాలని మున్సిపల్ సిబ్బంది ఆదేశించారు. ఇందిరమ్మ నిర్మా ణ పనులు త్వరగా జరిగేలా చొరవ






చూపాలని సంబంధిత అధికారులను కోరారు. అనంతరము పి డి హౌసింగ్ అధికారి పదవి విరమణ పొందుతున్న సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయము తో ఎన్ని సమస్యలు ఉన్న హౌసింగ్ స్కీం ప్రోగ్రాం ను ముందుకు తీసుకు వెళ్లడం జరిగిందని, ప్రభుత్వ ఉద్యోగి నిజాయితీగా ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తే జీవితంలో ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని, ఉద్యోగ బాధ్యతలో భాగంగా మన సర్వీసులో నిబద్ధతతో పనిచేసి ఉన్నతాధికారుల మన్ననలు పొందడం పదవీ విరమణ సమయంలో ఎంతో సంతోషాన్ని ఇ స్తుందని, పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ కలెక్టర్ ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. పదవి విరమణ అనంతరం తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో గడపాలని, అదేవిధంగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆసక్తి ఉన్న కార్యక్రమాలలో ముందుకు సాగాలని కలెక్టర్ కోరారు. వారికీ శాలువాలతో సన్మానం చేసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి,పి డి హౌసింగ్ కృష్ణయ్య, ముక్రం బాబా, డి ఇ సయ్యద్ సాజిద్ , తాండూర్ మున్సిపల్ కమిషనర్ విక్రమ సింహ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దాతను సన్మానించిన ఉపాధ్యాయులు



**దోమ, ప్రజా దర్బార్, (జూలై 31)**

దోమ మండలం అయినాపూర్ లోని ప్రాథమిక పాఠశాలలో డిప్యూటీ తహసీల్దార్ అనిల్ బాబు విద్యార్థులకు హెడ్ ఫోన్ అందించారు. ఈ సందర్భంగా అనిల్ బాబు మాట్లాడుతూ కంప్యూటర్ ఆధారిత, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బోధన కొరకై నా వంతుగా 10 హెడ్ ఫోన్స్ అందజేయడం జరిగిందని,అయినాపూర్ గ్రామంలో బడుగు బలహీన వర్గాల పిల్లలకు కంప్యూటర్ ఆధారిత బోధన చాలా ఉపయోగపడుతుందని,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి వెంకట్ పాల్గొని దాత అందించిన హెడ్ ఫోన్లతో ఉపాధ్యాయులు సక్రమంగా కంప్యూటర్ ఆధారిత బోధన చేయాలని , పాఠశాలకు మిగతా వసతులు కల్పించుటకు పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని అదేవిధంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి వంట ఏజెన్సీలకు రుచికరమైన భోజనాన్ని మెనూ ప్రకారం అమలు చేయాలని సూచించారు. అనంతరం దాతను ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఉన్నత ప్రధానోపాధ్యాయులు విమేగ్య, బాబుచంద్, ఏఏపిసి చైర్పర్సన్ దస్తమ్మ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవికుమార్, ముజీబ్, ఫరాహత్ బేగం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



(మొదటి పేజీ తరువాయి)

## సరోగసి పేరుతో సృష్టిలో మోసాలు

సరోగసీ చేయకపోయినా చేసినట్లు నమ్మించి పలువురు దంపతులను మోసం చేశారని.. ఈ విషయాన్ని డాక్టర్ నమ్రత అంగీకరించారని పేర్కొన్నారు. రాజస్థాన్ దంపతులనూ సరోగసీ విషయంలోనూ నమ్రత మోసం చేశారు. వాళ్లు డీఎన్ఏ పరీక్షల నివేదికలు కావాలని అడగడంతో.. విషయం బయట పడుతుందని తప్పించుకున్నారు. కొన్ని రోజుల సమయం ఇస్తే తప్పును సరిదిద్దుతామని వారికి చెప్పారు. వినకపోవడంతో తన కుమారుడితో రాజస్థాన్ దంపతుల్ని బెదిరించారు. సరోగసీ పేరుతో 'సృష్టి'సెంటర్ చాలా మోసాలు చేసింది. ఐవీఎఫ్ కోసం వచ్చే వారిని సరోగసీ వైపు మళ్లించి డబ్బులు దోచుకున్నారు. ఏపీలో కొంతమంది ఏఎన్ఎంల సహాయం కూడా తీసుకున్నారు. గాంధీ ఆస్పత్రి అనస్థీషియన్ డాక్టర్ సదానందం వీరికి పూర్తిస్థాయిలో సహకరించారని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

## దేశ ప్రయోజనాలపై రాజీపడేది లేదు

**న్యూఢిల్లీ :** దేశ ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోనున్నట్లు- వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఆగస్టు 1 నుంచి భారత వస్తువులపై 25శాతం టారిఫ్ విధిస్తున్నట్లు- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై.. లోక్‌సభలో పీయూష్ గోయల్ మాట్లాడారు. ఈ టారిఫ్ ప్రభావాలను ప్రభుత్వం అధ్యయనం చేస్తోందన్నారు. భారత ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు.గత కొన్ని నెలలుగా భారత్-అమెరికా రెండు దేశాలు సమతుల్య, పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుపుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం రైతులు, చిన్న వ్యాపారులు, ఎంఎంఈలు వంటి వర్గాల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా భావిస్తోందని గోయల్ పేర్కొన్నారు.

## దేశ ప్రయోజనాలపై రాజీపడేది లేదు

చేసిన ప్రకటనపై.. లోక్‌సభలో పీయూష్ గోయల్ మాట్లాడారు. ఈ టారిఫ్ ప్రభావాలను ప్రభుత్వం అధ్యయనం చేస్తోందన్నారు. భారత ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు.గత కొన్ని నెలలుగా భారత్-అమెరికా రెండు దేశాలు సమతుల్య, పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుపుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం రైతులు, చిన్న వ్యాపారులు, ఎంఎంఈలు వంటి వర్గాల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా భావిస్తోందని గోయల్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై అనూహ్యంగా భారీ టారిఫ్ బాంబు విసిరారు. భారత దిగుమతులపై ఏకంగా 25 శాతం సుంకాలు బాదారు. అంతేగాక వీటికి అదనంగా రష్యాతో వర్తకం చేస్తున్నందుకు భారత్‌పై ప్రత్యేకంగా జరిమానా కూడా విధించనున్నట్టు- పేర్కొన్నారు.

## పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే తుది నిర్ణయం

అధికారిగా వ్యవహరిస్తూనే హైకోర్టు, సుప్రీంకోర్టు అధికార పరిధికి లోబడి ఉండే ట్రిబ్యునల్‌గా వ్యవహరిస్తారని తీర్పులో ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ 2014 నవంబర్ 22న తీర్పును పక్కన పెడుతున్నాము. ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి చర్యలు సంవత్సరాల తరబడి సాగడం అర్థరహితంగా అని పేర్కొంది. ఈ అంశంపై సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసిన తర్వాత మాత్రమే స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీసు జారీ చేయడం దురదృష్టకరం అని వ్యాఖ్యానించింది.

### నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం

నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 28న ఆమోదముద్ర వేశారు. దీంతో రాష్ట్ర హైకోర్టులో జడ్జిల సంఖ్య 30కి చేరింది. మొత్తం 42 మంది జడ్జిలు ఉండాలి.

## భారత ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం

బిజెపి నాశనం చేసిందని ధ్వజమెత్తారు. భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ విమర్శ గురించి పార్లమెంట్ ఎదుట గురువారం మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా స్పందించారు. అవును, ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ ఈవిషయం తెలుసునని అన్నారు. ట్రంప్ వాస్తవాన్ని వెల్లడించినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. ఇందులో ఆశ్చర్యం లేదని, అదానీకి సహాయం అందించడం కోసం బిజెపి ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని అన్నారు. అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటుందని, ఆవిషయాన్ని ట్రంప్ స్పష్టం చేస్తారని, ట్రంప్ చెప్పినట్లు ప్రధాని మోడీ చేస్తారని అన్నారు. భారతదేశ దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు- ప్రకటించిన తర్వాత, భారత్,రష్యాల ఆర్థిక వ్యవస్థలు నిర్జీవమైనవని అమెరికా అధ్యక్షులు ప్రకటించిన సంగతి తెలిసిందే.

## సుప్రీం తీర్పుపై నిపుణులతో చర్చించి నిర్ణయం

పిటిషన్ విచారణ సమయంలో సుప్రీం కోర్టు పరోక్షంగా ధన్‌ఖడ్ వ్యాఖ్యలపై స్పందించింది. ఇప్పుడు మేమే కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేస్తున్నామన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నాం. అలాంటి పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన విధించాలని రాష్ట్రపతికి ఆదేశాలు ఇవ్వాలా? అంటూ ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.

## మంచిరేవులలో చిక్కిన చిరుత

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**

గత 12 రోజులుగా అధికారులకు కంటి మీద కునుకులేకుండా చేసిన చిరుతపులి ఎట్టకేలకు చిక్కింది. మంచిరేవులలో ఏర్పాటు- చేసిన బోనులో చిరుత పడిందని అధికారులు ప్రకటించారు. దీనిని నల్లమల్ల అడవిలో వదిలిపెట్టనున్నట్లు- తెలిపారు. నగర శివారులో గత రెండు వారాలుగా చిరుత సంచారం జనాలను భయాందోళనకు గురి చేస్తూ వచ్చింది. మృగవని పార్క్ గ్రేహౌండ్స్ పరిధిలో చిరుత సంచారం కలకలం రేపింది. దీనిని బంధించేందుకు 8 ట్రాప్ కెమెరాలు, 4 బోనులు ఏర్పాటు- చేశారు అధికారుల. అయినా అది చిక్కకుండా అధికారులను ముప్పు తిప్పలు పెట్టింది. ఈ క్రమంలో గత అర్ధరాత్రి దాటాక మొయినాబాద్ ఎకోటిక్ పార్క్‌లో ఏర్పాటు- చేసిన బోనులో చిరుత చిక్కింది. దీనిని నల్లమల అటవీ ప్రాంతంలో వదిలి పెడతామని అధికారులు తెలిపారు.

## సంపాదకీయం

# ప్రధాన సమస్యలపైనా చర్చలు ఏవీ ?

పార్లమెంటులో ఎంపిలకు ప్రజల సమస్యలు పట్టడంలేదు. ఆపరేషన్ సిందూర్‌పై ఎట్టకేలకు చర్చ సాగింది. దీనిపైనా ఈకలు పీకాలని చూశారు. దేశ సార్వభౌమత్వానికి, దేశ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయాల్లో కూడా విపక్షాలు ఐక్యత ప్రదర్శించలేక పోయారు. అన్నింటికి మించి సిందూర్ పేరు పెట్టడంపై జయాబచ్చన్ అభ్యంతరం తెలపడం ఆమె అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. పేరు ఏది పెట్టాలి.... ఉగ్రవాదులను ఎప్పుడు చంపాలి... ఉగ్రవాదులు పాక్‌కు చెందిన వారేనా...కాశ్మీర్‌లోకి వారెలా వచ్చారు... ఎందుకు యుద్ధం ఆపారు.. వంటి సమస్యలు తప్ప ఉగ్రమూకలను ఉసిగొల్పిన పాక్‌ను పీచమణిచామా లేదా అన్నది ఎవ్వరూ మాట్లాడలేదు. ఏం మాట్లాడితే రాజకీయంగా లబ్ది కలుగుతుందో అదే మాట్లాడాలని విపక్ష సభ్యులు నిర్ణయించారు. వారు కాలం గడిపితే చాలని అధికార బిజెపి పక్షం కూడా ఆశిస్తోంది. అసలు సమస్యలు ప్రస్తావించడం బిజెపికి కూడా ఇష్టం లేదు. బీహార్ ఓట్ల సవరణ కూడా ఇలాంటిదే. దీనిపై రచ్చ చేయడం ద్వారా లబ్దిపొందాలన్న లక్ష్యం తప్ప ప్రజలపై వీరికి ప్రేమ లేదు. ప్రజలు ఏమైతే మాకేంటన్న ధోరణితో మన ఎంపిలు పార్లమెంటును ఉపయోగించుకుంటున్నారు. ధర్మస్థలిలో ఆక్రందనలు వినిపించడం లేదు. అక్కడ అధికారంలో కాంగ్రెస్ న్యాయబద్దమైన తక్షణ విచారణకు పూనుకోలేదు. కేవలం సిట్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. దీనిని అత్యవసర కేసుగా గుర్తించి, అక్కడ నిజంగానే అమ్మాయిలన మానప్రాణాలు పోయాయా అని తర్కించడం లేదు. మహిళా ఎంపిలకు కూడా ధర్మస్థలి గురించి చర్చించాలన్న ఆలోచన రాకపోవడం దుర్మార్గం. సిందూర్ పేరెందుకు పెట్టారన్న జయాబచ్చన్ కనీసం ధర్మస్థలి ఘోరాలపై దృష్టి పెట్టివుంటే ఆమెను అభినందించేవారు. ఇకపోతే పార్లమెంటులో ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క సమస్య చర్చకు రావడం లేదు. ప్రజలు ఉద్యోగాలు లేక, ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారు. దీనిని ఎలా అధిగమిద్దామనే విషయంలో చర్చ లేదు. ఒక్కొక్క ఎంపి లక్షల్లో జీత భత్యాలు తీసుకుంటున్నారు. వారికి ప్రజల ఈతిబాధలు పట్టడం లేదు. ఎందుకంటే.. ఇటీవలి కాలంలో సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు ప్రముఖ కంపెనీలు రాత్రికిరాత్రే ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. వీరంతా రోడ్డున పడుతున్నారు. కేవలం ఖర్చులు తగ్గించుకునే క్రమంలో ఇలా చేస్తున్నారు. వీరి ఉద్యోగాలు పోవడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉద్యోగభద్రత లేకుండా చేస్తున్న కంనెనీలపై చర్యలు లేవు. కోటి ఆశలతో ఐటి రంగాన్ని ఎంచుకున్న యువతరంలో కలవరాన్ని సృష్టిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అంటే భవిష్యత్తుకు ఎటువంటి ఢోకా లేదన్న ఒకప్పటి పరిస్థితి ఇప్పుడు మారిపోతోంది. ఏ రోజు ఉద్యోగం ఉంటుందో, ఏ రోజు ఊడుతుందో తెలియని దుస్థితి నెలకొంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్),ఇన్ఫోసిస్ లాంటి సంస్థలు ఎడాపెడా ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. టిసిఎస్ తన ఉద్యోగుల్లో రెండు శాతం మందిని తొలగిస్తున్నట్లు- కొద్దిరోజుల క్రితం ప్రకటన చేసింది. టిసిఎస్ ఒక్కటే 12 వేల మందిని ఇంటికి పంపనుందని సమాచారం. పిడుగుపాటు లాంటి ఈ ప్రకటనతో టిసిఎస్ ఉద్యోగుల్లో కలకలం రేగింది. ఒక్క టిసిఎస్సే కాదు, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్, విప్రోల వంటి సంస్థలదీ ఇదే బాట. ఉద్యోగులను తొలగించడంలో ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ఇలా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో మిడ్‌లెవల్, సీనియర్ మేనేజర్లే అత్యధికులు. మన దేశంలో కొంతకాలంగా టెక్‌రంగం ఒత్తిడిలో కొనసాగుతోంది. సంస్థలు నష్టాల్లో లేనప్పటికీ, గతంతో పోలిస్తే లాభాలు ఆశించినట్లు లేవని చెబుతున్నారు. ఫలితంగా ఐటి సేవల్లో మందగమనం చోటుచేసుకుందన్న అభిప్రాయం వ్యక్తమవు తోంది. గ్లోబల్ క్లయింట్లకు తక్కువ ఖర్చుతో సేవలందించడమన్నది భారత టెకీ రంగం ప్రధాన వ్యూహంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే.సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ముఖ్యంగా 40 అంతకన్నా ఎక్కువ వయసున్న వారు ఉద్యోగాలను కోల్పోతే తిరిగి సంపాదించుకోవడం చాలా కష్టంగా మారుతోంది. చేస్తున్న ఉద్యోగాలపై ఉన్న నమ్మకంతో చేసిన అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న దుస్థితి అక్కడక్కడా కనపడుతోంది. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని సంస్థలు ఉద్యోగులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచుతున్నాయి. అనధికారికంగా పనిగంటలు పెంచడం, పని ఇవ్వకుండా బెంచ్‌పై ఉంచి బెదిరింపులకు పాల్పడటం వంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో తీవ్ర అభద్రతా భావం సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో చోటుచేసుకుంటోంది. మరోవైపు ఈ రంగంలో తగ్గుతున్న ఉద్యోగాల ప్రభావం హైదరాబాద్, బెంగళూరు వంటి చోట్ల అనుబంధ రంగాలపై కూడా పడుతున్నట్లు- పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! కంపెనీల లాభనష్టాల లెక్కలు ఎలా ఉన్నప్పటికీ కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. విధి నిర్వహణకు అవసరమైన నైపుణ్యాల పెంపు బాధ్యతను సంస్థలే స్వీకరించాలి. ఆ సాకుతో ఉద్యోగాలను తొలగించడం మానుకోవాలి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా తమ బతుకులలో పెరుగుతున్న సంక్షోభంపై ఉద్యమించాల్సి ఉంది. దేశీయ సంస్థలే కాదు, గ్లోబల్ టెక్ కంపెనీగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మైక్రోసాఫ్ట్ కూడా భారీ సంఖ్యలో ఉద్యోగులపై వేటు వేస్తోంది. ఈ ఏడాదిలోనే ఆ సంస్థ 15వేల మంది ఉద్యోగులను ఇళ్లకు పంపింది. మే నెలలో ఆరువేల మందిని, జులైలో 9వేల మందిని ఆ సంస్థ తొలగించినట్లు అందుబాటులో ఉన్న గణాంకాలు చెబుతున్నాయి. మైక్రోసాఫ్ట్ మొత్తం ఉద్యోగుల్లో ఇది నాలుగు శాతం! క్లౌడ్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ఉద్యోగులను ఆ సంస్థ తొలగిస్తోంది. వాల్‌స్ట్రీట్ జర్నల్ అధ్యయనం ప్రకారం ఈ ఏడాది జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 61వేల మందికిపైగా టెక్ రంగంలో ఉద్యోగాలు కోల్పోయారు. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ తదితర అంతర్జాతీయ సంస్థల ఉద్యోగులు ఈ జాబితాలో ఉన్నారు. 2019 తరువాత నుండి ఎంట్రీ లెవల్ ఉద్యోగుల నియామకం దాదాపు సగానికి పైగా తగ్గిపోయింది. రానున్న రోజుల్లోనూ ఈ పరిణామం కొనసాగనుంది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావం రోజురోజుకి పెరుగుతుండటంతో సాధారణ కోడింగ్, టెస్టింగ్ వంటి ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయి. 'ఎఐ ఫస్ట్' సంస్కరణల్లో భాగంగా ఈ పరిణామాలు చోటుచేసుకుం టున్నాయంటూ సత్య నాదెళ్ల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గమనార్హం. భారీ లాభాలు వస్తున్నప్పటికి ఉద్యోగులపై వేటు- వేయడాన్ని మైక్రోసాఫ్ట్ కొనసాగిస్తోంది. దీనికి ఎప్పటికప్పుడు ఏదో ఒక కారణాలను చెబుతూ తప్పించుకుంటున్నాయి. వీటిపై ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఈ సమస్యలపై పార్లమెంటులో ప్రస్తావించాల్సి ఉంది. ప్రభుత్వం కూడా సమాధానం ఇవ్వాల్సి ఉంది.

## మహిళలు ఆర్థికంగా ఎదిగి

# ఆత్మగౌరవంతో జీవించాలి

### శ్రీ షిర్డీ సాయిబాబా గ్రామ సమాఖ్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల/ గంభీర్‌రావుపేట, జూలై 31, ప్రజాదర్బార్ ప్రతినిధి:**

మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, కేకే మహేందర్ రెడ్డి లతో కలిసి గంభీర్ రావు పేట మండలం లింగన్న పేట గ్రామంలో శ్రీ షిర్డీ సాయిబాబా గ్రామ సమాఖ్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా లిప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ,లి రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా నడిపే 3వ పెట్రోల్ బంక్ ప్రారంభించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పేదల సంక్షేమం ఎజెండాగా ఇందిరమ్మ పాలన రాష్ట్రంలో కొనసాగుతుందని అన్నారు.ఇండియా అంటే ఇందిరా, ఇందిరా అంటే ఇండియా ప్రపంచం కొనియాడేలా ఇందిరమ్మ పాలన చేసిందని అన్నారు. బ్యాంకుల జాతీయకరణం, గరిబీ హఠావో నినాదంతో ప్రత్యేక కార్యక్రమాలు, కూడు,గుడు,గుడ్డ అమలు, దళితులకు భూ పంపిణీ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేసిందని గుర్తు చేశారు. పేద ప్రజల, మిడిల్ క్లాస్ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ వారి అభ్యున్నతికి పని ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు ప్రజల ప్రయోజనాలు పట్టించుకోలేదని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తమ హయాంలో నిర్మించిన శ్రీరాంసాగర్, మానేర్, నాగార్జున సాగర్, కడెం, ఎల్లంపల్లి వంటి ప్రాజెక్టులు నేటికి ప్రజలకు సేవలు అందిస్తున్నాయని అన్నారు. రైతును రాజు చేసేందుకు ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను ప్రారంభించామని అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు పథకం ప్రారంభించి రెండు సార్లు ఇప్పటికే చెల్లింపులు చేశామని అన్నారు. గత పాలకులు వడ్డీ లేని రుణాల లబ్ధి మహిళలకు ఎగొట్టిందని ఆయన విమర్శించారు. మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఐకెపి ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించడంతో పాటు లోన్ బీమా, ప్రమాద బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.

మహిళల ఆదాయం పెంచెందుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, పాడి పశువుల పెంపకం, ఇందిరా శక్తి క్యాంటీన్, ఆర్టిసి కు అద్దె బస్సులు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, అర్హులైన పేదలకు నూతన రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ.. మన జిల్లాలో ఒక పెట్రోల్ బంక్ దివ్యాంగుల ద్వారా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం మహిళా సంఘాల ద్వారా మరో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

మహిళా సంఘాల ద్వారా నడిపే పెట్రోల్ బంక్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా నారాయణ పేట జిల్లాలో మొదటి సారి ప్రారంభిరుచారని, అనంతరం సంగారెడ్డి జిల్లాలో పెట్రోల్ బంక్ ఏర్పాటైందని, రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా నడిచే 3వ పెట్రోల్ బంక్ సిరిసిల్ల జిల్లాలో ప్రారంభించామని అన్నారు. రాబోయే 3 నెలలో మహిళా సంఘాల ద్వారా మరో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పెట్రోల్ బంక్ ద్వారా లక్షల రూపాయల ఆదాయం వస్తుందని, ఆ నిధులను రివాల్వింగ్ ఫండ్ లో పెట్టి బాగా వినియోగించుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను త్వరగా పూర్తి చేయడంలో కృషి చేసిన అధికారులు, సిబ్బంది కు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ ఆదికారి లక్ష్మీ రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ లక్ష్మి, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

- విద్యాలయాల్లో సరైన సౌకర్యాలు కల్పించాలి
- జంగేడు కేజీబీవీ పాఠశాలను పరిశీలించిన మండలిప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి



**భూపాలపల్లి ప్రజా దర్బార్ ప్రతినిధి జూలై 31**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ గురుకులాలు, కస్తూర్బా, మోడల్, పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు సరైన వసతులు కల్పించాలని మాజీ స్పీకర్ మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి పేర్కొన్నారు. భూపాలపల్లి లో గురువారం మాజీ స్పీకర్ మండలి ప్రతిపక్ష నేత మధుసూదన్నారి కేటీకే-1 గనిని సందర్శించి కార్మికులతో మాట్లాడారు. అనంతరం భూపాలపల్లి పరిధి జంగేడు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కస్తూర్బా లో విద్యాబోధన సదుపాయాలు నాణ్యమైన భోజనాల వంటి వాటిని విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులకు ప్రత్యేకంగా ఉపాధ్యాయుడుగా మారి కొద్దిసేపు పాటలను బోధించారు. అలాగే విద్యార్థులతో వరుస క్రమంలో ప్లేట్ తో వెళ్లి భోజనం చేశారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వము ప్రభుత్వ గురుకులాలు కస్తూర్బాలు మోడల్ పాఠశాలలో అనేక సమస్యలు ఉన్న పట్టించుకోకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యావ్యవస్థకు ప్రభుత్వము అధిక ప్రాథమిక కల్పించాలని విద్యాలయాల్లో మౌలిక వసతులు కల్పనలో నిర్లక్ష్యం చేస్తే ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముందుగా వేషాలపల్లి గ్రామంలో పలువురి ఇంటికి వెళ్లి పరామర్శిం చారు. అనంతరం తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, సింగరేణి కార్మికుడు వనం అనిల్ అనారోగ్యంతో బాధపడుతుండగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, చారి సాబ్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థ బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

### ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపనచేసిన మంత్రి వెంకట్ రెడ్డి

**నల్లగొండ జులై 31 (ప్రజాదర్బార్)**



విద్యావ్యవస్థను పటిష్టం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు.గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల సమీపంలో 40 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి సాధ్యమని, అందువల్ల విద్యార్థులు బాగా చదువుకోవాలని అన్నారు. ప్రస్తుతం మహిళా ప్రాంగణంలో నిర్వహిస్తున్న నర్సింగ్ కళాశాలలో రెండు రోజుల్లో తాగునీటి ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ,నెల రోజుల్లో ప్రతీక్ ఫౌండేషన్ సహకారంతో బాత్రూంలు, ఇతర సౌకర్యాలన్నీ కల్పిస్తామని తెలిపారు. కేరళలో 99.9 శాతం అక్షరాస్యత ఉండగా, మన రాష్ట్రంలో 60 శాతం ఉందని , విద్య, నైపుణ్యాలు పెంపొందింపజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీతో పాటు, అన్ని రకాల విద్యా సదుపాయాలు కల్పిస్తున్నదని అన్నారు. నర్సింగ్ విద్యార్థులు చదువు పైన దృష్టి సారించాలని, సెల్ ఫోన్ జోలికి వెళ్ళ వద్దని, ప్రజలకు మంచి సేవలు అందిం చాలని, సమయాన్ని వృధా చేసుకో వద్దని అన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ నెల 4 న ప్రభుత్వ వైద్య కళాశాల పక్కనే 150 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాటశాల పనులకు భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో 100 కోట్ల రూపాయలతో భవనాలు నిర్మించామని, ఫ్యాకల్టీ, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎల్ఎల్ఎం, ఎం ఫార్మసీ, కోర్సులు,భవనాలు మంజూరు చేశారని ,2026-27 సంవత్సరంలో అడ్మిషన్లు సైతం ప్రారంభం కానున్నాయని, లా, ఫార్మసీకి మంచి డిమాండ్ ఉందని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో విద్యాభివృద్ధికి ఎలాంటి కృషి చేయలేదని అంతేకాక గత ప్రభుత్వం తొమ్మిది వేల కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు పెట్టినప్పటికీ గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతినెల 6000 కోట్ల వడ్డీ చెల్లిస్తున్నప్పటికీ మంచి విద్యను అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టికి కేంద్రీకరించినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నర్సింగ్ కోర్స్ చాలా ఉత్తమమైనదని, వైద్యరంగంలో నర్సింగ్ అనేది మొదటి అడుగు అని అన్నారు. రోగులు ముందుగా స్టాఫ్ నర్స్ ని సంప్రదిస్తారని, డాక్టర్ కన్నా స్టాఫ్ నర్స్ ముఖ్యమని, రోగి ప్రాణాలు కాపాడటంలో స్టాఫ్ నర్స్ పాత్ర ఎంతో ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో మెడికల్ టూరిజం లో అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, అందువల్ల నర్సింగ్ విద్యార్థులు బాగా చదువు కోవాలని ,ప్రస్తుతం నిర్మించనున్న నర్సింగ్ కళాశాల భవనంలో స్టాఫ్ క్వార్టర్స్ ను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి తదితరులు ఉన్నారు.

# ముల్కనూర్ మహిళా సహకార డెయిరీ మహిళా శక్తికి నిదర్శనం

### - హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**ప్రజాదర్బార్, భీమదేవరపల్లి, జూలై 31**



మహిళలు పరస్పర సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్న ముల్కనూర్ మహిళా డెయిరీ మహిళా శక్తికి నిదర్శనం అని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పేర్కొన్నారు. దేశంలో ప్రఖ్యాతి గాంచిన మహిళా స్వకృషి డెయిరీ , ముల్కనూర్ కో-ఆపరేటివ్ సొసైటీ ని గురువారం నాడు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సందర్శించారు. డెయిరీ ,సొసైటీ పనితీరును, పాడి రైతులకు, రైతులకు అందిస్తున్న సేవలు, సంఘ కార్యకలాపాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, మేనేజర్లు రామ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## రుపీక్ ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్

45/బి, శుభం కాంప్లెక్స్, 1 ఎ మెయిన్, జే పీ నగర్ మూడవ ఫేజ్, బెంగళూరు – 560078

**బంగారం వేలం పాట నోటీసు**

రుణగ్రహీతలు మరియు ప్రజలకు తెలియ జేయడం ఏమనగా: క్రింద పేర్కొన్న రుణ ఖాతాలను రుణగ్రహీతలు బకాయిలు చెల్లించనందున వేలం వేయబడుచున్నది

LOS ID: **12010113, 12011477, 12010536, 12010881, 12003424**

వేలం తేది **[18/08/2025]** ఆన్‌లైన్‌లో: **https://gold.samil.in**

ప్రకటించిన తేదీన వేలం జరగకపోతే, రూపీక్ తదుపరి నోటీసు లేకుండానే తర్వాత తేదీలలో ఈ-వేలం/ప్రైవేట్ అమ్మకాన్ని నిర్వహించే హక్కు కలిగి ఉంటుంది.

మరిన్ని వివరాలకు సంప్రదించండి - 1800 419 8000

**Sd/- అధీకృత అధికారి** **రుపీక్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్**



## IIRM హోల్డింగ్స్ ఇండియా లిమిటెడ్

IIRM HOLDINGS

(గతంలో సుదేవ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అని పిలిచేవారు)

CIN: L70200TS1992PLC189999

నమోదిత కార్యాలయం: 5వ అంతస్తు, అశోకా మై హోమ్ ఛాంబర్స్, సింధీ కాలనీ, SP రోడ్, బేగంపేట్, సికింద్రాబాద్, హైదరాబాద్-500003,తెలంగాణ, వెబ్‌సైట్: www.iirmholdings.in, ఇ-మెయిల్: cs@iirmholdings.in, టెలి.నం.: 091 84477 72518

**జూన్ 30, 2025న ముగిసిన త్రైమాసికానికి ఆడిట్ చేయని ఏకీకృత ఆర్థిక ఫలితాల ప్రకటన**

(మొత్తం రూ. లక్షల్లో)

| Sl.నం. | --- విశేషాలు ---- | ఏకీకృతం | | | |
|---|---|---|---|---|---|
| | | త్రైమాసికం ముగిసింది | | సంవత్సరం ముగిసింది | |
| | | 30.06.2025 (ఆడిట్ చేయబడలేదు) | 31.03.2025 (గమనిక 5) | 30.06.2024 (ఆడిట్ చేయబడలేదు) | 31.03.2025 ఆడిట్ చేయబడింది |
| 1. | కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 6802.82 | 5645.66 | 6581.72 | 22095.28 |
| 2. | కాలానికి నికర లాభం/(నష్టం) (పన్ను, అసాధారణమైన మరియు/ లేదా అసాధారణ అంశాలు) | 1034.43 | 547.39 | 1219.54 | 3166.33 |
| 2. | పన్నుకు ముందు కాలానికి నికర లాభం | 1034.43 | 444.25 | 1219.54 | 3055.39 |
| 3. | పన్ను తర్వాత కాలానికి నికర లాభం | 764.32 | 197.38 | 906.17 | 2163.06 |
| 4. | కాలానికి సంబంధించిన మొత్తం సమగ్ర ఆదాయం [ కాలానికి లాభం (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత)] | 764.35 | 174.61 | 906.18 | 2140.30 |
| 5. | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 3407.21 | 3407.21 | 3407.21 | 3407.21 |
| 6. | ఈక్విటీ షేర్‌పై ఆదాయాలు (ఒక్కొక్కటి నామమాత్రపు విలువ రూ. 5/-) - బేసిక్ మరియు డైల్యూటెడ్ (రూ.) | 1.12 | 0.26 | 1.33 | 3.17 |

గమనికలు:

1. పైన పేర్కొన్న ఏకీకృత ఆర్థిక ఫలితాలు కంపెనీ స్థిరంగా అనుసరించే అకౌంటింగ్ విధానాలకు అనుగుణంగా తీసుకోబడ్డాయి. ఈ ఫలితాలు కంపెనీల చట్టం, 2013 ("చట్టం") లోని సెక్షన్ 133 కింద సూచించబడిన భారతీయ అకౌంటింగ్ ప్రమాణాలకు అనుగుణంగా తయారు చేయబడ్డాయి, దాని కింద జారీ చేయబడిన సంబంధిత నియమాలు ('IND AS') మరియు భారతదేశంలో సాధారణంగా ఆమోదించబడిన ఇతర అకౌంటింగ్ సూత్రాలు మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ("SEBI") జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉన్నాయి.
2. పైన పేర్కొన్న ఆడిట్ చేయని ఏకీకృత ఆర్థిక ఫలితాలను జూలై 30, 2025న జరిగిన వారి సమావేశంలో ఆడిట్ కమిటీ సమీక్షించి సిఫార్సు చేసింది మరియు జూలై 31, 2025న జరిగిన వారి సమావేశంలో SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు బహిర్గత అవసరాలు) నిబంధనలు, 2015 యొక్క నిబంధన 33 ప్రకారం డైరెక్టర్ల బోర్డు ఆమోదించింది. చట్టబద్ధమైన ఆడిటర్లు ఏకీకృత ఆర్థిక ఫలితాలపై సమీక్ష నిర్వహించి, దానిపై మార్పులేని తీర్మానాన్ని వ్యక్తం చేశారు.
3. కంపెనీ పూర్తిగా యాజమాన్యంలోని అనుబంధ సంస్థ - సంపద బిజినెస్ సొల్యూషన్స్ లిమిటెడ్ జూన్ 30, 2025తో ముగిసిన త్రైమాసికంలో పన్నుకు ముందు రూ.943.05 లక్షల లాభాన్ని నమోదు చేసింది, మార్చి 31, 2025తో ముగిసిన సంవత్సరానికి రూ.2,874.57 లక్షల లాభం నమోదైంది.
4. జనవరి 22, 2025న జరిగిన సమావేశంలో కంపెనీ డైరెక్టర్ల బోర్డు, సంపద బిజినెస్ సొల్యూషన్స్ లిమిటెడ్ మరియు IIRM హోల్డింగ్స్ ఇండియా లిమిటెడ్ మధ్య విలీన పథకాన్ని ఆమోదించింది (హైదరాబాద్‌లోని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ నుండి వచ్చిన సూచనల ఆధారంగా సవరించిన పథకం మార్చి 03, 2025న ఆమోదించబడింది) అవసరమైన నియంత్రణ, చట్టబద్ధమైన మరియు వాటాదారుల ఆమోదాలకు లోబడి ఉంటుంది. ఈ పథకానికి జూలై 22, 2025 నాటి లేఖ ద్వారా ప్రాంతీయ డైరెక్టర్ [RD] ఆమోదం పొందారు.
5. మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించిన గణాంకాలు మార్చి 31, 2025తో ముగిసిన పూర్తి ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆడిట్ చేయబడిన గణాంకాలు మరియు డిసెంబర్ 31, 2024తో ముగిసిన మూడవ త్రైమాసికం వరకు ప్రచురించబడిన సంవత్సరం నుండి తేదీ వరకు ఉన్న గణాంకాల మధ్య బ్యాలెన్సింగ్ గణాంకాలు, అవసరమైతే తిరిగి సమూహపరచబడతాయి.
6. పూర్తి ఆర్థిక ఫలితాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ (BSE) మరియు కంపెనీ వెబ్‌సైట్‌లలో (https://www.iirmholdings.in) అందుబాటులో ఉన్నాయి లేదా క్రింద ఉన్న QR కోడ్‌ను స్కాన్ చేయండి.
7. కీలక స్వతంత్ర సమాచారం

| విశేషాలు | త్రైమాసికం ముగిసింది | | | సంవత్సరం ముగిసింది |
|---|---|---|---|---|
| | 30.06.2025 | 31.03.2024 | 30.06.2024 | 31.03.2025 |
| కార్యకలాపాలు & ఇతర ఆదాయం నుండి రాబడి | 30.94 | 135.00 | 60.99 | 170.29 |
| పన్నుకు ముందు కాలానికి నికర లాభం | 6.17 | 101.33 | 9.36 | 97.69 |
| పన్ను తర్వాత కాలానికి నికర లాభం | 7.22 | 81.76 | 10.40 | 75.74 |

తేదీ: జులై, 31, 2025
స్థలం:హైదరాబాద్

IIRM హోల్డింగ్స్ ఇండియా లిమిటెడ్ కోసం మరియు బోర్డు తరపున
(గతంలో సుదేవ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అని పిలుస్తారు)
Sd/-
పూరకరణం రామకృష్ణ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
డిఐఎన్ నం. 00700881

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘట్టమనేని బాబురావు జన్మదిన వేడుకలు



**తల్లాడ, జులై 31 (ప్రజాదర్బార్) :**
లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు, జన్మదినోత్సవం సందర్భంగా, గవర్నమెంట్ హాస్పిటల్ నందు పేషెంట్లకు బ్రెడ్ ఫ్రూట్స్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ ధారా శ్రీనివాసరావు , గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ రత్న మనోహర్ , అధ్యక్షులు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబు రావు, జన్మదినోత్సవం సందర్భంగా ఈరోజు గవర్నమెంట్ హాస్పిటల్ నందు పేషెంట్లకు బ్రెడ్ ఫ్రూట్స్ అందించి బాబురావు ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి,లయన్ సభ్యులు గుడిపల్లి బాలకృష్ణ, తెలియజేశారు. ఈ కార్యక్రమంలోహాస్పటల్ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డియం రాంమోహన్ రెడ్డికి అధిక చార్జ్‌ల మీద వినతి



**నేరేడుచర్ల ప్రజా దర్బార్ న్యూస్:**
నేరేడుచర్ల నుంచి మిర్యాలగూడ ప్రయాణించే వారికి అదనపు భారం తో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు అని బిఆర్ యస్ నియోజకవర్గం నాయకులు రాపోలు నవీన్ కుమార్ మిర్యాలగూడ డిపో మేనేజర్ రాంమోహన్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడుతూ టోల్ గేటు ఛార్జీలు పెరిగాయని పేర్కొంటూ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సు ఛార్జీలను పెంచింది అని కేవలం 15 కిలోమీటర్ల దూరనికి సూపర్ లగ్జరీ కి 95 రూపాయలు ఛార్జ్ చేస్తున్నారు అని లగ్జరీ బస్ కి 70 రూపాయలు ఛార్జ్ చేస్తున్నారు అని ఇది వరకు ఎక్స్‌ప్రెస్ బస్ అయితే రూ. 30 చార్జీ ఉండేది. ఇప్పుడు దీనికి రూ. 65 చెల్లించుకోవాలిసి వస్తుంది అని ఇక ఆర్డినరీ బస్ అయితే రూ. 30 టికెట్ ఉండేది. ఇప్పుడు రూ. 50 తీసుకుంటున్నారు అని ఈ ధరల పెంపు గురించి ముందుగా ఎలాంటి సమాచారం లేకపోవడంతో ప్రయాణికులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురి అవుతున్నారు అని ఇంత చేసిన ఆర్డినరీ మరియు ఎక్స్‌ప్రెస్ లో టికెట్ తీసుకున్న సిట్ దొరికితే గగనగం అని పేర్కొన్నారు. దీనిపై వెంటనే చర్య తీసుకోవాలి అని డిపో మేనేజర్ నీ కలిసి విన్నవించారు. ఈ కార్యక్రమంలో బి అర్ యస్ వి రాష్ట్ర కార్యదర్శి ఎండీ షాయబ్ పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పని సరి

**డీసీఎంఎస్ రంగారెడ్డి జిల్లా బిజినెస్ మేనేజర్ వెంకట్ రమణారెడ్డి**



**వికారాబాద్ జిల్లాప్రతినిధి,జులై31(ప్రజాదర్బార్)**
పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగికి సహాజమని...ఉద్యోగ జీవితంలో చేసిన మంచి పనులు ఎప్పటికీ గుర్తుంటాయని డీసీఎంఎస్ రంగారెడ్డి జిల్లా బిజినెస్ మేనేజర్ వెంకట్ రమణారెడ్డి అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని డీసీఎంఎస్ బ్రాంచ్ మేనేజర్ చొప్పరి ఎల్లయ్య పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఎల్లయ్య లక్ష్మి దంపతులను తోటి సిబ్బందితో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎల్లయ్య మృదు స్వభావిగా ఉంటూ తోటి ఉద్యోగుల పట్ల ఎంతో స్నేహంగా ఉండేవారని గుర్తుచేశారు.ఎల్లయ్య కార్యాలయంలో చిన్న ఉద్యోగి, పెద్ద ఉద్యోగి అనే తారతమ్యాలు లేకుండా అందరితో కలుపుగోలుగా ఉంటూ సహాచరులతో పనులు చేయించే వారిని గుర్తు చేశారు. తాండూరు డీసీఎంఎస్ లో పనిచేసే సమయంలో రైతుల వద్ద కొనుగోలు విషయంలో కలెక్టర్ ప్రశంసలు అందుకున్న వ్యక్తి ఎల్లయ్య గుర్తు చేశారు. ఉద్యోగంలో మంచిపేరు తెచ్చుకున్న మాదిరిగానే తన శేష జీవితాన్ని కూడా సుఖసంతోషాలతో గడపాలని ఆశిస్తున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గొట్టిముక్కల శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు నర్సింహారెడ్డి, నర్సింహులు, అరవింద్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్,మాజీ గ్రంథాలయ చైర్మన్ గుడిసె లక్ష్మణ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఆర్.ఆంజనేయులు, సురేందర్, నాయకులు ఆర్.శ్రీనివాస్, మల్లేశం, పాండు, విఠలయ్య అనంతయ్య, పర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎప్పుడూ కమ్యూనిస్టుల కిల్లానే..!!

**కమ్యూనిస్టులు కాదు. మారాల్సింది మతోన్మాదులే.**

**తెలంగాణలో అధికారం కోసం బిజెపి కలలు కంటుంది.**

**బిజెపి అధ్యక్షులు రాంచందర్రావువి అవగాహన లేని మాటలు.**

**సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుండె పిన్ని వెంకటేశ్వర్లు.**



**జూలూరుపాడు (ప్రజాదర్బార్)జులై 31:**
మారాల్సింది కమ్యూనిస్టులు కాదని మతోన్మాదులేనని మతం పేరుతో దేశాన్ని అదోగతి పాలు చేస్తున్న. బిజెపి వైఖరిలో మార్పు రావాలని తెలంగాణలో అధికారం పగటి కలలే అని సిపిఐ జిల్లా సమితి సభ్యులు గుండె పిన్ని వెంకటేశ్వర్లు తెలిపారు. బిజెపి అధ్యక్షులు రాంచంద్రావు అవగాహన లేకుండా మాట్లాడుతూ కలల ప్రపంచంలో ఊగుతున్నారని తెలంగాణలో బిజెపికి అధికారం రావడం కల్లా అని ఆయన స్పష్టం చేశారు. బుధవారం సిపిఐ జిల్లా సమితి పేరుతో ఒక ప్రకటన విడుదల చేశారు. కమ్యూనిస్టులు మారాలని రాంచంద్రావు కోరుతున్నారని ఎందుకు మారాలని ప్రశ్నించారు. పేదల పక్షాన సంక్షేమం, హక్కుల కోసం ప్రజా ఉద్యమాలు - నిర్మిస్తున్నామని దేశ పరిరక్షణ కోసం కమ్యూనిస్టులుగా పోరాడుతున్నామని ఆయన తెలిపారు. పేదల పక్షాన ఉన్న కమ్యూనిస్టులు మారాలా లేక ఈ దేశ సంపదను అంబానీ, అదానీలకు దోచిపెడుతున్న బిజెపి మారాలో తేల్చుకోవాలని ఆయన -సూచించారు. ఆర్థిక అంతరాలు పెంచి ఈ దేశాన్ని బిజెపి అస్థిరత వైపు తీసుకుపోతుందని మతం సాకుగా చూపి దేశ ప్రజలను వీడదీస్తుందని ఆయన ఆరోపించారు. బిజెపి మారకపోతే ప్రజలే మారుస్తారని దేశ రాజకీయాలు ఎల్లకాలం ఒక రీతిగా ఉండవని దశాబ్దాలు ఏలిన వారు సైతం ప్రజా తీర్పుకు తల వంచక తప్పలేదన్నారు. కమ్యూనిస్టుల పట్ల కనీస అవగాహన లేని రాంచంద్రావు ఏదేదో మాట్లాడుతున్నారని అది పోరాటాల పురిటిగడ్డ ఖమ్మం జిల్లా మాట్లాడే ముందు ఓసారి కమ్యూనిస్టుల పోరాటాలను, త్యాగాలను గుర్తు తెచ్చుకుంటే బాగుండేదని తెలిపారు. భారత దేశ సమాజంలోనే అత్యంత చైతన్యవంతమైన ప్రజలు తెలంగాణ ప్రజలని ఈ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టాలని బిజెపి కలలు కంటుందని అవి నెరవేరబోవని స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో వర్గాలుగా ఏర్పడి కొట్టుకుంటున్నారని అంతర్గత విబేధాలను బిజెపి రాంచంద్రావు -సరి చూసుకుంటే మంచిదని ఆయన హితవు పలికారు. దేశంలో మతం పేరుతో తెలంగాణలో ఆ పార్టీలోనే అంతర్గత కుల కొట్లాటలతో సతమతమవుతున్నారని ఇక తిరోగమనమే కానీ బిజెపికి పురోగమనం లేదని స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎక్కడ ఒక ప్రజా ప్రతినిధి కూడా గెలవలేని పరిస్థితి ఉందని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు మతోన్మాదుల శక్తులకు పడిపోరని తెలిపారు. ఇప్పటికైనా బిజెపి కార్పొరేట్లను వదిలి మత రాజకీయాలు మాని ప్రజల పక్షాన ఆలోచన చేస్తే - మంచిదని ఆయన తెలిపారు.

# అర్హులైన పేద ప్రజలకు ఆహార భద్రత కార్డు మంజూరు

**తానూరు మండలానికి 1853 రేషన్ కార్డులు మంజూరు**

**2575 రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లు నమోదు**

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, జూలై 31(ప్రజా దర్బార్):**
ప్రభుత్వం అందజేస్తున్న నూతన రేషన్ రేషన్ కార్డుల వల్ల పేద ప్రజలందరికీ ఆహార భద్రత కలుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం తానూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ తో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీతో ప్రజలకు మేలు కలుగుతుందని తెలిపారు. తానూర్ మండలానికి గాను 1853 నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా, 2575 రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు అదనంగా చేర్చడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. ప్రజలు ఎప్పుడైనా నూతన రేషన్ కార్డుల కొరకు గానీ, కుటుంబ సభ్యుల పేర్లు చేర్చుటకు గాను దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ కార్డులు పొందిన వారు క్రమం తప్పకుండా తమ కోటా బియ్యాన్ని పొందాలన్నారు. ప్రభుత్వం నాణ్యమైన బియ్యాన్ని అందిస్తుందని, ప్రజలు వాటిని వినియోగించుకోవాలని తెలిపారు. ముధోల్



ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీ సంతోషకరమైన విషయం అని అన్నారు. పేదలకు ప్రతి నెలా బియ్యం అందిస్తున్నందుకు గానూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన రేషన్ కార్డుల పంపిణీతో ప్రజలకు ఇబ్బందులు తీరుతాయని అన్నారు. ఈ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ మహేందర్, ఇతర అధికారులు, రేషన్ కార్డుల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్లపై రాజకీయ డ్రామా

**అధికారంలో ఉన్నప్పుడు బీసీ రిజర్వేషన్లు తగ్గించిన బిఆర్ఎస్**

**అసెంబ్లీలో ఒక మాట కేంద్రంలో మరో మాట బిజెపి పార్టీ ద్వంద వైఖరి**

**బీసీ రిజర్వేషన్లు సామాజిక న్యాయం కోసమా రాజకీయ లబ్ధి కోసమా**

**జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్**



**తాండూర్ జులై 31(ప్రజా దర్బార్):**
బీసీల రిజర్వేషన్ల విషయంలో ప్రతి పార్టీ తమ స్వార్ధ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నాయని బీసీ రిజర్వేషన్లు సామాజిక న్యాయం కోసమా రాజకీయ పార్టీల లబ్ధి కోసమా అని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ బీసీ సంఘం కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ ఒక ప్రకటన ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణలో స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు రాష్ట్ర శాసనసభ మండలి లో ఏకగ్రీవంగా ఆమోదం పొందినప్పటికీ ఈ బిల్లు గవర్నర్ ఆమోదం కోసం ఎదురుచూస్తుందని ఈ ప్రక్రియలో కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ రాజకీయ డ్రామాను నడిపిస్తున్నాయని అన్నారు. తెలంగాణలో 56% బీసీ జనాభా ఉంది ప్రస్తుతం విద్యా ఉద్యోగాల్లో 29% , స్థానిక సంస్థలు 21 శాతం రిజర్వేషన్లు మాత్రమే అమల్లో ఉంది బిఆర్ఎస్ పాలనలో బీసీ రిజర్వేషన్లను పెంచడానికి తగిన చర్యలు తీసుకుకపోవడం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ విమర్శిస్తూ రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తుండడం విడ్డూరంగా ఉందని రాజకుమార్ అన్నారు. బిజెపి పార్టీ రాష్ట్ర శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇచ్చినప్పటికీ కేంద్రంలో దీనిని తొమ్మిదవ షెడ్యూల్డ్ లో చేర్చడానికి ఆసక్తి చూపడం లేదని బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తున్నాయి తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్లు అమలవుతే ముస్లింలు లాభపడతారని బిజెపి ఆరోపించడం వారి ద్వంద వేఖరికి నిదర్శనం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి బీసీ రిజర్వేషన్ బిల్లుని శాసనసభలో ఆమోదింపజేసింది అయితే ఈ సర్వే డేటాను ప్రజలకు అందుబాటులో ఉంచకపోవడం పబ్లిక్ డొమైన్ లో ఉంచలేదని బిజెపి బిఆర్ఎస్ పార్టీలు ఆరోపిస్తూ రాజకీయ లబ్ధి పొందుతున్నాయి స్వార్ధ రాజకీయాలని పక్కనబెట్టి సమానత్వం సామాజిక న్యాయం కోసం బీసీ రిజర్వేషన్లు బిల్లును అమలు కొరకై చిత్తశుద్ధితో అన్ని రాజకీయ పార్టీలు పనిచేయాలని కందుకూరి రాజ్ కుమార్ కోరారు.

# పోలీస్ స్టేషన్ ఎదుట మందు తాగుతాననీ బెదిరించిన వారి పై కేసు నమోదు

**నేరేడుచర్ల ప్రజా దర్బార్ న్యూస్:**
తేది 16.06. 2025 రోజున ఇంజన్ వారి గూడెం గ్రామానికి చెందిన ఇంజం రమణారెడ్డి యొక్క పొలంలోకి ఇంజం దయాకర్ రెడ్డి, ఇంజన్ స్వప్న, రాపోలు సందీప్, ఇండ్ల సైదులు అనేవారు ట్రాక్టర్ లతో అక్రమంగా ప్రవేశించి పొలాన్ని దున్ని నాశనం చేసినందుకుగాను వారిపై నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు అయినది. ఇట్టి కేసు విచారణలో భాగంగా బుధవారం సాయంత్రం రాపోలు సందీప్ మరియు ఇండ్ల సైదులు పోలీస్ స్టేషన్కు పిలిపించి విచారణ జరుగుతుండగా ఇంజం స్వప్న అను ఆమె పురుగుల మందు బాటిల్ తీసుకొని పోలీస్ స్టేషన్ గేటు ముందు నేను చనిపోతా అంటూ బెదిరించి పోలీసు యొక్క విధులకు ఆటంకం కలిగించినారు. ఇలా చేయటం మంచిది కాదు ఇక్కడ నుండి వెళ్లిపోమని పోలీస్ సిబ్బంది వారించగా, మహిళా సిబ్బందిపై ఇంజం స్వప్న, ఆమె భర్త దయాకర్ రెడ్డి ఇంకా కొంతమంది పోలీస్ వారి విధులకు ఆటంకం కలిగించినారు. ఇట్టి విషయంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నేరేడుచర్ల పట్టణ ఎస్ఐ రవీందర్ తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**ముస్తాబాద్ మండల నామాపూర్ గ్రామం లోని తెలంగాణ మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్, జూలై 31, ప్రజాదర్బార్ ప్రతినిధి:**
ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ముస్తాబాద్ మండల నామాపూర్ గ్రామం లోని తెలంగాణ మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, టాయిలెట్స్, స్టోర్ రూమ్ లను స్వయంగా తిరిగి పరిశీలించారు. విద్యార్థులచే హిందీ ఇంగ్లీష్ పాఠాలను చదివించారు. స్కూల్ లోని విద్యార్థుల హాజరు వివరాలు స్వయంగా పరిశీలించి అటెండెన్స్ వివరాలు తెలుసుకున్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

**టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్ రెడ్డి**



**కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి జులై**
ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నరాల వెంకటరెడ్డి అన్నారు. బుధవారం శుభం ఫంక్షన్ హాల్ లో జిల్లా పశుసంవర్ధక శాఖ జెడి సంజయ్ కుమార్ పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథి హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పదని అన్నారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వహించినప్పుడు ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయని వాటిని అధిగమించి ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతలు సాధించుకున్నప్పుడే ప్రజలకు నిజమైన సేవ చేసిన గుర్తింపు లభిస్తుందన్నారు. సంజయ్ కుమార్ అందరితో చనువుగా ఉంటూ జిల్లా అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కింది స్థాయి ఉద్యోగుల తో సన్నిహితంగా ఉంటూ పనులు చేయించడంలో డిక్టేటర్ షిప్ కాకుండా సన్నిహితంగా మెదిలి పనులు చేయించుకునే వాడని అందుకే జిల్లాలోని పశుసంవర్ధక శాఖలో పనిచేసేప్రతి ఉద్యోగి పదవి విరమణ కార్యక్రమానికి హాజరుకావడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో సంజయ్ కుమార్ దంపతులను ఉద్యోగులు, టీఎన్జీవోస్, టీజీవోస్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. సంజయ్ కుమార్ అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ నాయకులు ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దయానంద్, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి నాగరాజు, కోశాధికారి సాయి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాయి రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణకు మర్పల్లి మాజీ జెడ్పిటిసి రూ. 51 వేల ఆర్థిక సహాయం అందజేత



**మర్పల్లి జూలై 31. (ప్రజా దర్బార్)**
వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం లోని పట్లూరు గ్రామంలో 2025. ఆగస్టు 3వ తేదీ నాడు నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరగనున్నది. ఇట్టి కార్యక్రమానికి రావాలని పట్లూరు గ్రామ అంబేద్కర్ సంఘం వారు ఆహ్వాన పత్రిక మర్పల్లి మాజీ జెడ్పిటిసి. పి. మధుకర్ కు గురువారం నాడు అందజేశారు. అంబేద్కర్ సంఘం వారికి ఆయన 51 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు, అదే విధంగా కోటమరుపల్లి గ్రామం మాది సర్పంచ్ విజయలక్ష్మి రాచన్న తన వంతు సాయంగా 5100 రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. గ్రహిష్కరణ రోజు పట్లూరు గ్రామ మాజీ సర్పంచ్ ఇందిరా అశోక్ తన సొంత డబ్బులతో అన్నదాన కార్యక్రమం చేయనున్నారు. వీరికి పొట్లూరు గ్రామ అంబేద్కర్ యువజన సంఘం తరపున, ఆ గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము

# ఉపాధ్యాయులకు నేటి నుండి డిఎస్ఈ, ఎఫ్ఆర్ఎస్ విధానం

**సేవ్ టీచర్స్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బొడ్డు రవి**

**ప్రజాదర్బార్, యాచారం, జులై 31:**
తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖలో ఆగష్టు ఒకటి నుంచి ప్రతిష్టాత్మకంగా ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని ఉపాధ్యాయుల హాజరు కొరకు అమలు చేయడాన్ని స్వాగతిస్తున్నాము అని సేవ్ టీచర్స్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బొడ్డు రవి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎంతో మంది ఉపాధ్యాయులు వృత్తి నిబద్ధతతో పని చేస్తున్నారు. ఈ విధానం అమలు చేయడం వలన ఉపాధ్యాయ వృత్తిపై జవాబుదారితనం పెరిగి తల్లిదండ్రులకు ఉపాధ్యాయుల పట్ల మరింత నమ్మకం మరియు గౌరవం పెరుగుతుంది అని అన్నారు. ఇలాంటి మంచి నిర్ణయం తీసుకున్న విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ డిఎస్ఈ, ఎఫ్ఆర్ఎస్ (డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టం) విధానం పకడ్బందీగా అమలు చేయడం ద్వారా ప్రభుత్వ బడులు బలోపేతం అవుతాయి అని బొడ్డు రవి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## అంటరానితనం, అసమానతలను నిర్మూలించాలి



**నిజాంసాగర్ (జుక్కల్) జూలై 31, ప్రజాదర్బార్:** గ్రామాల్లోని అంటరానితనం, అసమానతలను నిర్మూలించాలని షెడ్యూలు కులాల వసతి గృహ సంక్షేమ అధికారి శాంతి కోరారు. ప్రస్తుతం ఇవి అంతగా లేనప్పటికి అక్కడక్కడా గ్రామాల్లో ఉన్న అసమానతలను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఇందుకోసం కృషి చేయాలని సూచించారు. గురువారం పెద్ద కొడప్ గల్ మండలం జగన్నాథ్ పల్లి గ్రామంలో ప్రజలకు పోలీసులు,రెవెన్యూ శాఖ అధికారులు, షెడ్యూలు కులాల శాఖ తరపున పౌర హక్కులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కులం పేరుతో ఎవరైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని,అంటరానితనం నేరమన్నారు.కులమతాలతో తేడా లేకుండా అందరు కలిసిమెలిసి ఐకమత్యంగా ఉండాలని, గ్రామాభివృద్ధికి సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాల్ రాజ్, రెవెన్యూ సిబ్బంది మల్లేశం, పోలీసులు, అంగన్ వాడీ టీచర్ దీపా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రివర్గంలో గిరిజనునికి స్థానం కల్పించకపోవడం శోచనీయం



**మాడుగుల జూలై 31(ప్రజా దర్బార్)** రాష్ట్రంలో పది శాతం జనాభా కలిగిన లంబాడా సామాజిక వర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రివర్గంలో స్థానం కల్పించకపోవడం యావత్ తెలంగాణ లంబాడ సామాజిక వర్గానికి అవమానించడమేనని ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు జర్పుల విజయ్ కుమార్ నాయక్ అన్నారు.కల్వకుర్తి నియోజవర్గం మాడుగుల పోలీసులు గురువారం ఉదయం ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు జర్పుల విజయ్ కుమార్ నాయక్ ని గాంధీ భవన్ ముట్టడికి బయలుదేరిన విషయం తెలుసుకున్న పోలీసులు అడ్డగించి హౌస్ అరెస్ట్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని అరెస్టులు చేయించిన మా ఉద్యమం కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆగదు అని అన్నారు..

## జిల్లా స్థాయి జూడో పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా అధ్యక్షులు దేవులపల్లి బ్రహ్మం



**యాదాద్రి(బీబీనగర్) జూలై 30 (ప్రజాదర్బార్)** యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి అండర్ 14, అండర్ 17 జూడో పోటీలు ఆగస్టు 01 మండల కేంద్రంలోని మాంటిస్సోరి పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు జిల్లా జూడో అసోసియేషన్ అధ్యక్షుడు దేవులపల్లి బ్రహ్మం తెలిపారు. బుధవారం భువనగిరి ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం లో భాగంగా ఆయన మాట్లాడుతూ బీబీనగర్ లో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి జూడో పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పోటీలు జిల్లా డివైఎస్ఓ ధనంజనేయులు పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తమ వయసు ధ్రువీకరణ పత్రాలతో ఆగస్టు 01 న ఉదయం 10 గంటలలోపు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జూడో ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ పర్వేజ్, జిల్లా అసోసియేషన్ సభ్యులు రితిక్ సాగర్, ఆకుల సాయి, మంచాల రాకేష్, షేక్ సోహెల్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో మౌలిక వసతుల కోసం స్థల పరిశీలన

**నిజాంసాగర్ (జుక్కల్) జూలై 31, ప్రజా దర్బార్:** వ ం ద ా ్ న ో ్ మండలంలోని పెద్ద ఎక్లారం గేట్ వద్ద గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను గురువారం మండల స్థాయి అధికారులు మౌలిక వసతుల కోసం స్థలం ను పరిశీలించారు. గురుకుల పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేయడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు జిల్లా కలెక్టర్‌కు పలు సమస్యలను వివరించారు.వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి 2 లక్షల రూపాయలు మంజూరు చేశారు.గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతుల సంబంధించిన పనులు ప్రారంభించడానికి మండల తహసీల్దార్ ఎండి.ముజీబ్, పంచాయతీ రాజ్ ఏఈఈ అరుణ్ కుమార్,విద్యుత్ శాఖ ఎఈఈ గోపికృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ మహిముద్ స్థలంను పరిశీలించారు. హాస్టల్ మెస్ వరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు, విద్యార్థులకు నీటి కొరత ఉండడంతో బోరు వెయ్యడం, హాస్టల్ భద్రత సిబ్బంది కొరకు రూమ్ ఏర్పాటుకు స్థలంను పరిశీలించారు. విద్యార్థులకు మౌలిక వసతులను త్వరలోనే కల్పిస్తామన్నారు. అధికారుల వెంట పంచాయతీ కార్యదర్శి వెంకట్ రాంరెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# నిర్బంధాలతో ఉద్యమం ఆగదు

### -లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్
### - గాంధీభవన్ ముట్టడి నేపథ్యంలో ముందస్తు అరెస్ట్
### - ప్రజాస్వామ్యంపై నెరపుదెబ్బ - ముందస్తు అరెస్టులపై తీవ్రంగా మండిపడ్డ గిరిజన యువనేత ఆకాష్ నాయక్



**కొందుర్గు జూలై 31(ప్రజాదర్బార్):-** రాష్ట్ర మంత్రివర్గంలో లంబాడీ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలని, మంత్రి పదవిని ఇవ్వాలని గిరిజన సంఘాలు చేస్తున్న ఉద్యమం వేడెక్కుతోంది. ఈ నేపథ్యంలో గిరిజన యువనేత ఆకాష్ నాయక్‌ను జిల్లేడు చౌదరి గూడెం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం తీవ్ర స్థాయిలో విమర్శలకు దారితీసింది. ఈ రోజు ఉదయం గాంధీభవన్ ముట్టడి కార్యక్రమానికి ముందుగా అతనిని అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కి తరలించినట్లు సమాచారం. శాంతియుతంగా నిరసన చేపట్టే హక్కు ఉండగా, ముందస్తు అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విఘాతం అని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.

**"ఉద్యమాల్ని నిర్బంధాలతో ఆపలేరు" – ఆకాష్ నాయక్**

ఈ సందర్భంగా ఆకాష్ నాయక్ మీడియాతో మాట్లాడుతూ... "ప్రజాస్వామ్యంలో ఉద్యమాలు, నిరసనలు ప్రాథమిక హక్కులు. లంబాడీ వర్గానికి న్యాయం చేయాలని డిమాండ్ చేయడమే తప్పుగా భావించి ముందస్తు అరెస్టులు చేయడం దురదృష్టకరం. ఇది ప్రజల గొంతు నొక్కే చర్య. సామాజిక న్యాయం మాటల్లో కాకుండా కుర్చీల రూపంలో కనిపించాలి" అని పట్టు చెప్పారు. "ప్రభుత్వానికి ప్రజల డిమాండ్ల పట్ల గౌరవం ఉండాలి. గాంధీభవన్ ముట్టడి పూర్తిగా శాంతియుతంగా నిర్వహించాలన్నది మా ఆలోచన. అయితే ప్రభుత్వం మాకు అడ్డు వస్తే, మేము మరింత బలంగా ఉద్యమిస్తాం. ఇది వ్యక్తిగతంగా కాదు%‌ౌ% వంచిత వర్గాల సమిష్టి ఉద్యమం," అని స్పష్టం చేశారు.

**కుల గణన నివేదిక బహిరంగం చేయాలన్న డిమాండ్**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన కుల గణనలో లంబాడీ సామాజిక వర్గానికి సంబంధించిన గణాంకాలు బహిర్గతం చేయాలి అన్న డిమాండ్‌ను కూడా గిరిజన సంఘాలు స్పష్టంగా ఉంచాయి. ప్రాతినిధ్యానికి గణాంకాలే ఆధారంగా మారుతాయన్నది వారి వాదన.

**ప్రతిపక్ష నాయకుల మద్దతు**

ఆకాష్ నాయక్ అరెస్టుపై స్పందించిన పలువురు సామాజిక, రాజకీయ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా ధ్వజమెత్తారు. "ప్రతిఒక్క వర్గానికీ సమాన అవకాశాలపై వాదించటమే తప్పా? ప్రభుత్వ తర్కం ఏమిటి?" అని వారు ప్రశ్నించారు. "లంబాడీలకు రాజకీయంగా న్యాయం జరిగేంతవరకూ ఉద్యమం మళ్లీ మళ్లీ మేల్కొంటూనే ఉంటుంది," అని ఒక బలమైన సందేశాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లారు.

**ప్రజా ఉద్యమాన్ని అణచివేయలేరు**

ఆకాష్ నాయక్ ముందస్తు అరెస్టుతో గిరిజన సంఘాల్లో వ్యతిరేకత, ఆందోళన పెరుగుతోంది. పల్లెల నుంచి యువత భారీగా గాంధీభవన్ ముట్టడికి సిద్ధమవుతోందని సమాచారం. పరిపాలనలో సమాన హక్కుల కోసం గళమెత్తే వారిని అరెస్టు చేయడం ఆందోళనకరం అని సామాజికవేత్తలు పేర్కొన్నారు.

# ప్లాంటేషన్ పోడుకు వెళ్తున్న జేసీబీలను అడ్డుకున్న పోడుదారులు

### ప్రత్యామ్నాయం చూపిపనులు చేయండి - పోడుదారులు
### ఎఫ్‌డివో హామీతో అందోళన విరమణ





**వైరా/కారేపల్లి ప్రజాదర్బర్ జులై 31** ప్లాంటేషన్ పోడులో ఫారెస్టు అధికారులు పనులు ప్రారంభించారు. ప్లాంటేషన్ పోడుపై పోడుదారులు, ఫారెస్టు మధ్య వివాదం సాగుతూ ఉద్రిక్తలకు దారితీసి కేసుపెట్టుకునే వరకు వచ్చింది. ఈక్రమంలో ఫారెస్టు అధికారులు వివాదస్పద ప్లాంటేషన్ పోడులో మంగళవారం నుండి పనులు ప్రారంభించారు. ఖమ్మం రూరల్ ఏసీపీ పరిధిలోని పోలీస్ సిబ్బంది సీఐ తిరుపతిరెడ్డి, కారేపల్లి, కామేపల్లి ఎస్సైల ఆధ్వర్యంలో బందోబస్తు మధ్య ఫారెస్టు అధికారులు బుధవారం కూడా పనులు చేయటానికి జేసీబీలతో ప్లాంటేషన్ పోడుకు వెళ్తుండగా పోడుదారులు అడ్డుకున్నారు. జేసీబీలను అడ్డుకోని తమకు ప్రత్యామ్నాయం చూపిన తర్వాతే ప్లాంటేషన్‌లో పనులు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు, ఫారెస్టు అధికారులు, పోడుదారులతో మాట్లాడారు. పోడుపై హక్కులు తెచ్చుకుంటే మీ జోలికి రామన్నారు. ప్లాంటేషన్ వేయాలనే లక్ష్యం కోసం ప్రత్యామ్నాయం పోడు చూపుతామని మభ్యపుచ్చి మా జీవితాలు ఆగం చేయాలని చూస్తున్నారని పోడుదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంతో మాట్లాడి పట్టాలు తేచ్చుకోవాలని తమ విధులకు ఆటంకం కల్పించవద్దని అధికారులు సూచించారు. ప్లాంటేషన్ వేయటానికి ప్రత్యామ్నాయ పోడు చూపుతామని ఫారెస్టు అధికారులే హామీ ఇచ్చారని, ఇప్పుడు ప్రభుత్వం ద్వారా హక్కు తెచ్చుకోవాలని చెప్పటం ఎంతవరకు సమంజసమన్నారు. కేసులు పెట్టి నిర్బందాలు పెట్టిన మా పోడుదక్కేవరకు పోరాటం ఆగేదిలేదని తేగేసి చెప్పారు.

**ఖమ్మంలో చర్చిద్దాం రండి – ఎఫ్‌డీవో వెంకన్ననాయక్**

ప్లాంటేషన్ పనులకు అడ్డుచెప్పవద్దని ప్లాంటేషన్ పోడుదారుల సమస్యలపై ఖమ్మం ఫారెస్టు కార్యాలయంలో చర్చిద్దామని ఎఫ్‌డీవో వెంకన్ననాయక్ అన్నారు. పోడుదారులతో మాట్లాడిన ఆయన జేసీబీలను వదిలివేయాలని రెండురోజుల తర్వాత సమస్యలపై చర్చిద్దామని చెప్పటంతో పోడుదారులు అందోళన విరమించారు.

# ప్రతి పౌరుడూ చట్టాన్ని గౌరవించాలి

### గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన మాజీ జడ్జి డాక్టర్ డి.హేమంతకుమార్



**పటాన్ చెరు, జులై 31, (ప్రజాదర్బార్):** మనదేశంలోని ప్రతి పౌరుడూ చట్టాన్ని గౌరవించాలని, లేదంటే కోర్టులో తదనంతర పరిణామాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని మాజీ జిల్లా-సెషన్స్ జడ్జి, తెలంగాణ ఎన్నికల సంఘం న్యాయ సలహాదారు డాక్టర్ డి.హేమంత కుమార్ స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని తొలి ఏడాది ప్రేరణ కార్యక్రమం %-% 2025లో భాగంగా, 'చట్టపరమైన హక్కులు, బాధ్యతలను సూచించడం'పై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. పుట్టుక నుంచి మరణం వరకు జీవితంలోని ప్రతి దశలోనూ చట్టం యొక్క ఔచిత్యాన్ని డాక్టర్ హేమంత్ వివరించారు. ర్యాగింగ్ నిరోధక చట్టాలు, ఫోక్సో చట్టం, మాదక ద్రవ్యాల నిరోధక చట్టం, రాజ్యాంగ నిబంధనలు, ప్రాథమిక హక్కులు, బాధ్యతలతో సహా పలు కీలక చట్టాల గురించి విద్యార్థులకు ఆయన విడమరచి చెప్పారు. ఈ చట్టపరమైన చట్రాల గురించి విద్యార్థులు తెలుసుకోవాలని, న్యాయ సలహా కోరుకునే ఎవరైనా జిల్లా న్యాయ సేవా సంఘం చైర్మన్ లేదా కార్యదర్శికి లేఖ రాయడం ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలియజేశారు. విద్యార్థులు తమపై తాము నమ్మకం ఉంచుకోవాలని ప్రోత్సహిస్తూ, 'మిమ్మల్ని మీరు తగ్గించుకోకండి. మీరు దృష్టి కేంద్రీకరించినట్లయితే, కోరుకున్నది సాధించవచ్చు' అని డాక్టర్ హేమంత కుమార్ స్పష్టీకరించారు. సమర్థవంత మైన అభ్యాస పద్ధతులపై దృష్టి సారించేలా ఆయన ఐసీఆర్ సూత్రాన్ని ప్రవేశపెట్టారు. ఐ అంటే ఆసక్తి (ఇంట్రెస్ట్), సీ అంటే ఏకాగ్రత (కాన్సంట్రేషన్), ఆర్ అంటే పున:సమీక్ష (రివిజన్) అని చెబుతూ, ఆసక్తి, ఏకాగ్రతతో క్రమబద్ధమైన పున:సమీక్ష విద్యా విజయానికి కీలకమని నొక్కి చెప్పారు. సోషల్ మీడియాపై అధిక సమయం వెచ్చించడం గురించి ఆయన ప్రస్తావిస్తూ, రోజుకు 45 నిమిషాలు సోషల్ మీడియాకు వెచ్చిస్తే, ఏడాదికి 273 గంటలు వృథా అవుతాయని, అదే సమయాన్ని ఏదైనా ఇష్టమైన అంశాన్ని నేర్చుకోవడానికి కేటాయిస్తే అందులో నైపుణ్యం సాధించవచ్చున్నారు. నేర్చుకునే విధానాల గురించి కూడా డాక్టర్ హేమంత కుమార్ ప్రస్తావించారు. చదవడం ద్వారా 10 శాతం నేర్చుకుంటామని, వినడం ద్వారా 20 శాతం, చూడడం ద్వారా 30, చూస్తూ-వినడం ద్వారా 50, చర్చించడం ద్వారా 70, చేయడం ద్వారా 80, సహచరులకు బోధించడం ద్వారా 95 శాతం నేర్చుకుంటామని ఆయన పేర్కొన్నారు. మనదేశంలోని ప్రముఖ ఇంజనీర్లు సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, నార్ల తాతారావు వంటి వారి జీవిత చరిత్రలను చదవడం ద్వారా ప్రేరణ పొందాలని తొలి ఏడాది ఇంజనీరింగ్ విద్యార్థులకు డాక్టర్ హేమంత కుమార్ సూచించారు. సదుద్దేశం, అంకితభావంతో ఇంజనీరింగ్ విద్యను కొనసాగించేలా వారిని ప్రేరేపించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ ఈశ్వరయ్య పున్నా, అతిథిని సత్కరించడంతో ఈ ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమం ముగిసింది.



## ముందస్తు అక్రమ అరెస్టులను ఖండించిన: జిల్లా అధ్యక్షుడు భూక్య రాజు నాయక్

**సూర్యాపేట, జులై 31(ప్రజాదర్బార్) :** లంబాడి హక్కుల పోరాట సమితి గురువారం గాంధీభవన్ ముట్టడి పిలుపుమేరకు తాము శాంతియుతంగా గాంధీభవన్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడితే సూర్యాపేట పోలీసులు తెల్లవారుజామున ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అని లంబాడి హక్కుల పోరాట సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు భూక్య రాజు నాయక్ అన్నారు. ఇట్టి చర్యను ఖండిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖను గిరిజనులకు ఇవ్వాలని, తండాలను గ్రామపంచాయతీ, రెవిన్యూ గ్రామాలుగా ఏర్పాటు చేయాలని మరియు పెండింగ్ లో ఉన్న ST సబ్సిడీ రుణాలు రిలీజ్ చేసేంతవరకు ఉద్యమం చేస్తామని పేర్కొనడం జరిగింది. అరెస్ట్ అయిన వారిలో జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్ తో పాటు భూక్య సైదా నాయక్, అజ్మర ప్రభాకర్ నాయక్ ఉన్నారు.




## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి పర్యటనను విజయవంతం చేయాలి



**దండేపల్లి, జూలై 31(ప్రజా దర్బార్) :** ఆగస్టు 5న బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పర్యటనను బిజెపి శ్రేణులు విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు బందెల రవి గౌడ్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని మండల పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 5 న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు పర్యటన సందర్భంగా లక్సెట్టిపేట శివాజీ చౌరస్తా ఎస్ పిఆర్ ఫంక్షన్ హాల్ లో సభ ఎర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలంలోని ప్రతి బూత్ నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.ఈ సమావేశంలో మండల కన్వీనర్ గోపతి రాజయ్య,తమ్మినిడి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి పత్తిపాక సంతోష్, ఉపాధ్యక్షులు దంకా లక్ష్మన్, వనపర్తి రాకేష్,మాజీ వైస్ ఎంపీపీ చీట్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు ముత్తినేని మల్లయ్య, దుమ్మని సత్తయ్య,బోడ సత్యనారాయణ, సిపిరిశెట్టి శ్రీనివాస్,దొమ్మటి వెంకటేష్ చుంచు గిరిధర్, వెంకటేశ్వర్లు, గుండరవీందర్,వళ్ళంబట్ల శ్రీనివాస్,కానగంటి కుమార్ పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత కు సంబంధించి రోడ్డుప్రమాదాలు జరుగుతున్న స్థలములను గుర్తిస్తున్నఅధికారులు





**రాజన్న సిరిసిల్ల, జులై 31, ప్రజాదర్బార్ ప్రతినిధి:** రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్, ఎస్ పి ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్లా నుండి కరీంనగర్ వెళ్లే దారిలో వేములవాడ మండలం నాంపెల్లి కూడలి రుద్రవరం బోయిన్పల్లి మండలం ఆరెపెల్లి కొదురుపాక కూడలి ఆరేపల్లి వంతెన వెంకట్రావు పల్లె వరకు ఉన్న ప్రమాదలు సంబవించే రోడ్డును తనిఖీ చేసి ప్రమాదలు జరిగే రోడ్డుపైన రంబుల్ స్ట్రిప్, స్టడ్స్ లైట్స్ మరియూ సోలార్ లైట్లు అజార్డ్ మార్కర్స్ వేగనియంత్రణకు అమర్చుటకై స్థలాలను ఎంపిక చేశారు. ఇందులో జిల్లా రవాణాశాఖ అధికారి లక్ష్మణ్ మోటార్ వాహన తనిఖీ అధికారి వంశీధర్ మరియు జిల్లా రవాణా శాఖ సభ్యులు సంగీతం శ్రీనాథ్ ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ రాజు సిరిసిల్ల వేములవాడ రహదారి మరియు భవనాల అధికారులు డిప్యూటీ ఇంజనీరు శాంతయ్య, వరప్రసాద్ ఏ ఈ ఈ నవ్య సిబ్బంది పాలుగోన్నారు.

## మెరిట్ అవార్డ్స్ పంపిణీ




**దండేపల్లి, జూలై 31(ప్రజా దర్బార్) :** దండేపల్లి మండలం రెబ్బనపెల్లి ఉన్నత పాఠశాలలో గురువారం బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ ఆర్వర్యంలో తెన్నేటి ఆవార్డ్స్ ఫర్ ఎక్సెన్స్ పేరుతో గత సంవత్సరం పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తరగతుల వారిగా నగదు ప్రోత్సాహక బహుమతిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిగ్ హెల్ప్ సంస్థ అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోని, జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శరీఫోద్దిన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నగరంలో కళాధర్ నూతన స్టోర్ ప్రారంభం



**హైదరాబాద్, జూలై 31 (ప్రజా దర్బార్) :** తెలంగాణలో 60 ఏళ్లుగా నమ్మకమైన ఎథ్నిక్ వేర్ బ్రాండ్ కళాధర్ వ్యాపార విస్తరణలో భాగంగా తాజాగా నగరంలో కొత్త స్టోర్‌ని ప్రారంభించినట్లు కళాధర్ వ్యవస్థాపకులు కళాధర్ రచబతుని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ కేవలం రెండు నెలల వ్యవధిలోనే మణికొండ, కొత్తపేట లలో రెండు కొత్త స్టోర్‌లను ప్రారంభించినట్లు తెలిపారు. నేటి ఆధునిక, బిజీ లైఫ్‌స్టైల్‌తో ఉన్న కొనుగోలుదారులకు, ఈ స్టోర్ ఎంతో సౌలభ్యంగా ఉంటుందన్నారు. మారుతున్న జీవనశైలితో, స్టైలిష్ ఎథ్నిక్ ఎంపికల అవసరం పెరుగుతోందని, అవి ధరించడానికి కూడా సులభంగా ఉండాలని పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**తానూరు ప్రభుత్వ ఆసుపత్రి జిల్లా కలెక్టర్ ఆకస్మికతనికి**

**వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలి**

**వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి**

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**ముథోల్ నియోజకవర్గ ప్రతినిధి, జూలై 31(ప్రజా దర్బార్):**

ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం తానూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పలు విభాగాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ విభాగాలు, స్టోర్, ఇంజక్షన్ రూమ్, మందుల గదులను కలెక్టర్ పరిశీలించారు. వైద్యులను, సిబ్బందిని వివిధ అంశాలపై ప్రశ్నించి పలు సూచనలు చేశారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. బాలింతలు, గర్భిణీలకు ప్రత్యేక పర్యవేక్షణలో వైద్య సేవలు అందించాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ మహేందర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను ఘనంగా సత్కరించిన ఎస్పి అశోక్ కుమార్ ఐపీఎస్





**జగిత్యాల జులై 31 (ప్రజా దర్బార్ ప్రతినిధి)**

విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఏ.ఎస్.ఐ చంద్రయ్య, హెడ్ కానిస్టేబుల్ MD అహ్మద్ పాషా లను శాలువా,పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసిన ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ గురువారం రోజున జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. సుదీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీ విరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని అన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు.అనంతరం పదవి విరమణ పొందిన ఏ.ఎస్.ఐ చంద్రయ్య, హెడ్ కానిస్టేబుల్ అహ్మద్ పాషా గార్లను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్‌తో ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో RI కిరణ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దత్తత గ్రామ సమస్యలు పరిష్కరించాలి

**మరిపెడ మండల సిపిఎం పార్టీ డిమాండ్**

**మరిపెడ ప్రజా దర్బార్ జులై 31:-**

డోర్నకల్ ఎమ్మెల్యే దత్తత గ్రామం గుండెపుడి లో నెలకొన్న స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం మరిపెడ మండల నాయకులు గురువారం ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని బాణాల రాజన్న, సిపిఎం గుండెపుడి కార్యదర్శి బోడపట్ల రాజశేఖర్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే దత్తత గ్రామమైన గుండెపుడి గ్రామంలో సమస్యలు నెలకొన్నాయని, వీధిలైట్లు మురికి కాలువలు సరిగ్గా పనిచేయడం లేదని గ్రామంలో మూడు మంచినీటి బావులు ఉన్నా కూడా నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు, ఇటీవల కాలంలో కురిసిన అకాల వర్షాలకు ప్రధాన రహదారులు పూర్తిగా దెబ్బతిని వాహనదారులు, ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతునరాని, మురికి కాలువలో ఉన్న చెత్త పేరుకుపోవడం వల్ల దోమలు పెరిగి విష జ్వరాలు పెరిగి ప్రజల అనారోగ్యానికి గురవుతున్నారని గ్రామంలో తక్షణమే గ్రామ కార్యదర్శిని నియమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి షేక్ షరీఫ్ బయ్య సురేష్, కందాల రమేష్ ఎల్లయ్య నారాయణ,అలీ శ్రీనివాస్ రెడ్డి గణేష్, సురేషు, రామ్మూర్తి, ఈమన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ చట్టాలపై

# అవగాహన కలిగి ఉండాలి

**లీగల్ సర్వీస్ సంస్థ కార్యదర్శి వింధ్య నాయక్**




**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూలై 31 ( ప్రజా దర్బార్):**

స్థానిక ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని లీగల్ సర్వీస్ కార్యదర్శి వింధ్య నాయక్ అన్నారు. గురువారం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి లీగల్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ బోయ శ్రీనివాసులు ఆదేశాల మేరకు లీగల్ సర్వీసెస్ సంస్థ సెక్రటరీ వింధ్య నాయక్ అధ్యక్షతన నారాయణపేట జిల్లా కేంద్రంలోని (TMRJC) తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో “ర్యాగింగ్ ముప్పు నివారణ “ గూర్చి అవగాహన సదస్సు నిర్వహించారు. చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ర్యాగింగ్ ముప్పు నివారణ గురించి విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ర్యాగింగ్ చేసిన లేదా చేసేవారికి సహకరించిన ఇద్దరికీ సమాన శిక్ష ఉంటుందని వారు తెలిపారు. ర్యాగింగ్ అనగా కళాశాలల్లో సీనియర్ విద్యార్థులు కొత్తగా వచ్చిన విద్యార్థులకు మనస్థాపం కలిగించే రీతిలో ప్రవర్తించడం. బాల్య వివాహాలు, మానసికంగా, శారీరకంగా మాటలతో హింసించడం , విద్యార్థినీ, విద్యార్థులను పీడించడం, కలవర పెట్టడం, అవమాన పరచడం వంటివి నేరంగా పరిగణించి ఆరునెలల జైలు శిక్ష లేదా వేయి రూపాయల జరిమానా విధించవచ్చు నని అన్నారు. ర్యాగింగ్ కారణంగా ఆపదలో ఉన్న విద్యార్థులకు సహాయం చేయడానికి భారతదేశం యొక్క నేషనల్ యాంటీ ర్యాగింగ్ హెల్ప్‌లైన్ జూన్ 2009లో పని చేయడం ప్రారంభించింది. టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ (1800-180-5522)కి సంప్రదించాలి అని తెలిపారు. విద్యార్థులు చిన్న చిన్న గొడవలకు దూరంగా ఉండాలి అన్నారు. దాడి చేయడం, నేర పూరితమైన శక్తిని ప్రదర్శించి తోటి విద్యార్థులను భయపెట్టడం మొదలగునవి ర్యాగింగ్గా భావించవచ్చునని చట్టపరంగా కఠినంగా శిక్షార్హులు పైగా గవర్నమెంట్ ఉద్యోగాలకు ఆనర్హులు అన్నారు. సైబర్ నేరాలు, హెల్ప్ లైన్స, టోల్ ఫ్రీ నంబర్స్ తదితర అంశాల పై విద్యార్థులకు వివరించారు. న్యాయవ్యవస్థలో ఉచిత న్యాయ సలహాలు ఇచ్చేందుకు లీగల్ డిఫెన్స్ సిస్టం ఉందని తెలిపారు. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, మూడు లక్షల లోపు సంవత్సరాల ఆదాయం కలిగిన బీసీలకు ఉచిత న్యాయ సేవలు అందుతా యన్నారు. న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి సమస్యను చెప్తే పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ వింధ్య నాయక్,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్స్ లక్ష్మీపతిగౌడ్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ నాగేశ్వరి, నందు నామాజీ అడ్వకేట్లు , కళాశాల ప్రిన్సిపాల్స్, జగదీశ్వర్, ఉపాధ్యాయులు, ఆంజనేయులు పారాలీగల్ వాలంటీర్స్ హాజమ్మ, బాలరాజు, నర్సిములు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# భూపాలపల్లితో విడదీయలేని అనుబంధం..!

**భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశా**

**మారుమూల కుగ్రామాన్ని జయశంకర్ జిల్లాగా మార్చా.**

**భూపాలపల్లి బీఆర్ఎస్ పార్టీలో ఆసక్తికర పరిణామాలు**

**మాజీ స్పీకర్, మండల ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి**





**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి జులై 31.**

జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలో తనకు విడదీయలేని బంధం ఉందని, నియోజకవర్గ ప్రజలు కడుపున పెట్టుకొని చూసుకుంటున్న చూసుకుంటారని టీఆర్ఎస్ మాజీ స్పీకర్ మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదన్ చారి పేర్కొన్నారు. జయశంకర్ 7భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం మండలి ప్రతిపక్ష నేత మధుసూదన చారి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జై శంకర్ సార్ విగ్రహాలకు పూలమాలవేశారు. అనంతరం వేషాలపల్లికి వెళ్లి ఇటీవల మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మధుసూదన్చారి మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని అన్నారు అంతేకాక ఒక మారుమూల కుగ్రామాన్ని ప్రొఫెసర్ జయశంకర్ పేరుమీద జిల్లాను చేశానని అన్నారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో ఈ ప్రాంతంలో ప్రకటిస్తూ ప్రజలతో మమేకమై ఉద్యమ స్ఫూర్తితో తెలంగాణను సాధించుకున్నామని పేర్కొన్నారు. అంతేకాక సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా స్పీకర్ గా బాధ్యతలు చేపట్టి నియోజకవర్గంలో వేల కోట్లతో పర్మినెంట్ గా ఉంటే అభివృద్ధి పనులు చేసి ప్రజలలో చిరస్థాయిగా గెలిచారని పేర్కొన్నారు. అలాగే అధికారంలో ఉన్నా లేకున్నా నన్ను నమ్ముకున్న భూపాలపల్లి ప్రజల వెన్నంటి ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ నిత్యం ఉంటానని అన్నారు. అదేవిధంగా ప్రతి నెలలో భూపాలపల్లి లోనే వారం రోజుల పాటు ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండి తాను సేవలు చేస్తానని అన్నారు. అదేవిధంగా భూపాలపల్లి ప్రజల నుండి నన్ను ఎవరు వేరు చేయలేరని, ప్రజల అభిమానం ఉన్నంతకాలం మరింత రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అలాగే తెలంగాణ కోసం ఉద్యమంలో ముందుండి అహర్నిశలు రాత్రింబవళ్లు పనిచేసే కెసిఆర్ సారథ్యంలో తెలంగాణను సాధించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చదువు అన్నా రెడ్డి, బైర గాని కుమారస్వామి, తాళ్లపల్లి సురేందర్ ఐలయ్య రత్నం రవి, రంజిత్ గౌడ్ టీబీజీకేఎస్ నాయకులు తాళ్లపల్లి శశిధర్ గౌడ్, కిరణ్, గోవర్ధన్, కిషన్,మహిళా నాయకులు భారతక్క మేకల రజిత, జరుపల గంగ ఐలమ్మ మాజీ సర్పంచులు గోవిందుల బండారి రవి, రాజమ్మ, కవితా దేవేందర్, చింతల రమేష్ సుమన్ రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి బీఆర్ఎస్ పార్టీలో ఆసక్తికర పరిణామం

**చారి సాబ్ రీఎంట్రీతో అభిమానుల్లో జోరుగా హుషారు**

భూపాలపల్లి బీఆర్ఎస్ పార్టీలో ఇటీవల కాలంలో ఆసక్తికర పరిణామాలు ఎదురవుతున్నాయి. గత ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ నుండి గండ్ర వెంకట రమణారెడ్డి కి టికెట్ దక్కడంతో సీనియర్ గా కెసిఆర్ కు అతి సన్నితురుగా ఉన్న మాజీ స్పీకర్ మధుసూదనచారికి పార్టీ టికెట్ లభించలేదు. ఈ క్రమంలో భూపాలపల్లి నియోజకవర్గంలో గండ్ర , మధుసూదనా చారి వర్గాలుగా పార్టీ విడిపోనది. ఆ ఎన్నికలలో వెంకటరమణారెడ్డి ఓటమి పాలయ్యాడు. ఎన్నికల జరిగి అనంతరం జరుగుతున్న పరిమానాలతో రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష హోదాలో చేరింది. ఈ క్రమంలో తెలంగాణ ఉద్యమంలో కీలక భూమి పోషించిన మాజీ స్పీకర్ మధుసుధానాచారికి మాజీ సీఎం కేసీఆర్ ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారు. ఆ తర్వాత మండలిలో ప్రతిపక్ష నేతగా అవకాశం కల్పించడంతో కేబినెట్ హోదాలో మొదటిసారి ఆ పార్టీలో చురుకుగా పనిచేయడం జరుగుతుంది. భూపాలపల్లికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి నాకు ఎదురెలేరంటూ ఇటీవల కాలంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను నియోజకవర్గం తీసుకువచ్చి కేటీఆర్ తో గండ్రకు భూపాలపల్లి ఇన్చార్జి బాధ్యులుగా కొనసాగుతారని తేల్చి చెప్పారు. అదేవిధంగా సీనియర్ గా ఉన్న మండల ప్రతిపక్ష నేత మధుసూదన చారిని రాష్ట్రస్థాయిలో ఉంటాడని కేటీఆర్ ముఖ్య కార్యకర్త సమావేశంలో తెలిపారు. దీంతో చారి సాబ్ అభిమానులు నొచ్చుకున్నారు ఏది ఏమైందో తెలియదు గానీ కేటీఆర్ వచ్చి వెళ్లిన మూడు రోజుల్లోనే ప్రతిపక్ష నేత హోదాలో ప్రత్యేక క్యాంపు కార్యాలయంలో చారి భూపాలపల్లిలో మూడు రోజులపాటు అడ్డ వేశారు. ఈ క్రమంలో భూపాలపల్లి లో టిఆర్ఎస్ పార్టీలో ఆసక్తి పరిణామాలు ఎదురవుతున్నాయి. ఒక దశలో మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కావాలని డబ్బు ఖర్చుపెట్టి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను తీసుకువచ్చి ఇక్కడ కార్య నాయకుడని చెప్పకనే చెప్పించుకున్నారని గుసగుసలాడుతున్నారు. ఇన్ని రోజులు నిశ్శబ్ద వాతావరణం లో ఉన్న మండలి ప్రతిపక్ష నేత మధుసూదన చారి బీసీ నేతగా తెలంగాణ ఉద్యమ సమయం నుండి బీఆర్ఎస్ ఆవిర్భావంలో కీలకంగా వ్యవహరించారు. ఏది ఏమైనా భూపాలపల్లిలో టిఆర్ఎస్ పార్టీలో ద్వంద వైఖరి వలన పార్టీ దారి తీస్తుందని పలువురు రాజకీయ నాయకులు, మేధావులు ఊహాగానాలు వ్యక్తపరుస్తున్నారు.

# చెట్లను నాటి వాటిని పరిరక్షిద్దాం భావితరాలకు స్వేచ్ఛా వాయువును అందజేద్దాం

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్**

**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, జూలై,31,**

రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి ఏ.పీ.హెచ్.బి కాలనీలోని జిహెచ్ఎంసీ పార్క్ లో ఏ.పీ.హెచ్.బి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అటవీశాఖ వారు ఏర్పాటుచేసిన వన మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మరియు రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్ ముఖ్యఅతిదులుగా హాజరై చెట్లను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భావితరాలకు స్వేచ్ఛా వాయువును అందించేందుకు ప్రతీ ఒక్కరూ చెట్లను నాటడమే కాదు, వాటిని పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో. డీసీ నర్సింహా, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రఘువీర్ రెడ్డి, హార్టికల్చర్ యూబీడీ దివ్య, సీఐ నరసింహ రాజు, స్థానిక సంక్షేమ సంఘం సభ్యులు, డివిజన్ బి ఆర్ ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం

# ఎంతో ముఖ్యం

**-ఎమ్.డి.ఎస్, పి.హెచ్.డి డాక్టర్ సోనియా దత్త**



**హైదరాబాద్, జూలై 31 (ప్రజా దర్బార్) :**

జీవితంలోని ప్రతి దశలోనూ మంచి నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో ముఖ్యం అని ప్రజా ఆరోగ్య దంత వైద్య విభాగంలో ప్రొఫెసర్, పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీలో పీహెచ్‌డీ ప్రొఫెసర్ డాక్టర్ సోనియా దత్తా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వయసు పెరిగే కొద్దీ అవసరాలు మారవచ్చని, వృద్ధులు ప్రత్యేకమైన సవాళ్లను ఎదుర్కోవచ్చన్నారు. ఈ సవాళ్లు నోటి ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా శరీర ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయన్నారు. క్రమం తప్పకుండా దంత పరీక్షలు అవసరం అన్నారు. ఐడిఎ సీల్ ఆఫ్ యాక్సెప్టెన్స్ గల డాబర్ రెడ్ టూత్ పేస్ట్ నోటి ఆరోగ్య సమస్యలను పరిష్కరించడంలో సహాయ పడతాయన్నారు.

# కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి బీసీ బిల్లు సాధిస్తాం

**- బీసీ బిల్లు సాధన కోసం 72 గంటల నిరాహార దీక్షను విజయవంతం చేయండి**

**- యునైటెడ్ పూలె ఫ్రంట్ కో కన్వీనర్ కొల శ్రీనివాస్**




**వికారాబాద్ జిల్లాప్రతినిధి, జులై31(ప్రజాదర్బార్)**

బీసీ రిజర్వేషన్ల బిల్లు సాధన కోసం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు,నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క 72 గంటల నిరాహార దీక్షను విజయవంతం చేయాలని యునైటెడ్ పూలె ఫ్రంట్ కో కన్వీనర్ కొల శ్రీనివాస్ అన్నారు.గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అతిథి గృహంలో బీసీ బిల్లు సాధన కోసం 72 గంటల నిరాహార దీక్ష పోస్టర్ ఆవిష్కరణ,మీడియా సమావేశం తెలంగాణ జాగృతి వికారాబాద్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.అందులో యూపిఎఫ్ కో కన్వీనర్ కవిత, సురేందర్ పాల్గొని వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం బీసీ డిక్లరేషన్ ఇచ్చిన కానీ అమలు చేయడంలో విఫలం అయిందని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో పెట్టి పార్లమెంట్ బిల్లు పాస్ చేయాలని కోరారు. రాష్ట్రపతికి పంపిన బిల్లు అమలుపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని బిల్లు పాస్ చేయాలని డిమాండ్ చేస్తూ కల్వకుంట్ల కవితక్క ఈ నెల 4,5,6 తేదీల్లో హైదరాబాద్ లో చేపడుతున్న 72 గంటల నిరాహార దీక్షను విజయవంతం చేయాలని కోరారు.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జులై 31 (ప్రజా దర్బార్):**

నారాయణపేట జిల్లాకు చెందిన అర్హులైన గిరిజన బాల బాలికల నుండి 2025 - 26 విద్యా సం.నకు హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్ , బేగంపేట్ మరియు రామంతాపూర్ యందు 1వ తరగతిలో ( డే స్కాలర్) ప్రవేశముల కొరకు దరఖాస్తులు కోరబడుచన్నవనీ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి దరఖాస్తులను తేది. 08.08.2025 లోగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం రూము నంబర్.123, మొదటి అంతస్తు జిల్లా కలెక్టర్ కార్యాలయముల సముదాయము పాలకొండ, మహబూబ్ నగర్ నందు పూర్తిచేసిన దరఖాస్తులను సమర్పించవలయునని, తేది 01.08.2025 నుండి దరఖాస్తులను ఉచితముగా పొందవచ్చునని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో వచ్చిన దరఖాస్తులను తేది.13.08.2025 నాడు లాటరీ పద్ధతి ద్వారా (6) గురుని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి ఎంపికకు పంపబడునన్నారు. దరఖాస్తు చేసుకొను బాలబాలికలు తేదీ.01.06.2018 నుండి 31.05.2019 మధ్య కాలంలో జన్మించిన వారు అర్హులు మరియు తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 1,50,000 గ్రామీణ ప్రాంతం మరియు 2,00,000 పట్టణ ప్రాంతం వారికి ఉండవలెన్నారు .కుల, నివాస, ఆదాయ, ధృవీకరణ పత్రములు తహసీల్దార్ / మీ సేవ ద్వారా పొందిన వాటిని జిరాక్సు ప్రతులను దరఖాస్తునకు జతపరచి సమర్పించి వలెనని ఆయన తెలిపారు.

# నవోదయ మెటీరియల్ పంపిణీ




**మరిపెడ ప్రజా దర్బార్ జులై 31:-**

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాంపురం ప్రధానోపాధ్యాయులు గుర్రం వెంకన్న గౌడ్ సహకారంతో సుమారు 2000 రూపాయలు విలువచేసే నవోదయ మెటీరియల్ ను చిల్లంచర్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంద జయ విద్యార్థులకు అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు తప్పనిసరిగా నవోదయ సీటు సాధించేలా కృషి చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ బృందం లక్ష్మయ్య ,రాజేశ్వరి గణేష్, క్రాంతి , తదితరులు పాల్గొన్నారు

## వెనకబడిన ప్రాంతంలో
# వైద్యసేవలు అందించాలి

**యువ డాక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన**
**బిఆర్ఎస్ ఇంచార్జి బడే.నాగజ్యోతి**



**ములుగు,జులై 31(ప్రజాదర్బార్):**
ములుగు జిల్లా కేంద్రంలో డాక్టర్ మౌనిక డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు అందుబాటులోకి అన్ని రకాల వైద్య సేవలు అందించడానికి యువ డాక్టర్ లు ప్రయత్నాలు చేయడం సంతోషకరమని పుట్టిన ఊరులో పేద ప్రజలకు వైద్యసేవలు అందించాలని డాక్టర్ మౌనికకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్,రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసిల జిల్లా పోరం అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్, వేల్పుల సత్యం, గండి కుమార్, గరిగే రఘు, బైకాని సాగర్, ఉయ్యాల భద్రయ్య, మాదం సాగర్, దూడబోయిన శ్రీనివాస్, మహేందర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ కే డి నగర్‌లో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి
# కళ్యాణ మండపం ప్రారంభోత్సవం



**ఎల్బీనగర్ జులై 31( ప్రజా దర్బార్)**
బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ లోని శ్రీకృష్ణదేవరాయ నగర్ (ఎస్ కే డి )లో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మండపాన్ని ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల ఆధునీకరణ పనుల ప్రారంభానికి ముందుకు వచ్చిన కాలనీవాసులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బీ ఆర్ ఎస్ పార్టి అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, సీనియర్ నాయకులు అనిల్ చౌదరి, ముద్దగౌని సుమన్ గౌడ్,సుధాకర్ యాదవ్, ముద్దగౌని సతీష్ గౌడ్, కాజా శ్రీనివాస్, ఎస్ కే డి నగర్ కాలనీ కన్వీనర్ డి.పుల్లా రెడ్డి, లక్ష్మి నరసింహ స్వామి టెంపుల్ చైర్మన్ సోమిరెడ్డి,టెంపుల్ కన్వీనర్ వెంకటేశ్వర్ రావు, టెంపుల్ వైస్ చైర్మన్లు కృష్ణ రావు, శ్రీధర్ రావు,కాలనీ సెక్రటరీ సుధాకర్ రెడ్డి, జానకి రామరావు , కాలనీ ఉపాధ్యక్షులు వెంకట్ రమణ ,కోశాధికారి శ్రీనివాస్ రావు,మంగపతి రావు, బి ఏన్ రెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి,బీ ఆర్ ఎస్ పార్టి సీనియర్ నాయకురాలు ఇందిరా రెడ్డి, సభ్యులు రూప్లా నాయక్,సుభాష్, సెట్టప్ప , రమేష్ బాబు,కొండల్ రెడ్డి, ప్రభాకర్, నారాయణ, ప్రభుజి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను
# తనిఖీ చేసిన వి.పి గౌతమ్



**యాదాద్రి(తుర్కపల్లి)జులై 31(ప్రజాదర్బార్)**
తుర్కపల్లి మండలం వాసాల మర్రి గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను గురువారం రాష్ట్ర హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి గౌతమ్ ఆకస్మికంగా తనఖీ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో హౌసింగ్ పీడీ విజయ్ సింగ్,హౌసింగ్ డి ఈ శ్రీరాములు, తహసీల్దార్ దేశ్య నాయాక్, ఎంపీడీఓ గీతారెడ్డి, మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు హౌసింగ్ ఏ.ఈ, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీపై
# హర్షం వ్యక్తం చేసిన మహిళలు

**యాదాద్రి(బీబీనగర్) జులై 31 (ప్రజాదర్బార్)**



బీబీనగర్ మండల పరిధిలోని మహదేవపూర్ గ్రామంలో నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు గురువారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డులు లేక ఎన్నో రోజుల నుంచి ఇబ్బందులు పడుతూ ఎదురు చూస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేయడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ దండెం అనిత ప్రభాకర్ తో పాటు గ్రామ నాయకులు, పెద్దలు, మహిళలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ
# పగిడి పుల్లయ్య వెంకటమ్మ పదవీ విరమణ



**మిర్యాలగూడ,జులై31( ప్రజాదర్బార్)**
గురువారం పదవీ విరమణ చెందుతున్న సీనియర్ విద్యుత్ బిసి నాయకులు పగిడి పుల్లయ్య వెంకటమ్మ లైన్ మెన్ వారిని విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున విద్యుత్ బిసి సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు బచ్చు రామచందర్ అధ్యక్షతన పదవీ విరమణ ఫంక్షన్ మిర్యాలగూడ డివిజన్ ఆఫీసులో జరిపించడం జరిగినది పదవి విరమణ కు ముఖ్య అతిథులుగా ఎం శ్రీనివాస చారి ఏడిఈ కోడిరెక్క రవికుమార్ రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు టౌన్ టు ఏఈ రవీందర్ రెడ్డి రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు వై వి గిరి మాట్లాడుతూ పదవి విరమణ ఫంక్షన్ కు 1104 యూనియన్ 327 యూనియన్ టిఆర్ వికెఎస్ యూనియన్ ఎస్సీ ఎస్టీ సంఘాలు మైనార్టీ ఓసి అసోసియేషన్ అధికారులు ఉద్యోగులు మహిళా ఉద్యోగులు కార్మికులు కుటుంబ సభ్యులు పాల్గొని ఘనంగా సన్మానించారు పుల్లయ్య లైన్మెన్ వివిధ హోదాలలో విధులు నిర్వహించి ఈ సంస్థలో ఒక భాగమై జ్ఞానాన్ని అనుభవాన్ని తోటి వారితో కలిసి పంచుకున్నందుకు మన సంస్థకు ఎనలేని కృషికి సేవకి ధన్యవాదాలు తెలుపుతూ మీరు పదవి విరమణ చెందుతున్న సందర్భంగా మన విద్యుత్తు బీసీ అసోసియేషన్ తరపున పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ మీరు భవిష్యత్తు తరాలకు ఎంతో స్ఫూర్తిదాయకమైన అనుభవాన్ని ఇచ్చారు అని అన్నారు మీ పదవి విరమణ జీవితం భార్యాపిల్లలతో ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా బీసీ సంఘం ద్వారా కోరుకుంటున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి రాచకొండ వెంకన్న చంద్రశేఖర్ గంజి పాండురంగ హరికిషన్ కొండల్ పగిడి పుల్లయ్య వారి కూతుర్లు కుమారుడు అల్లుళ్ళు వినయ అనుష నవీన్ మురళి హరి షఫీ తోట వెంకటేశ్వర్లు కొండల్ నాయక్ రిజ్వాన్ సైదులు కృష్ణారెడ్డి అశోక్

## విద్యార్థుల క్రమశిక్షణతో
# చదువుతూ లక్ష్యాన్ని సాధించాలి

**యువ వికాస్ కోఆర్డినేటర్**
**పూర్ణ శశికాంత్**

**తుంగతుర్తి (ప్రజాదర్బార్)**
విద్యార్థుల పాఠశాలలో క్రమశిక్షణతో చదువుతూ లక్ష్యం వైపు పయనించినప్పుడే ఉన్నతమైన ఉద్యోగాలు పొందుతారని యువ వికాస్ కోఆర్డినేటర్ పూర్ణ శశికాంత్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల బాలుర పాఠశాలలో తుంగతుర్తి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల పాఠశాలలో క్రమశిక్షణతో మెలిగి, కష్టపడి చదివి, తను ఎంచుకున్న లక్ష్యం వైపు పయనించారని కోరారు. విద్యార్థుల చదువు కోసం తమ తల్లిదండ్రు పడే కష్టాలను, గొప్పగా పాటను తెలియపరచి, జరిగిన సంఘటనలు గొప్పగా వర్ణించారు.
ప్రతి విద్యార్థి పదవ తరగతి పరీక్షల్లో 95 శాతం ఉత్తీర్ణత సాధిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం లైన్స్ క్లబ్ సభ్యులు కోఆర్డినేటర్ లక్ష్మీకాంతను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, పి ఈ టి యాకయ్యలను శాలువాతో ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో సూర్యాపేట లైన్స్ క్లబ్ జెడ్ సి లక్ష్మారెడ్డి ఆర్ సి సంతోష్ తుంగతుర్తి లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు తల్లాడ కేదారి కోశాధికారి గుండ గాని రాము, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు ఓరుగంటి శ్రీనివాస్, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, యాదగిరి గౌడ్,, గుమ్మడవెల్లి సోమన్న, ఓరుగంటి సుభాష్, వంగాల వెంకన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

# దంతాల సంరక్షణతో ఆరోగ్యం మెరుగు

**డాక్టర్ అనిల్ కుమార్ పాటిల్ డాక్టర్ అశ్విని పాటిల్**
**ఆరోగ్య మల్టీ స్పెషాలిటీ దంతాల ఆసుపత్రిని**
**ప్రారంభించిన శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 31 (ప్రజాదర్బార్ ) :**
దంతాలు బాగుంటేనే ఆరోగ్యం బాగుంటుందని శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ప్రతి ఒక్కరూ దంతాల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గురువారం వికారాబాద్ పట్టణ కేంద్రంలో



గల బిజేఆర్ చౌరస్తా సమీపంలో ఆరోగ్య మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాలను శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆసుపత్రి ఇంటి వ్యవస్థాపకుడు చెక్క వీరన్న పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి విజయ్ కుమార్ ఆద్య పాటిల్ ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆసుపత్రి వ్యవస్థాపకులు దంత వైద్యులు అనిల్ కుమార్ పాటిల్ అశ్విని పాటిల్ మాట్లాడుతూ దంతాల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేకంగా కృషి చేయాలని అన్నారు. ఆహారాన్ని సక్రమంగా నమిలడానికి దంతాలు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. దంతాలలో పుచ్చులు, చిగుర్ల వాపులు, నోటి దుర్వాసన వచ్చినట్లయితే వెంటనే దంత వైద్యులను సంప్రదించాలని సూచించారు. దంతాలపై పాచిపార ఏర్పడితే వెంటనే శుభ్రం చేయించుకోవాలని చెప్పారు. దంతాలు పూర్తిగా లేని వారికి టీత్ ఇంప్లాంటేషన్ పండ్ల గడ్డలను అమర్చడం వంటి చికిత్సలు కూడా అందించబడునని తెలిపారు. పంటి సమస్య వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా దంత వైద్యులను సంప్రదించి వైద్య చికిత్స చేయించుకోవాలని హితవు పలికారు.

# గ్రామీణ రోడ్లపై అధికారుల నిర్లక్ష్యం..?

**వర్షపు నీళ్లతో గుంతలు ఏర్పడి**
**నిత్యం ప్రమాదాలు..!**
**అధికారులు పట్టించుకోరు**
**బాగు చేయరు**
**అధికారుల తీరుపై**
**మండిపడుతున్న గ్రామీణ ప్రజలు**

**ప్రజా దర్బార్, హుస్నాబాద్ జూలై 31**
వర్షపు నీళ్లతో గ్రామీణ ప్రాంత రోడ్లన్నీ గుంతలు గుంతలుగా ఏర్పడి వాహనదారులకు ప్రయాణించడానికి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. వర్షపు నీళ్లతో ఆ



గుంతలు నిండిపోవడంతో గుంతలు తెలియక వాహనదారులు గుంతలలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇలాంటి గ్రామీణ ప్రాంతా రోడ్లపై అధికారులకు ఏమాత్రం పట్టింపు లేదు.. పట్టించుకోరు బాగుచేయరు అనే విమర్శ ప్రజల నుండి వస్తుంది. హనుమకొండ జాతీయ రహదారి నుండి కొత్తకొండకు వెళ్లే రహదారి వెంబడి రోడ్లన్నీ గుంతలు ఏర్పడి నిత్యం ప్రమాదాలకు గురవుతున్నాయి. వంగరామయ్య పల్లి, మల్లంపల్లి మోత్కులపల్లి వెళ్లే రహదారిలో రోడ్లన్నీ పూర్తిగా వర్షపు నీళ్లతో దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న రోడ్లకు గుం తలు ఏర్పడడంతో వాహనదారులకు ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించాలని రోడ్లను మరమ్మత్తు చేయించాలని కోరుతున్నారు గ్రామీణ ప్రాంతాల్లో వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారని దీనిని స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే చొరవ చూపి అధికారులతో మాట్లాడి రోడ్లను మరమ్మత్తులు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామీణ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# రూల్స్ తప్పితే ఫైన్ తప్పదు

**ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వర్లు**

**శేరిలింగంపల్లి ప్రజా దర్బార్ ప్రతినిధి జులై 31**
గురువారం గచ్చిబౌలి ట్రాఫిక్ పిఎస్ పరిధిలో ఎస్సై వెంకటేశ్వర్లు హెచ్ యు సి నుంచి కొండాపూర్ శ్రీరామ్ కాలనీ వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో వాహనాలకు ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు రోడ్ సైడ్ పార్కింగ్ చేసిన వాహనాలకు సంబంధిత పత్రాలు తనిఖీ చేసి , సరైన పత్రాలు లేని వాహనాల కు ఫైన్లు వేశారు , వాహనాలపై గతంలో ఉన్న పెండింగ్ చలాన్ తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి టు వీలర్ నడపాలని, సీట్ బెల్ట్ వేసుకొని కారులు నడపాలని సూచించారు, జాగ్రత్తలు పాటిస్తూ రోడ్లపై వాహనాలు నడపటం ప్రాణాలకు రక్షా అని తెలిపారు, హెవీ వెహికిల్స్ కు నిర్దేశించిన సమయంలోనే అనుమతించ బడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ కచ్చితంగా రూల్స్ పాటించి తమ ప్రాణాలను తో పాటు ఎదుటి మనుషుల ప్రాణాలను కూడా కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు, ట్రాఫిక్ పోలీసులకు ప్రజలు సహకరించి ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరు పై ఉందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి ట్రాఫిక్ సిబ్బందితో పాటు ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

**లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దు**
**తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు**
**ముల్కనూర్ ఎస్సై సాయిబాబు**



**ప్రజాదర్బార్, భీమదేవరపల్లి, జూలై 31**
భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ముల్కనూర్ ఎస్సై సాయిబాబు అన్నారు. భీమదేవరపల్లి మండలంలో ఈ మధ్యకాలంలో వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించక ప్రమాదాలు జరుగుతున్నాయని ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు, యువకులు అధిక వేగంతో వెళ్లడం వలన ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి, ప్రాణ నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. వాహనదారులు బయటికి వెళ్లేటప్పుడు కుటుంబ సభ్యులు తమకోసం వేయికళ్లతో ఇంటి దగ్గర ఎదురు చూస్తున్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు సెల్‌ఫోన్లను ఉపయోగించొద్దని, తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ను తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపకూడదని సూచించారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలను ఇవ్వద్దని, లైసెన్సులు లేకుండా వాహనాలను నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై సాయిబాబు హెచ్చరించారు.

## అనుమతి లేని పాఠశాలను
# సీజ్ చేసిన అధికారులు



**బాన్సువాడ ప్రతినిధి : ప్రజాదర్బార్.**
బాన్సువాడ పట్టణంలో ప్రభుత్వ అనుమతి లేకుండా పాఠశాల నిర్వహిస్తున్న శ్రీ చైతన్య టెక్నో పాఠశాలను బాన్సువాడ సబ్ కలెక్టర్, విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు గురువారం రెవెన్యూ సిబ్బంది, విద్యా శాఖ సిబ్బంది, పోలీసు సిబ్బంది సమక్షంలో పాఠశాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరానికి అనుమతి లేనందున పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్ తీసుకోవద్దని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ గిర్దవార్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కూలిన పాత ఇంటి పైకప్పు

**కోదాడ,**
**జులై 31(ప్రజాదర్బార్):**



కోదాడ పట్టణంలోని 26 వార్డులో బస్టాండ్ పక్కన కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బాగ్దాద్ నివాసం పై కప్పు కూలిన ఘటన గురువారం జరిగినది. ఇటీవల కురిసిన వర్షాలకు ఇంటి పైకప్పు నీటిలో నాని ఒక్కసారిగా కుప్ప కూలింది. సమయానికి ఇంటి ఆవరణలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఇంట్లో ఉపయోగించుకునే సామాగ్రి పూర్తిగా ధ్వంసం అయింది.తనను ప్రభుత్వం సహకారం అందించి ఆదుకోవాలని భాధితుడు కోరినాడు.

## నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచిన
# ఎమ్మెల్యే మందుల సామేలు

**తుంగతుర్తి (ప్రజాదర్బార్)**
మండల కేంద్రానికి చెందిన నిరుపేదలైన గాధంగి రేణుక, అనూష, ఉమా మామిడి శీను కుటుంబాలకు సామాజిక సోషల్ మీడియాలో వచ్చిన కథనానికి వెంటనే స్పందించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ వెంటనే వారికి ఇందిర ఇండ్లు మంజూరు చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది వారి ఆదేశానుసారం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న వెళ్లి వారు కుటుంబాలకు భరోసా తెలియజేసినారు ప్రజా పాలన భాగంగా నిరుపేదలను రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ఆదుకుంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు కొండ రాజు,వీరబోయిన గంగరాజు,వీరబోయిన రాములు, మంగళపల్లి నాగరాజు, అక్కినపల్లి రాములు, ఉప్పుల శ్రీను, బత్తుల జలంధర్, కొండా పరశురాం, చంటి తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి విజయానికి సోపానం

**సేవ్ ఎర్త్ మిషన్‌కు అధ్యక్షుడు సందీప్ చౌదరి**



**హైదరాబాద్, జూలై 31 (ప్రజా దర్బార్) :**
ఓటమి విజయానికి సోపానం అని ప్రముఖ భారతీయ వాతావరణ పోరాట యోధుడు, ఆవిష్కర్త, సేవ్ ఎర్త్ మిషన్‌కు భారతదేశ అధ్యక్షుడు సందీప్ చౌదరి సందీప్ చౌదరి అన్నారు. ఎలోన్ మస్క్ సహ-స్థాపించిన పేపాల్ ద్వారా నష్టపోయి ఆర్థికంగా చితికిపోయిన సమయంలో గూగుల్ తనను తిరిగి పైకి లేపిందని సందీప్ గుర్తు చేసుకున్నాడు. ఇటీవల కేవలం ఒక గంటలో 5 లక్షలకు పైగా చెట్లను నాటి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ నమోదు చేశాడు. 'ది బిగ్గెస్ట్ కేస్ స్టడీ ఆన్ ఎర్త్'తో యువతను ప్రేరేపిస్తున్నట్లు తెలిపారు. ఎలోన్ మస్క్ అంగారక గ్రహాన్ని చేరుకోవాలని కలలు కంటున్నాడని, కానీ తాను భూమిని సరిచేయాలని కలలు కంటున్నానని తెలిపారు. గూగుల్ తనకు రెండవ జీవితాన్ని ఇచ్చిందని, ఇప్పుడు తాను భూమికి రెండవ అవకాశం ఇవ్వాలనుకుంటున్నానని సందీప్ చెప్పారు.

### కాన్వాసింగ్ అసోసియేషన్

## నూతన కమిటీ ఎన్నిక



**కోదాడ,జులై 31(ప్రజాదర్బార్):** కోదాడ కాన్వాసింగ్ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం సంఘ సభ్యులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అర్వపల్లి హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి గడ్డం రాంబాబు, ఉపాధ్యక్షులు చాప గోవిందరావు, సహాయ కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాసరావు, కోశాధికారిగా సముద్రాల బద్రిష్ తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు అభినందనలు తెలిపి మాట్లాడారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో అసోసియేషన్ అభివృద్ధికి, సభ్యులకు, గుమస్తాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. సంఘ సభ్యులు అందరూ కలిసి ఎటువంటి ఎన్నికలు లేకుండా ఇతరులకు ఆదర్శంగా నిలిచే విధంగా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం అసోసియేషన్ బలోపేతానికి కృషి చేయాలన్నారు.అనంతరం గుమస్తాల సంఘం కార్యవర్గానికి కూడా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అనంతు సైదులు, ఉపాధ్యక్షులుగా వెంకట రాజారావు, ప్రధాన కార్యదర్శిగా వేమూరి నరసింహమూర్తి, సహాయ కార్యదర్శి పల్లా నాగరాజు, కోశాధికారిగా కొల్ల సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గట్ల కోటేశ్వరరావు సభా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పిన్నపురెడ్డి వీరారెడ్డి, ఓరుగంటి ప్రభాకర్, వెంపటి వెంకటేశ్వరరావు, వెంపటి మధుసూదన్, ఓరుగంటి పురుషోత్తం, చల్ల ప్రకాష్, పర్వతాలు,అలీ భాయ్, రఘు,సాయి, వీరయ్య, గరినే శ్రీధర్, తూనం కృష్ణ,రామినేని శ్రీనివాసరావు, యలమందల నరసయ్య, కనగాల నాగేశ్వరరావు, ఆవుల రామారావు, తోట శ్రీను,పైడిమర్రి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్ దారుల సమావేశం



**మహాదేవపూర్ ప్రజాదర్బార్. జూలై 31,** మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద చేయూత పెన్షన్ దార్ల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఎంఎస్పి సీనియర్ నాయకులు పత్తి మల్లేష్ ఏర్పాటు చేశారు చేయూత పెన్షన్లన్నీ పెంచాలని వికలాంగు కి 4000 వేల నుంచి 6000, వృద్ధులు వితంతువులకి 2000 నుంచి 4000 రూపాయలు పెంచాలని డిమాండ్ చేస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు చేస్తున్న పోరాటం గురించి వారికి వివరించి ఆగస్టు 13 న హైదరాబాద్ లో జరుగు పెన్షన్ దార్ల జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాసభకు ప్రతి ఒక్కరు తరలి రావాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ నేత మండల అధ్యక్షులు వీరగంటి సమ్మయ్య పాల్గొన్నారు. సమావేశం అనంతరం గ్రామ కమిటీ అధ్యక్షులు.కూర తిరుమల చారి ఉపాధ్యక్షుడు.గుజ్జల సురేందర్ ప్రధాన కార్యదర్శి. తాటిపల్లి సమ్మయ్య, కార్యదర్శి.మానేటి కృష్ణకుమార్, శ్యామల యశోద ప్రచార కార్యదర్శి.దాసరి రాజేశ్వరి సభ్యులు.దామరకుంట చంద్రశేఖర్ వావిలాలవైకుంఠం.పి.రాజక్క .దామెరకుంట వెంకటమ్మ పత్తి బుచ్చయ్యఈ కార్యక్రమంలో ఎం ఆర్పిఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ,రవితేజమాదిగ.దుమ్ముమెంకటేశ్వర్లు(చిన్న) మదిగ. ముస్తక్.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్. తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన

### ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, జూలై 31(ప్రజా దర్బార్):** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని రూ.16 లక్షలతో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణాలకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడానికి ఉప కేంద్రాలను నిర్మిస్తామన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటానని, ఈ క్రమంలో స్థానిక ప్రజలకు మరింత వేగవంతమైన మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. అధికారులు నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



### వన మహోత్సవం

# లక్ష్యాలను పూర్తిగా సాధించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, జూలై31(ప్రజాదర్బార్)** భవిష్యత్తు తరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం-2025 కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తిగా సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో గీత కార్మికుల సంక్షేమంలో భాగంగా 400 తాటి మొక్కలు నాటడంతో పాటు గీత కార్మికులకు మొక్కలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తు తరాలకు సహజ సిద్ధమైన, సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటే లక్ష్యాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని, ప్రజలు తమ ఇండ్లలో



మొక్కలు నాటి పరిరక్షించాలని తెలిపారు. మండలంలోని పొక్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వన మహోత్సవంలో భాగంగా 200 మొక్కలు నాటారు. అనంతరం పాఠశాల పరిధిలో కూరగాయల మొక్కలను అభివృద్ధి చేసి తాజా కూరగాయలు పొందేందుకు ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ను ప్రారంభించారు. పాఠశాలలోని వంటశాల, విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో నాణ్యమైన, పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులను వివిధ సబ్జెకులలో పలు ప్రశ్నలు అడిగి వారి పఠనా సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో చదవాలని, ఉన్నత స్థానాలలో నిలువాలని అన్నారు. గ్రామంలో ఆరోగ్య ఉ ప కేంద్రం ఏర్పాటులో భాగంగా అనువైన ప్రదేశం కొరకు స్థల పరిశీలన చేశారు. పల్లెదవాఖానా ఆయుష్ భారత్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా



పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. మండలంలోని అంగ్రాజ్పల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని గర్భిణుల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని, సమయానుసారంగా చేసుకోవలసిన పరీక్షలు, తీసుకోవలసిన మందులు, పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిల్లల వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని, వ్యాక్సినేషన్ కొరకు దూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేదని, ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. చెన్నూర్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని తహశీల్దార్ మల్లిఖార్జున్తో కలిసి సందర్శించి రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. భూభారతి కార్యక్రమంలో భాగంగా నిర్వహించి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, వివిధ రకాల ధృవపత్రాల కొరకు వచ్చిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేయాలని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ 2.0 పథకం పనులను మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణతో కలిసి పరిశీలించి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మిషన్ భగీరథతో పాటు అమృత్ 2.0 ద్వారా ప్రజలందరికీ నిరంతరం త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### సాయిబాబా ఆలయ

# అభివృద్ధికి 50వేల విరాళం



**పినపాక, జులై 31, ప్రజాదర్బార్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఈ బయ్యారం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయానికి కొండా తిరుపతి రెడ్డి, శచీదేవి దంపతులు 50వేల విరాళాన్ని గురువారం అందజేశారు. శచీదేవి తండ్రైన కంది పెద్ద వెంకటరెడ్డి జ్ఞాపకార్థంగా ఆలయానికి 50,116 రూపాయల విరాళాన్ని అందజేశారు. ఆలయం లో అన్నదాన సత్రం నిర్మాణానికి సుమారు 5 లక్షలు అవసరం కాగా దానిలో భాగంగా 50,116 వేల విరాళాన్ని అందజేసినట్లుగా తెలియజేశారు. అన్నదాన సత్ర నిర్మాణానికి దాతలు ఉంటే సహాయం చేయాలని ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులకు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి అంబడిపూడి ప్రసాద్ శర్మ, కొండ తిరుపతిరెడ్డి, చిత్తూరు సత్తిబాబు, మాలపాటి రామిరెడ్డి, కంది సుబ్బారెడ్డి, మునిగిల శ్రీను, ధనలక్ష్మి, భక్తులు పాల్గొన్నారు.

### మహిళా కాంగ్రెస్

# అధ్యక్షురాలుగా మద్దాలి నాగమణి

### నియామక పత్రం అందించిన మంత్రి సీతక్క

**తాడ్వాయి/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, జులై 31(ప్రజాదర్బార్):** తాడ్వాయి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభి వృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ చేతుల మీదుగా ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మద్దాలి నాగమణి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భముగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేసే ప్రతి ఒక్క కార్యకర్తకు తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుంది అని, దానికి నిదర్శనం మద్దాలి నాగమణి కి ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పదవి లభించడమే ఉదాహరణ. అని అన్నారు. కార్యకర్తలు చిత్తశుద్ధితో పని చేస్తే ఉన్నత పదవులు తప్పక లభిస్తాయని,నూతనంగా ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికైన మద్దాలి నాగమణి గారికి అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు, ఆదర్శాలకు అంకితమై, నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరించి కార్యకర్తలను, పార్టీ కమిటీలతో, అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, జిల్లా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని అన్ని రంగాలలో పటిష్ట పరిచి మరింత విస్తరించడానికి కృషి చేయాలని కోరుతున్నామన్నారు.

ఈ సందర్భంగా ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులైన మద్దాలి నాగమణి మాట్లాడుతూ ఒక క్రమశిక్షణ గల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పార్టీ అభ్యున్నతికి, పార్టీ ఆదేశాలకు అనుగుణంగా అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.నన్ను ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలి నియామకానికి కృషి చేసిన



మంత్రి దనసరి సీతక్క, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి,, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ లకు గోవిందరావు పేట మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొన్నారు.

### రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న

## దోమ నాయబ్ తహసీల్దార్ నర్సిములు



**దోమ, ప్రజా దర్బార్, (జూలై 31)** బొంపల్లి గ్రామ పంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైనా నూతన రేషన్ కార్డులను గురువారం దోమ మండల నాయబ్ తహసీల్దార్ నర్సిములు లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ద్యేయమని,బి ఆర్ ఎస్ పదేళ్ల పాలనలో ఏ ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అర్హులకు రేషన్ కార్డుతో పాటు సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గ్యామా, పంచాయితీ కార్యదర్శి మీనా, డీలర్ నరేందర్, బొంపల్లి గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ పెద్దలు, యువకులు, గ్రామస్థులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## డ్రోన్ల వినియోగంతో

# రైతులకు ప్రయోజనం



**యాదాద్రి(తుర్కపల్లి)జులై 31(ప్రజాదర్బార్)** పురుగు మందు పిచికారీకి డ్రోన్లను వినియోగించడం వల్ల రైతులకు ప్రయోజనం కలగనుందని వ్యవసాయ విస్తరణ అధికారి జెస్సి తెలిపారు. తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో గురువారం డ్రోన్ల వినియోగంపై స్టీఫెన్ (డ్రోన్ ట్రైనర్), యోగేష్ (ట్రైనీ) రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తిరుమల రావు, రైతులు రాజయ్య, ప్రభాకర్ రెడ్డి, సందీప్ శర్మ, ప్రభాకర్ తదితరులు పాలుగోన్నారు.

### ప్రధానమంత్రి బీమా యోజన కింద

# రూ. 2 లక్షలు అందజేత



**శంకరపట్నం, జూలై 31 (ప్రజా దర్బార్)** శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు గ్రామానికి చెందిన చిర్లంచ ప్రియాంక, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శంకరపట్నం శాఖలో స్వయం సహాయక సంఘ సభ్యురాలిగా ఉన్నారు. ఇటీవల ఆమె అకాల మరణం చెందారు. ఈ నేపథ్యంలో, ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకం కింద ఆమె భర్త శ్రీధర్ ఖాతాలో రూ. 2 లక్షల బీమా సొమ్మును జమ చేసినట్లు బ్యాంక్ మేనేజర్ పి. నాగేంద్ర గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతురాలి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేనేజర్ నాగేంద్ర మాట్లాడుతూ, బీమా పథకం ద్వారా కుటుంబానికి ఆర్థిక చేయూత అందించడం సంతోషకరమని అన్నారు.

### పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్

# బకాయిలను విడుదల చేయాలి

### ఎండి మున్నా



**యాదాద్రి(బీబీనగర్) జూలై 31(ప్రజాదర్బార్)** పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బి ఆర్ ఎస్ వి భువనగిరి నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి మున్నా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బీబీనగర్ మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో అధిక ఫీజులను కట్టలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కావున విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం చాలా బాధాకరమని, వెంటనే విద్యా శాఖ మంత్రిని నియమించి విద్యార్థుల యొక్క సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

### బనకచర్ల ప్రాజెక్టు పట్ల బాబును

# బదనాం చేయడం బావ్యం కాదు

**టీడీపీ నాయకులు ఇంజమూరి వెంకటయ్య**

**నేరేడుచర్ల ప్రజా దర్బార్ న్యూస్:**
బనకచర్ల ప్రాజెక్టు నిర్మించడం పట్ల ఏ ప్రాంతానికి నష్టం లేదని తెలిసి కూడా బిఆర్ఎస్ పార్టీ అధినాయకులు రాద్ధాంతం చేయడం సరైన ఆలోచన కాదని వృధా నీరు సముద్రంలోకి పోయే వాటిని వాడుటకు చేసే ప్రాజెక్టు బనకచర్ల ప్రాజెక్టు అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు తెలంగాణాని అభివృద్ధి చేసిన వారిలో ప్రధానమైన వారని ఇంకా అభివృద్ధి చేసే విషయంలో చంద్రబాబు ముందుంటారని ఇకనైనా ప్రజలను తప్పుదోవ పట్టించ కుండా రాష్ట్ర అభివృద్ధికి ప్రధాన పతిపక్ష పార్టీగా సహకరించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నేరేడుచర్ల మండల పార్టీ అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లకు విజ్ఞప్తి చేశారు. టీడీపీ పార్టీ మీకు మీ కుటుంబాలకు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఏవిధంగా తోడ్పాటు నందించిందో మీరు మరచిపోయినా తెలంగాణా ప్రజానీకానికి తెలుసుననీ, గతంలో ప్రాంతీయ బేధం ద్వారా ఈ రాష్ట్రంలో అందరి కన్నా మీరే ఊహించని లబ్ది పొందారని అది అంతటితో సరిపోవుననీ మరలా నీటి రాజకీయంతో టీడీపీని చంద్రబాబు ను బదనాం చేయాలనే ఆలోచన ఉపసంహరించుకుంటే మా పార్టీ వారి కంటే తెలంగాణ ప్రజలు ఘనమైన అభినందనలు తెలుపుతారని వారు గుర్తు చేశారు. అన్ని సార్లూ ప్రాంతీయ బేధం ద్వారా అధికారం అనుభవించాలనే ఆలోచన సరైంది కాదనీ దానిని ప్రజలే ముందు తిరస్కరిస్తారని వారు తెలిపారు. ఈ ప్రాజెక్టు వివాదం కేంద్ర పరిధిలో ఉన్నదనీ కేంద్రం తీసుకునే నిర్ణ యానికి ఇరు రాష్ట్రాలు కట్టుబడి ఉంటాయనీ ఇకనైన టిఆర్ఎస్ నాయకత్వం తెలుగుదేశం పార్టీ పట్ల చంద్రబాబు నాయుడు గారి పట్ల తప్పుడు ప్రచారం మానుకోవాలనీ కోరారు.

### జిల్లా పశుసంవర్ధక అధికారి కె సంజయ్ కుమార్‌కి

# ఘనంగా ఉద్యోగ విరమణ సన్మానం



**కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి 31 జులై**
జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గౌరవ డాక్టర్ కె సంజయ్ కుమార్ గారి పదవీ విరమణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసినటువంటి పదవీ విరమణ కార్యక్రమంలో టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా పక్షాన జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి మరియు వారి యొక్క బృందం హాజరై ఉద్యోగ విరమణ పొందుతున్న డాక్టర్ సంజయ్ కుమార్ గారిని శాలువాతో సన్మానించడం జరిగినది.

ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం కే సంజయ్ కుమార్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని. భగవంతుణ్ణి కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ కామారెడ్డి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ ఆశిష్ సంగ్వాన్ %ూూూ% పాల్గొని ఉద్యోగ విరమణ పొందుతున్న డాక్టర్ సంజయ్ కుమార్ గారి సేవలను కొనియాడుతూ ఉద్యోగ విరమణ అనంతర జీవితం ఆనందంతో ఆరోగ్యంతో ఉండాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో.. టిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి ముల్క నాగరాజు.. జిల్లా కోశాధికారి ఎమ్ దేవరాజు.. ఉపాధ్యక్షులు సి ఎచ్ పోచయ్య.. ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్. సంతోష్ కుమార్ మరియు ఫోరం సెక్రటరీ కొండల్ రెడ్డి మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

### ఎమ్మెల్యే సహకారంతో సమస్యలు

# పరిష్కరిస్తామన్న నర్ల సురేష్



**అల్వాల్, జూలై 31(ప్రజాదర్బార్):**
డివిజన్ లో సమస్యలేమైనా ఉంటే మాకు తెలిపితే ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మౌలిక వసతుల కల్ప నే ధ్యేయంగా పనిచేస్తున్నామని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నర్ల సురేష్ తెలిపారు. గురువారం పదిలోని మల్కాజ్గిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మధు రాజశేఖర్ రెడ్డి కార్యాలయంలో మచ్చ బొల్లారం, పిట్టల బస్తీలో డ్రైనేజ్ సమస్యలు తీర్చాలని కోరుతూ బస్తివాసులతో కలిసి ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.

సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మచ్చ బొల్లారంలో డ్రైనేజ్ అవుట్ లెట్ సమస్యలు తీవ్రతరంగా ఉన్నాయని పరిష్కారం కోసం ఎమ్మెల్యేకు విన్నవించడం జరిగిందన్నారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యను వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడిపరిష్కరించాలని ఆదేశించినట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో బొబ్బిలి మధుసూదన్ రెడ్డి, శంకర్ రెడ్డి, ధనరాజ్, మహేష్, రాజేష్, రాజేందర్, చిన్న రాజ్, ఇంద్రశేకర్, బస్తివాసులు పాల్గొన్నారు.

### మాన్సూన్ స్పెషల్ డ్రైవ్‌లో

# చెత్త తొలగింపు

**అల్వాల్, జూలై 31 (ప్రజాదర్బార్):**
అల్వాల్ సర్కిల్ పరిధి వెంకటాపురం లక్ష్మీ కళ థియేటర్ రోడ్డులో వర్షాకాలం సందర్భంగా గురువారం జిహెచ్ఎంసి పారిశుద్ధ సిబ్బంది మాన్సూన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అక్కడ పేరుకుపోయిన చెత్తాచెదారని తొలగించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి జులై 31.**
విద్యార్థులకు హెల్త్ ప్రొ. ఫైల్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.గురువారం భూపాలపల్లి మండలంలోని ఆజంనగర్ గ్రామంలో ఆకస్మికంగా పర్యటించారు. ఈసందర్భంగా గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆసుపత్రికి వచ్చే రోజుల సంఖ్యతో పాటు, ఆసుపత్రి పరిసరాలు, ల్యాబ్, ఫార్మసీలను పరిశీలించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడే సమావేశం నిర్వహించి ఏఎన్ఎంలు ,ఆశా వర్కర్లతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ఆస్పత్రి లో సరిపడా మందులు నిల్వ ఉంచుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి ప్రాణాంత కమైన వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ వైద్య సేవలు



అందించాలని తెలిపారు. జ్వరం ప్రబలిన ప్రాంతాలల్లో వైద్య క్యాంపు లు నిర్వహిస్తూ వ్యాధుల ను అరికట్టాలని తెలిపారు. ప్రబలిన వ్యాధులపై అధికారులకు సమాచారం అందించా లని తెలిపారు. ముఖ్యంగా వివిధ గ్రామాలలోని పాఠశాలలు, గురుకుల పాఠశాలలో విద్యార్థులను పరీక్షించి ప్రతి విద్యార్థి ఆధార్ కార్డు నెంబర్ ఆధారంగా విద్యార్థి యొక్క హెల్త్ ప్రొఫైల్ ను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం జడ్.పి. హెచ్.ఎస్ ఉన్నత లిపాఠశాలను పరిశీలించి పాఠశాల ఆవరణ మొత్తం పరిశీలించారు. పాఠశాలలో బోధనా విధానాన్ని, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల ఆవరణ లోనే అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సదుపాయం లేదని వారు తెలుపగా వెంటనే జిల్లా విద్యుత్ శాఖ అధికారి కి ఫోన్ చేసి అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న గాజుల స్వాతికి చెందిన ఇందిరమ్మ ఇల్లు ను పరిశీలించి త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, డా. ప్రమోద్ కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎం.పి.ఓ నాగరాజు ప్రధానోపాధ్యాయులు మంజుల, రాజు, పంచాయతీ సెక్రెటరీ శశిధర్ పాల్గొన్నారు.



### ఏఐసీసీ ఇంచార్జ్

# మీనాక్షి నటరాజన్‌కు ఘనస్వాగతం

**చేవెళ్ల, జులై 31(ప్రజాదర్బార్):**
గురువారం నుంచి తెలంగాణలో చేపట్టిన కాంగ్రెస్ జనహిత పాదయాత్ర టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ పాదయాత్ర చేపట్టగా గురువారం రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్, చేవెళ్ల లో ఏఐసీసీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ఐటీ మంత్రి వర్యులు, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి దుద్దిల్ల శ్రీధర్ బాబు లకు గజమాలల తో ఘనంగా స్వాగతం పలికారు. మొదట మొయినాబాద్ మున్సిపల్ లోని చిలుకూరు బాలాజీ ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పరిగి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రారంభమయ్యే పాదయాత్ర ఆందోల్, ఆర్మూర్, చొప్పదండిల మీదుగా ఆగస్టు 4వ తేదీన ఖానాపూర్ వరకు సాగనుంది. రాష్ట్రంలోని ఆరు ఉమ్మడి జిల్లాల్లో రోజుకో అసెంబ్లీ నియోజకవర్గం చొప్పున ఆరు రోజుల పాటు పాదయాత్ర చేయనున్న సంగతి తెలిసిందే.పాదయాత్ర సాయంత్రం 5 గంటల నుంచి ప్రారంభమై 10 కిలోమీటర్ల వరకు పాదయాత్ర కొనసాగనుంది.రాత్రికి అక్కడే కాంగ్రెస్ కార్యకర్తలతో పల్లెల్లో నిద్ర చేసి, ఆ మరుసటి రోజు గ్రామాల్లో శ్రమదానం కార్యక్రమం






నిర్వహించనున్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే జరగనున్న నేపథ్యంలో పార్టీ బలోపేతం చేసేదిశగా కృషి చేస్తున్నారు.ఈ నేపథ్యంలో పార్లమెంట్ ఉభయసభల్లోనూ బిల్లు ఆమోదం కోసం కాంగ్రెస్ ఎంపీలు పట్టుపట్టనున్నారు. వాయిదా తీర్మానాలు ఇచ్చి బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై చర్చించాలని కేంద్రాన్ని కాంగ్రెస్ కోరనున్నారు. ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేవెళ్ళ నియోజక వర్గం లోని ఐదు మండలాల అధ్యక్షులు,రాష్ట్ర నాయకులు,ప్రజా ప్రతినిధులు , కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు మాజీఎంపీటీసీలు మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ మైనార్టీ సెల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కిసాన్ సెల్ అధ్యక్షులు బీసీ సెల్ అధ్యక్షులు ఎస్సీ సెల్ అధ్యక్షులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### జీవాలకు తప్పనిసరిగా నీలి నాలుక,

# మూతి వాపు టీకాలు వేయించాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**యాదాద్రి(బీబీనగర్) జూలై 31(ప్రజాదర్బార్)**
జీవాలకు తప్పనిసరిగా నీలి నాలుక, మూతి వాపు టీకాలు వేయించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో గొర్రెలకు వేసే ఉచిత బ్లూటాంగ్ వ్యాక్సిన్ క్యాంపును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 29 నుండి జూలై 8 వరకు ప్రభుత్వం ఉచితంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన మూతి వాపు వ్యాధి నివారణ టీకాల్లో బాగంగా వంగపల్లి గ్రామంలో గొర్రెల కాపరి అయిన కొమురయ్య కి సంబంధించిన గొర్రెలకు వాక్సిన్ వేస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వర్షాకాలం కావడంతో మూగజీవాలకు వ్యాధులు ప్రబలకుండా కాపరులు తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు. పశువైద్య డాక్టర్లు సకాలంలో వచ్చి వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. గ్రామాలలో క్యాంపులు నిర్వహించి, సకాలంలో జీవాలకు టీకాలు వేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా గొర్రెల కాపరులు కలెక్టర్ ను గొంగడి, గొర్రె పిల్లతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి మోతిలాల్, సిబ్బంది పాల్గొన్నారు.



# ఆగస్టు 2 ఛలో కొడంగల్

**బొంపల్లి వెంకటేష్ మాదిగ**

**దోమ, ప్రజా దర్బార్, (జూలై 31)**
పెన్షన్ దారులారా ఆగస్టు 2న పెన్షన్ల పెంపు సాధన కొరకై వేలాదిగా తరలి రావాలని దోమ మండల యంఆర్పిఎస్ ఉపాధ్యక్షులు బొంపల్లి వెంకటేష్ మాదిగ అన్నారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పెన్షన్ల పెంపు సాధన కోసం జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఆగస్టు 2న కొడంగల్ లో వికలాంగుల చేయూత పెన్షన్ దారుల సభను విజయవంతం చేయాలనీ, అదే విధంగా పరిగి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని కోరారు.రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోని తక్షణమే వృద్ధుల, వితంతువుల పెన్షన్ నాలుగు వేయిల రూపాయలుగా,వికలాంగులకు ఆరు వేయిల రూపాయల పెన్షన్ల పెంపు సాధనకై చేపడుతున్న ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యంఎస్పి ఏపీ అధ్యక్షులు డాక్టర్ విశ్వనాథ్ మాదిగ,యంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ,యంఆర్పిఎస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, బొంపల్లి గ్రామ యంఆర్పిఎస్ ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్,వికలాంగుల అధ్యక్షులు.కే అంజనేయులు,ఉపాధ్యక్షులు ఏం.శ్రీనివాస్, అప్రోచ్ ఖాన్, పెన్షన్ దారులు,తదితరులు పాల్గొన్నారు.



### మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని ప్రారంభించిన ఎస్పీ




**నల్లగొండ జులై 31 (ప్రజాదర్బార్)**
జిల్లా క్లూస్ టీమ్ కి కేటాయించిన నూతన మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రారంభించి మాట్లాడారు. ఇక నుంచి నేరం జరిగిన ప్రదేశానికి క్లూస్ టీం త్వరితగతిన చేరుకొని,నేర నమూనాలను సేకరించుటకు నూతన సాంకేతిక టెక్నాలజీతో డి.ఎన్.ఎ.శాంపిల్ కలెక్షన్ కిట్, రక్త నమూనా మరియు సేమన్ కలెక్షన్ కిట్, నార్కోటిక్ డిటెక్షన్ కిట్, పేలుడు పదార్థాల డిటెక్షన్ కిట్, ఎల్.ఈ.డీ. సెర్చ్ లైట్, గ్యాస్ డిటెక్టర్, నేర ఆధారాలను భద్ర పరచి ఫోరెన్సిక్ సేఫ్ డ్రాయింగ్ క్యాబినెట్ లాంటి అన్ని సదుపాయాలు ఈ వాహనంలో కలిగి ఉంటాయని అన్నారు. ఎప్పుడైన హత్యలు,మానభంగాలు, అనుమానస్పద మరణాలు,




మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, దొంగతనాలు జరిగినప్పుడు ఈ పరికరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుంటూ నేర దర్యాప్తు విషయంలో కచ్చితమైన ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. అన్ని సదుపాయాలు ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనం లో ఉండడం వలన నేర పరిశోధన సులభతరం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్ ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, డిసిఆర్బి సీఐ శ్రీను నాయక్,ఆర్.ఐ లు సూరప్ప నాయుడు,సంతోష్,నరసింహ క్లూస్ టీమ్ ఇంచార్జి ఎస్.ఐ శివ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు

# దరఖాస్తుల ఆహ్వానం

**ప్రిన్సిపాల్ కేసరి సంతోష్ కుమార్**



**ముత్తారం,జులై31(ప్రజాదర్బార్)**
ముత్తారం మండలంలోని దర్యాపూర్ మోడల్ స్కూల్లో ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ తెలిపారు. ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఖాళీగా ఉన్న సీట్లలో దరఖాస్తు చేసుకునే విద్యార్థులు స్టడీ సర్టిఫికేట్ టి సి ఆధార్ కార్డు లు మోడల్ స్కూల్ లో సమర్పించి త్వరగా అడ్మిషన్ తీసుకోవాలని అన్నారు.అడ్మిషన్లు పూర్తిగా ఫస్ట్ కం ఫాస్ట్ సర్వ్ ఆధారంగా ఇవ్వబడతయని అన్నారు బాలికలకు 9వ తరగతి నుండి హాస్టల్ వసతి ఉంటుందని ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సంతోష్ కుమార్ తెలిపారు.

### రైల్వే శాఖ జిల్లా అభివృద్ధిపై

# ప్రత్యేక సమావేశం

**పలు సమస్యలను డిఆర్ఎం దృష్టికి తీసుకెళ్లిన సభ్యులు మొగిలిపల్లి భూమేష్ గుప్తా**




**కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి జులై 31**
రైల్వే శాఖ డిఆర్ఎం ఆధ్వర్యంలో ప్రత్యేక డి ఆర్ యు సి సి సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు. ఈ సమావేశంలో డి ఆర్ యు సి సి సభ్యులు మొగిలిపల్లి భూమేష్ గుప్తా పలు సమస్యలను డిఆర్ఎం దృష్టికి తీసుకెళ్లారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో రైల్వేస్టేషన్లో సమస్యలపై డిఆర్ఎం లోకేష్ వైష్ణయ్ మాట్లాడుతూ కామారెడ్డి రైల్వే స్టేషన్ కు సంబంధించిన స్థానిక అశోక్ నగర్ కాలనీలోని రైల్వే గేట్ సమస్యలపై త్వరలో ఓ నిర్ణయం తీసుకుంటామని ఆయన అన్నారు. అంతే రైల్వే స్టేషన్ లో ఉన్నటువంటి సమస్యలు ప్లాట్ఫారం వెడల్పు చేయడం సెకండ్ ఫ్లాట్ ఫామ్ లో బుకింగ్ కౌంటర్ వర్తక వ్యాపారస్తుల కొరకు ముంబై నుండి వెళ్లే వారికి కామారెడ్డి టికెట్ బుకింగ్ కౌంటర్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిసిఎం సెక్రటరీ అనిరుద్ పమర్ డి ఆర్ యు సి సి సభ్యులు పాల్గొన్నారు.



## వరద ప్రవాహానికి
# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సీఐ చరమంద రాజు**



**హుజూర్నగర్ జులై 31 ప్రజా దర్బార్**

హుజూర్నగర్ నియోజక వర్గంలో ఉన్న కృష్ణా పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరిక నాగార్జునసాగర్ నీటిపారుదల ప్రాజెక్టు డ్యాం గేట్లు ఎత్తడంతో నీటి ప్రవాహ వరద అతివేగంతో దిగువ ప్రాంతానికి రావడం జరుగుతుంది హుజూర్నగర్ నియోజకవర్గంలో పాలకీడు మండలం, మఠంపల్లి చింతలపాలెం మండలంలో ఉన్న కృష్ణ నది ఆనుకొని ఉన్న గ్రామాలు వెంటనే అప్రమత్తమై సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి పశువులు మేపటం కోసం, వ్యవసాయ మోటార్లు కోసం, చేపల వేట కోసం నీటి మీద ఎలాంటి రవాణా చేయడానికి కృష్ణా నది దగ్గరకు వెళ్లేందుకు ప్రయత్నించవద్దు.అధికారుల సహకారం సూచనల మేరకు ఎప్పటికప్పుడు స్పందించాలి. ఈ మేరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంటనే పోలీసు అత్యవసర సేవా విభాగం 100 డైల్ ను వినియోగించుకోవాలి అని హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు తెలియజేశారు.

## ముధోల్ నియోజకవర్గంలో
## పలు మండలాల దేవాలయలకు పెద్ద పీట

**ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్**



**ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, జూలై 31(ప్రజా దర్బార్):**

నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం లోని పలు మండలాల్లోకుబీర్ మండలంలోని పార్డి గ్రామ రాజ రాజేశ్వర స్వామి ఆలయానికి మంజూరు 30 లక్షలు టెండర్ %ళి23660618

% లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామ రామాలయనికి మంజూరు 50లక్షలు టెండర్ 38964658

కుంటాల మండలంలోని లింభా గ్రామ శివాలయ టెంపుల్ మంజూరు 12 లక్షలు టెండర్ 8905438

తానూర్ మండలంలోని

మొగ్లి గ్రామ శ్రీకృష్ణ మందిరానికి మంజూరు 40 లక్షలు టెండర్ 31609318

మాలింగి గ్రామంలో మహలక్ష్మి అయలానికి మంజూరు 30 లక్షలు టెండర్ 23809578

తానూర్ మండల కేంద్రంలో శ్రీ పెద్దమ్మ ఆలయనికి మంజూరు 30 లక్షలు టెండర్ 23324628

బైంసా మండలంలోని కుంసర గ్రామంలో మంజూరు 12 లక్షలు, టెండర్ 898990 ఆలయాలకు నిధులు మంజూరు అయ్యాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆర్ యుబి, ఆర్ ఓబి
## పనులు త్వరగా చేపట్టాలి

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



**మల్కాజిగిరి, జూలై 31, (ప్రజాదర్బార్):**

మల్కాజిగిరి నియోజకవర్గంలోని ఆర్ యు బి, ఆర్ ఓబి పనులు త్వరగా చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. గురువారం ఆయన, సికింద్రాబాద్ డీఆర్ ఎం గోపాలకృష్ణన్, సౌత్ సెంట్రల్ రైల్వే చీఫ్ ఇంజ నీర్ నాగభూషణం లను మర్యాద పూర్వకం గా కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనికి సికింద్రాబాద్ డిఆర్ఎం, రైల్వే చీఫ్ ఇంజనీర్ రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలోని భూదేవి నగర్ (ఆల్వాల్) రైల్వే స్టేషన్ పాదచారులకు దారి కొరకు అడిషనల్ గేటు ఏర్పాటు చేయాలని, శ్రీనగర్ కాలనీలో (మౌలాలి) డ్రైనేజీ కొరకు ఐలా స్థలం గుండా వెళ్లేందుకు అనుమతి తీసుకొని డ్రైనేజీ పైపులైను వేయాలని, తాళ్లబస్తీ కాలనీ (ఈస్ట్ ఆనంద్ బాగ్ ) లో రైల్వే కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని, వాజ్ పేయినగర్,నేరేడ్ మేట్ (బీపి 8) అర్ యు బి పనులు త్వరగా చేపట్టాలని,అదేవిధంగా చంద్రగిరి (వినాయక్ నగర్ ) కాలనీలో రైల్వే స్థలంలో నీరు నిల్వ ఉన్నచోట డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచా లని తన వినతిపత్రంలో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎ స్ నాయకులు జెఎసి వెంకన్న, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, చిన్నయాదవ్, ఉస్మాన్, వంశీముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, బంటి, భరత్,దినేష్ తదితరులు పాల్గొన్నారు.



## 5లక్షల్లోనే ఇంటి నిర్మాణం
# పనులు పూర్తి చేసుకోవాలి

**మేస్త్రీలకు అధికంగా చెల్లించకండి**

**అవసరమైన మేర మాత్రమే స్టీల్‌ను వాడుకోవాలి**

**గృహ ప్రవేశాలకు సిద్ధంగా ఉండాలి**

**యాదాద్రి(భువనగిరి) జులై 31 (ప్రజాదర్బార్)**

5 లక్షల రూపాయల్లోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని హౌసింగ్ కార్పొరేషన్ ఎండి వి.పి గౌతం తెలిపారు. గురువారం భువనగిరి ఆలేరు నియోజకవర్గల లోని పలు మండలాలైన తుర్కపల్లి మండలంలోని వాసలమర్రి, బీబీనగర్ మండలం కొండమడుగు, బొమ్మలరామారం మండలంలోని నాగినేనిపల్లి, మేడిపల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ముఖాముఖీ గా మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. సొంత ఇంటిని కలను నిజం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని నిర్మాణపు పనులను వేగవంతం పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ హౌసింగ్ డిపార్ట్ మెంట్ కార్యదర్శి, హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ వి.పి గౌతం సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం అమలు తీరును పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్లను పరిశీలిస్తూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన 5 లక్షల రూపాయలతోనే, అన్ని వసతులతో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవచ్చని వివరిస్తూ, స్థానికంగా మేస్త్రీలకు చెల్లిస్తున్న ఛార్జీలను అడిగి తెలుసుకున్నారు. మేస్త్రీలకు చెల్లింపులు అధికంగా ఉన్నాయని వాటిని తగ్గించుకోవాలని తెలిపారు. లబ్ధిదారులకు సూచిస్తూ, ఒకటి రెండు చోట్ల నిర్మాణపు పనుల్లో 16 ఎంఎం స్టీల్ వాడకాన్ని గమనించి 12 ఎంఎం స్టీల్ ను వాడితే సరిపోతుందని మేనేజింగ్ డైరక్టర్ తెలిపారు. అలాగే పునాదుల వరకే పిల్లర్లను (షార్ట్ పిల్లర్ విధానం) నిర్మించినా ఇళ్లు ధృడంగా ఉంటాయని, వాటిపై భవిష్యత్తులో మరో అంతస్తు వేసినా తట్టుకునే సామర్థ్యం ఉంటుందని లబ్ధిదారులకు తెలియచేస్తూ, నిర్మాణపు పనులను ప్రణాళిక బద్ధంగా చేపట్టాలన్నారు. అలాగే ఇసుక ,సిమెంట్ తదితర వాటి లభ్యతపై కూడా ఆయన అడిగి తెలుసుకున్నారు. యాదగిరి గుట్ట ప్రాంతంలో నిర్మాణంలో ఉన్నమోడల్ హౌజ్ ను సందర్శించి,దానిని పనులను త్వరగా పూర్తి చేసి, హౌసింగ్ కార్యాలయంగా వినియోగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కృష్ణారెడ్డి,హౌసింగ్ కార్పొరేషన్ ఈ డి.విజయసింగ్, ఎంపిడివో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## వెల్దండ మోడల్ స్కూల్‌ను
# తనిఖీ చేసిన డీఈవో రమేష్ కుమార్




**వెల్దండ జూలై 31( ప్రజాదర్బార్ )**

మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ ను గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల కు అందుతున్న సౌకర్యాలను మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. బాలికల వసతిగృహాన్ని తనిఖీ చేసి వసతులపై ఆరా తీశారు. విద్యార్థులకు మెరుగైన భోజనాన్ని అందించాలని సూచించారు. గత సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో మోడల్ స్కూల్ లో ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉందని ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో 100 % ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, డిఇఓ రమేష్ కుమార్ ఆదేశించారు. ఇంటర్ సబ్జెక్టుల్లో విద్యార్థులు ఫెయిల్ అయితే అందుకు బాధ్యులైన సబ్జెక్టు ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్ నిలుపుదల తో పాటు చర్యలు ఉంటాయన్నారు. అనంతరం కోట్రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన తనిఖీ చేశారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులతో డీఈవో మాట్లాడుతూ ప్రాథమిక తరగతులకు బోధించే ఉపాధ్యాయులు తరగతి వారి అభ్యాసనపై దృష్టి సారించాలని సూచనలు చేశారు. ఇందులో పలు వురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అంతకుముందు పెద్దాపూర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు పదవీ విరమణ కార్యక్రమానికి డిఇఓ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రుడు నాయక్, జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు శ్రీధర్ మంజుల తదితరులు పాల్గొన్నారు



## మంథని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్
# యూనియన్ అధ్యక్షునిగా గడిపెల్లి మల్లేష్

**మంథని, జూలై 31, (ప్రజాదర్బార్ )**

సిఐటియు అనుబంధ సంఘమైన మంథని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షునిగా గడిపెల్లి మల్లేష్ గురువారం రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. మంథని మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాలుగవ మహాసభ సందర్భంగా సభ్యులంతా కలిసి గడిపెల్లి మల్లేష్ ను ఎన్నుకున్నట్లు ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా గడిపల్లి మల్లేష్ మాట్లాడుతూ మంథని మున్సిపాలిటీ కార్మికులు స్థానికంగా ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించుకున్నామని ఇక ముందు సైతం తమ హక్కులను పరిరక్షించు కుంటామన్నారు.. ఇదే పోరాట స్ఫూర్తితో రానున్న కాలంలో మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికై రాజి లేని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. తనను రెండవసారి అధ్యక్షునిగా ఎన్నుకున్న కార్మికులకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నా మన్నారు. ఈ సమావేశంలోనే గౌరవ అధ్యక్షులుగా బూడిద గణేష్, చింతల గోవింద్, ప్రధాన కార్యదర్శిగా చిప్పకుర్తి చందు, గౌరవ సలహాదారులుగా వడ్లకొండ దేవేందర్, ఇరుగాల వేణును ఎన్నుకున్నారు.

గడిపెల్లి మల్లేష్ ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు



# ప్రతి ఉద్యోగికి పదవి విరమణతప్పదు




**చేవెళ్ల, జులై 31(ప్రజాదర్బార్):**

వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగులకు పదవి విరమణ తప్పదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయ వరయూరి రవీందర్ పదవి విరామం పొందిన సందర్భంగా చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయ సూప రింటెండెంట్ వరయూరి రవీందర్ ఉద్యోగ పదవీ విరమణ ఆత్మీయ సభ సన్మాన కార్యక్రమం రంగారెడ్డి జిల్లా,చేవెళ్ల నియోజకవర్గం కేంద్రం లోని ఈశ్వరి బ్యాంకెట్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పలువురు శాలువా లతో సత్కరించి, పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంయుక్తంగా మాట్లాడుతూ విధి నిర్వహణలో ఆయన చేసిన సేవలు ఎంతో ఘనీయమని మరువలేనివని కొనియాడారు. పదవీ విరమణ అనంతరము కుటుంబ సభ్యులు అయురారోగ్యాలతో ఉండాలని, పిల్లల భవిష్యత్తు బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో అధికారులు, ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీధర్ బాబు ఆదేశాలతో
# బోరు ఏర్పాటు

**హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**



**ముత్తారం,జులై 31(ప్రజాదర్బార్)**

ముత్తారం మండలంలోని సీతంపేట గ్రామంలోని హనుమాన్ టెంపుల్ వద్ద రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవరాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో బోర్ ఏర్పాటు చేశారు.గత కొద్ది సంవత్సరముల నుండి హనుమాన్ టెంపుల్ వద్ద సుమారు100 మంది హనుమాన్ భక్తులు బ్రహ్మం గారి భక్తులు దీక్ష తీసుకుంటున్నారూ.వారికి అక్కడ నీరు లేక స్నానాలకు త్రాగడానికి ఇబ్బంది పడుతున్నా విషయాన్ని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకు వెళ్లగా స్పందించి బోర్ వేయించడం పట్ల హనుమాన్ భక్తులు బ్రహ్మంగారి భక్తులు సీతంపేట గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఐ టి శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు కు టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు కి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీకి గ్రామ కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పులిపాక నగేష్,మాజీ సర్పంచులు లింగం రామయ్య,గంగుల రాజలింగు,ఇరుగురాల రాజమల్లు,గ్రామ శాఖ అధ్యక్షులు కూరాకుల పర్వతాలు,కాంగ్రెస్ నాయకులు ఇండ్ల సది,మామిడి సంపత్,గంగుల కుమార్,ఇందారపు నవీన్,లింగం చంద్రయ్య,రావుల రాజ్ కుమార్,రావుల కుమారస్వామి,గంగుల రాజయ్య,బండి శంకర్,మామిడి రామయ్య,బియ్యాల కిరణ్,గ్రామస్తులు జక్కుల ముత్తయ్య,కూరాకుల ఓదెలు,జక్కుల ఓదెలు,ఇండ్ల ఓదెలు,లింగం రాజయ్య,లింగం మల్లయ్య,నునేటి ఓదెలు,పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే
# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం

**గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కూడా ఇచ్చిన పాపాన పోలే**

**ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 55 వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు**



**మెట్పల్లి టౌన్ జులై 31 (ప్రజా దర్బార్)**

జగిత్యాల జిల్లా మెట్టుపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జువ్వాడి కృష్ణారావు అధ్యక్షతన నిర్వహించిన పత్రిక సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు అనంతరం మంత్రి మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఒక్క నూతన రేషన్ కార్డు మంజూరు చేయలేదని కనీసం దరఖాస్తు స్వీకరణ కూడా చేపట్టలేదన్నారు కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో సివిల్ సప్లై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చొరవతో జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 55 వేల మందికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని అందులో ముఖ్యంగా కోరుట్ల నియోజకవర్గానికి 11 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామన్నారు మరో 14 వేల మంది పేర్లను రేషన్ కార్డులలో నూతనంగా యాడ్ చేయడం జరిగిందన్నారు గత ప్రభుత్వం చేయలేని పనిని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజలు కూడా సన్న బియ్యంతో కడుపునిండా తినాలని సంకల్పంతో నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల అందజేయడం జరుగుతుందన్నారు నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు నిరుద్యోగ యువకులకు ఇప్పటివరకు 60 వేల మందికి ఉద్యోగం ఇవ్వడం జరిగిందన్నారు గత ప్రభుత్వంలో రైతు రుణమాఫీ చేయలేదు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యాధిలోనే రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేయడం జరిగిందని అలాగే 9 రోజుల వ్యవధిలో 9కోట్ల రూపాయల రైతు భరోసా అందజేసిందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో గత ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా కులగనన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపి గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి పంపించడం జరిగిందన్నారు ప్రతిపక్షాలు దీని రాద్ధాంతం చేయడం తగదన్నారు బీసీ కులగనన ఎస్సి ఎబిసి వర్గీకరణ కు ప్రతిపక్షాలు ఎందుకు సహకరించడం లేదని ప్రశ్నించారు జిల్లా వ్యాప్తంగా మంత్రి శ్రీధర్ బాబు జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లతో కలిసి పనిచేసి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పట్టణాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా కృషి చేస్తామన్నారు స్వర్గీయ మాజీ మంత్రి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి తప్ప కోరుట్ల నియోజకవర్గంలో గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో చేసింది శూన్యం అన్నారు. తండ్రికి తగ్గ తనయులుగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నారని కొనియాడారు ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### అంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో

## ఘనంగా బోనాల పండుగ



**నేరేడుచర్ల ప్రజా దర్బార్ న్యూస్:** శ్రావణమాస బోనాల పండుగను గురువారం నేరేడుచర్ల లోని శ్రీ అంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థినిలు బోనం ఎత్తుకొని గ్రామ పురవీధుల్లో డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేసుకుంటూ ఊరేగింపు నిర్వహించారు.



పాఠశాలలో అమ్మవారికి బోనాలు సమర్పించి పూజలు నిర్వహించారు.



అనంతరం విద్యార్థులు ఆటపాటలతో నృత్యాలు నిర్వహించి అలరించారు.



ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అలక సైదిరెడ్డి,



ఉపాధ్యాయులు షేక్ యాకూబ్, జానకి రాములు, నాగ ప్రసాద్,



వీరాంజనేయులు, ఆదినారాయణ, జనార్ధన్ ,నాగరాజు, రవీందర్ రెడ్డి, నగేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### డబుల్ బెడ్రూం ఇళ్లల్లో

## పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**మౌలిక సౌకర్యాలన్నీ కల్పించాలి**

**విధుల్లో అధికారులు**

**అలసత్వం వహించవద్దు**

**పనుల్లో నాణ్యతా**

**ప్రమాణాలు పాటించాలి**

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను**

**అన్ని హంగులతో రెడీ చేయండి**

**ఇందుకు తగిన సహకారం అందిస్తాం**

**అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌తో కలిసి చింతకుంట డబుల్ బెడ్రూం ఇళ్ల పరిశీలన**



**ప్రజాదర్బార్, కరీంనగర్ బ్యూరో:** కొత్తపల్లి మండలం చింతకుంట లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు.. అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న పనులన్నీ సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. వాటిని అన్ని విధాలుగా రెడీ చేయాలని పేర్కొన్నారు. గురువారం కొత్తపల్లి మండలం చింతకుంటలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పరిశీలించారు. పెండింగ్లో ఉన్న పనులపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఇందుకు గల కారణాలపై ఆరా తీశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఇంకా ఏమేమి పనులు పెండింగ్లో ఉన్నాయని వాకబు చేశారు. పెండింగ్లో ఉన్న పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. వాటికి అధిక ప్రాధాన్యత ఇస్తూ సత్వరమే పూర్తి చేయాలనీ, డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లకు అన్ని హంగులు కల్పించి రెడీ చేయాలని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ లకు ఎక్కడా ఏమి అవసరం ఉన్నా వాటి పనులు చేపట్టాలనీ, ఇందులో ఉదాసీనంగా ఉండవద్దని అధికారులకు సూచించారు. ఇందుకు పనులకు సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేసి అధికారులకు అందించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. దాదాపు 660 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందనీ, ఇందులో పెండింగ్ పనులను పూర్తి చేయాలని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఏర్పాటు చేయని చోట తలుపులు..ఫ్లోరింగ్ నిర్మాణం.. విద్యుత్ వైరింగ్.. గ్రిల్స్ ఏర్పాటు చేయాలనీ, ఇంకేమైనా పనులు ఉన్నా వాటిని చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. పనులకు సంబంధించిన అంశంపై తాము సహకరిస్తామనీ, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సకల వసతులు కల్పించి, అన్ని హంగులతో రెడీ చేయాలని ఆదేశించారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన పనులపై మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పనులు పెండింగ్లో పెట్టడానికి గల కారణాలు.. ఏమేం పనులు చేపట్టాలి.. ఇంకా ఎన్ని రోజుల సమయం పడుతుంది. ఎంత నిధుల అవసరమవుతాయి.. అనే అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను అధికారులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా అధికారులు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దనీ, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలనీ అలసత్వం వహించవద్దని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్. ఆర్ అండ్ బి ఈఈ నరసింహా చారి పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పాత మసీదు స్థలంలో షాదీఖానా నిర్మించండి

**అనుమతి లేకుండా ఇండ్ల మధ్య మసీదు ఏర్పాటు బాధాకరం**

**విలేకరుల సమావేశంలో బాధితుడు మహబూబ్ అలీ ఆవేదన**

**ఖమ్మం ప్రతినిధి, జూలై 31 (ప్రజాదర్బార్) :** ఖమ్మం నగరం 14వ డివిజన్ లోని గొల్లగూడెం బొడ్రాయి సెంటర్ లో ఇండ్లమధ్య నిర్మించబడిన పాత మసీదు స్థలంలో షాదీఖానా, ఉర్దూ మదర్సా, కమ్యూనిటీహాల్ లాంటివి నిర్మించి ముస్లిం ప్రజలందరికి ఉపయోగపడేవిధంగా చేయాలని గొల్లగూడెం గ్రామానికి చెందిన మహమ్మద్ మహబూబ్ ఆలీ కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహమ్మద్ ఆలీ మాట్లాడుతూ... ఖమ్మం నగరం 14వ డివిజన్ (గొల్లగూడెం) లోని బొడ్రాయి సెంటర్ లో ఇళ్ల మధ్యలో మా ఇంటిని అనుకోని ఉన్న పాత మసీదును తొలగించి అనుమతులు లేకుండా మాకు ఇబ్బంది కలిగే విధంగా మా ఇంటి వైపు పెద్ద పెద్ద కిటికీలను, మెట్లను నిర్మించడం వలన ఇంట్లో స్త్రీలు బయటికి వచ్చి స్వేచ్ఛగా పనిచేసుకోవటానికి ఇబ్బందులు పడుతున్నారు. ఈ మజీద్ స్థలం చాలా తక్కువగా ఉన్నదని భావించి ముస్లిం పెద్దలు, ముస్లిం ప్రజలు ఈ మజీద్ కు అతి సమీపంలో కేవలం 150 అడుగుల దూరంలో కొత్త మసీదును నిర్మించుకొని ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ప్రార్థనలో చేస్తున్నారన్నారు. మళ్లీ పాత మసీదు స్థలంలో అనుమతులు లేకుండా మా ఇంటిని అనుకోని మాకు ఇబ్బంది కలిగే విధంగా మసీదు నిర్మాణం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పాత మసీదు ఉన్నప్పుడు మైకుల ద్వారా భారీ శబ్దాలతో ఆజా, శుక్రవారం భక్తి ప్రసంగాలు చేసేటప్పుడు మా ఇంట్లో పిల్లలు, వృద్ధులు, స్త్రీలు మేమంతా ప్రశాంతంగా ఉండలేక చాలా ఇబ్బందుల పాలై మానసికంగా, శారీరకంగా, గుండె జబ్బుల పాలై కష్టాలు పడుతున్నామని బాధను వ్యక్తం చేశారు. ఈ మసీదును మా ఇంటి ఆనుకొని కనీస దూరం పాటించకుండా నిర్మించవద్దని కమిటీ వారిని ప్రాధేయపడ్డ ఫలితం లేకుండా పోయిందన్నారు. ఖమ్మం నగర మునిసిపల్ అధికారులకు, జిల్లా కలెక్టర్ కు ఈ విషయమై పిర్యాదు చేశామన్నారు. సంబంధిత జిల్లా అధికారులు స్పందించి మా బాధను అర్థం చేసుకుని న్యాయం చేయాలని వేడుకున్నారు.



### ఘనంగా సిపిఐ ఎంఎల్

## లింగన్న ఆరో వర్ధంతి సభ




**ములకలపల్లి జులై 31(ప్రజాదర్బార్)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లోని ములకలపల్లి మండలంలోని గుట్ట గూడెం గ్రామంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు లింగన్న ఆరో వర్ధంతి సభ కృష్ణ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ కే ఉమర్ మాట్లాడుతూ ప్రజల కోసం ఆదివాసి హక్కుల కోసం పోరాడుతున్న పూనం లింగన్నను పోలీసులు పట్టుకొని కాల్చి చంపి బూటకపు ఎన్కౌంటర్ కథలల్లారని కామ్రేడ్ లింగన్న నిత్యం ప్రజల పక్షాన పనిచేస్తూ పోడు భూముల రక్షణ కోసం ఆదివాసీల హక్కుల కోసం అలుపెరగని పోరాటాలు చేశారని తెలియజేసారు. కొత్తగూడెం జిల్లాలోని అనేక ప్రాంతాల్లో ఉద్యమ ప్రాంతాల్లో తిరిగి ప్రజల్ని చైతన్యవంతం చేస్తూ విప్లవ బాటలో నడిచారని కసాయి పాసిస్తూ ప్రభుత్వం లింగన్నను దారుణంగా హత్య చేశారని ప్రజల మనిషిని హత్య చేస్తే ప్రజలే ఈ రాజ్యంపై తిరగబడ్డారని నిత్యం ఆదివాసీల పక్షాన పని చేస్తున్న నాయకుడిని అన్యాయంగా కాల్చి చంపారని మండిపడ్డారు. లింగన్న ఆశయాలను సాధించాలని ఆయన బాటలో న్యూ డెమోక్రసీ నాయకులు కార్యకర్తలు ప్రజలు భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి మండల నాయకులు వంకా సురేష్, దొబ్బ వెంకటేశ్వర్లు,మడి చంద్రం,బత్తుల నాగరాజు,వెంకటేశ్వర్లు, సున్నం జయకుమార్,కొర్రి వీరస్వామి,మడివి శీను తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చి మొక్కలు లేకుండా చూడాలి

**తాండూర్, (బెల్లంపల్లి), జూలై 31 (ప్రజా దర్బార్)** వర్షాకాలంలో రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఎంపీ ఓ అనిల్ కుమార్ అన్నారు. గురువారం తాండూర్ మండలం అచులాపూర్ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించచారు. స్టాట్యూటరీ మరియు వాటర్ సప్లై రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని పంచాయతీ కార్యదర్శి కల్పనకు సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలోని రోడ్లు మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని రోడ్డుకి ఇరువైపులా పిచ్చి మొక్కలు ఉండకుండా చూసుకోవాలని నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ వాస్ వేయాలని బైలర్వాల్ స్ప్రే చేయించాలని దోమల వ్యాప్తి చెంద కుండా ఫాగింగ్ చేపించాలని ఆదేశించారు. అనంతరం స్మశాన వాటికను సందర్శించి మొక్కలు లేకుండా శుభ్రం చేయాలని వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబల కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ నర్సరీని సందర్శించి గ్రామపంచాయతీ టార్గెట్ ప్రకారం మొక్కలు నాటాలని మిగిలిన మొక్కలను నర్సరీలో సంరక్షించాలని ఆదేశించారు.




### నూతన రేషన్ కార్డుల పంపిణీపై

## హర్షం వ్యక్తం చేసిన మహిళలు



**యాదాద్రి(బీబీనగర్) జులై 31 (ప్రజాదర్బార్)** బీబీనగర్ మండల పరిధిలోని మహదేవపూర్ గ్రామంలో నూతన రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డులు లేక ఎన్నో రోజుల నుంచి ఎదురు చూస్తున్నామని, ఈరోజు రేషన్ కార్డు రావడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేయడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండెం ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు గాండ్ల రమేష్, తాజా మాజీ ఉప సర్పంచ్ అనిత, గ్రామపంచాయతీ కార్యదర్శి మాధవి, వెంగల భూపాల్ రెడ్డి, చెవుల సత్తిరెడ్డి, బాదినీ ఆంజనేయులు, వెంగళ శేఖర్ రెడ్డి, మునిగాల గంగయ్య, లబ్ధిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇనుప స్క్రాంప్ దొంగలు అరెస్ట్

**హుజూర్నగర్ జులై 31 ప్రజా దర్బార్** మఠంపల్లి గ్రామ పరిధిలో సాగర్ సిమెంట్ ఫ్యాక్టరీ లోని ఇనుప స్క్రాంప్ ను దొంగలించిన దొంగను పోలీసులు పట్టుబడి చేసారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం తెల్లవారు జామున 5 గంటల సమయంలో మేళ్లచెరువు గ్రామంలోని ఎర్రగడ్డ తండా వెళ్ళు దారి వద్ద టీఎస్ 05 ఇఎ 4464 నెంబర్ గల ట్రాక్టర్లో మఠంపల్లి గ్రామంలోని సాగర్ సిమెంట్ ఫ్యాక్టరీ లోని ఇనుప స్క్రాంప్ ను దొంగిలించిన వాన పట్ల మధు తండ్రి వెంకన్న,ఆశోదు దేవా తండ్రి శేఖర్,ఏసుమల్ల మహేంద్ర తండ్రి దుర్గయ్య,రాయ కంటి ఫ్రాన్సిస్ తండ్రి సామేలు నిందితులు మేళ్లచెరువులోని పాత ఇనుప సామాను షాప్ లో అమ్ముటకు తరలిస్తుండగా అట్టి ట్రాక్టర్ ను నిందితులను పట్టుబడి చేసి వారి పైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై పరమేష్ తెలిపారు.

## పట్టేదారుల వివరాలను పారదర్శకంగా విచారణ జరపాలి

**రెండు రోజుల్లో నివేదిక అందించాలి**

**రాష్ట్ర సి.సి.ఎల్.ఏ. కమిషనర్ లోకేష్ కుమార్, సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



**(ప్రజాదర్బార్/ మహబూబునగర్)** రీ సర్వే చేసిన పట్టాదారుల వివరాలు మహనీయులు వివరాలపై పారదర్శకంగా విచారణ జరపాలని రాష్ట్ర సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్, సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు లు ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం సాలార్ నగర్ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన (రీ- సర్వే) కు సంబంధించి తీసుకున్నామని తెలిపారు. ధ్రీ సర్వే చేసిన పట్టాదారుల వివరాలు.. పహాని లోని వివరాలు విచారణ చేయి రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. గురువారం రాష్ట్ర సీసీఎల్ఏ సర్వే సెటిల్మెంట్ కమిషనర్ లోకేష్ కుమార్ హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఏనుగు నరసింహారెడ్డి, ఆర్డిఓ నవీన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు డి. కిషన్ రావు, గండేడ్ తహసిల్దార్ పాల్గొన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ, సర్వే సిబ్బందికి క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులు పూర్తి పారదర్శకంగా.. చట్ట ప్రకారం.. నిబంధనల మేరకు వ్యవహరించాలని కమిషనర్ పేర్కొన్నారు. ఎక్కడా నిర్లక్ష్యం వహించిన అధికారులదే పూర్తి బాధ్యత అని.. ఇందుకు బాధ్యతాయుతంగా పనిచేయాలని కమిషనర్ ఆదేశించారు. నిర్లక్ష్యం వహించినట్లు తెలిస్తే చర్యలు తప్పవని కమిషనర్ పేర్కొన్నారు.

## ములుగు జిల్లా బస్టాండ్ మూసివేత

**డిపో మేనేజర్ రవిచందర్**



**ములుగు, జులై 31(ప్రజాదర్బార్):** ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ నేటి నుండి మూసివేస్తున్నామని డిపో మేనేజర్ రవిచందర్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం టీ జి ఎస్ ఆర్ టి సి ములుగు బస్ స్టేషన్ ను మాడ్రన్ బస్ స్టేషన్ గా నిర్మించడానికి ఆగస్టు 01 నుండి మూసివేసి మాడ్రన్ బస్ స్టాండ్ నిర్మాణం పనులు కొనసాగిస్తామని డిపో మేనేజర్ రవిచందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మాడ్రన్ బస్ స్టాండ్ నిర్మాణం కొరకు మంత్రి సీతక్క కృషి చేసి సమారు 5 కోట్లతో బస్ స్టాండ్ నిర్మాణానికి అనుమతి తీసుకువచ్చారని తెలిపారు. ఈ మాడ్రన్ బస్ స్టాండ్ ములుగు పరిసర ప్రాంతాల ప్రజల సౌఖర్యాలకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థము తాత్కాలిక బస్ స్టేషన్ అన్ని సౌఖర్యాలతో డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ పక్కన నిర్మించబడిందని ప్రయాణికులు సహకరించాలని డిపో మేనేజర్ కోరారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక

FRIDAY, 1 AUGUST 2025

## డెంటల్ హాస్పటల్ ప్రారంభించిన మంత్రి సీతక్క



**ములుగు, జులై 31(ప్రజాదర్బార్):** ములుగు జిల్లా కేంద్రంలో డాక్టర్ మౌనిక డెంటల్ హాస్పిటల్ ను రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు అందుబాటులోకి అన్ని రకాల వైద్య సేవలు అందించడానికి యువ డాక్టర్ లు ప్రయత్నాలు చేయడం సంతోషకరం అని మనం పుట్టిన చోట మన ప్రాంత ప్రజలకు మంచి వైద్యం అందేలా వైద్య సేవలు అందించాలని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ తల్లి దశదినకర్మకు హాజరైన మంత్రి సీతక్క



**తాడ్వాయి/ములుగు జిల్లా, జులై 31(ప్రజాదర్బార్):** తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామానికి చెందిన మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అర్రెం లచ్చు పటేల్ తల్లి అర్రెం ఎల్లమ్మ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో మృతి చెందగా గురువారం అర్రెం ఎల్లమ్మ దశ దిన కర్మకు రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరై వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లచ్చు పటేల్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ మండల ,గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలపై నిరంతర పోరాటం..!

### పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సంపత్ రావు.



**ప్రజా దర్బార్, హుస్నాబాద్ జూలై 31** ఉపాధ్యాయ సమస్యలపై పి ఆర్ టి యు ఆధ్వర్యంలో నిరంతర పోరాటం కొనసాగిస్తామని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ నూతన అధ్యక్షుడు ఎమ్. సంపత్ రావు అన్నారు.

అక్కన్నపేట మండలం జెడ్ పి హెచ్ ఎస్ కేశవాపూర్ లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్న ఎమ్. సంపత్ రావు పీఆర్ టి యూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా నియమితులైన సంద ర్భంగా శుభాకాంక్షలు తెలిపి, హర్షం వ్యక్తం చేసిన మండల పిఆర్ టి యు అధ్యక్షులు తిప్పర్తి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గుగులోతు మల్లేశం. ఈ నియామకానికి సహకారం అందించిన సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మల్లు గారి ఇంద్రసేనారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్ శర్మ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## తండాలలో దాడులు

**ఎల్లారెడ్డిపేట, ప్రజా దర్బార్, జూలై 31** ఈరోజు ఎల్లారెడ్డిపేట మండలంలోని కిష్ట నాయక్ తండ ,అల్మాస్పూర్ తండా, బుగ్గ రాజేశ్వర తండాలలో దాడులు నిర్వహించి 300 లీటర్ల పానకం ధ్వంసం చేసి, 20 కిలోల బెల్లం 10 కిలోల పటిక 20 లీటర్ల గుడుంబా స్వాధీనపరచుకొని మూడు కేసుల నమోదు చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేశామని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు ఈ దాడులలో డి టి ఎఫ్ ఎస్ ఐ శైలజ మరియు సిబ్బంది రాజు కిషోర్ మల్లేష్ వర్మ హమీద్ సుమన్ రాకేష్ లు పాల్గొన్నారు.

గ్రామాలలో నాటు సారా కానీ తయారికి సంబంధించిన ముడి సరుకులు కానీ ఎవరైనా కలిగి ఉన్నట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని ఇందుమూలంగా తెలియజేశారు.



## మెరుగైన వైద్య సేవలు అందించండి

### వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, జులై 31(ప్రజాదర్బార్):** ప్రతీ రోజు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి సీజనల్ వ్యాధుల పై వైద్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

**మంత్రి సీతక్క:**

ప్రివెన్షన్ బెటర్ దెన్ క్యూర్ అనే నినాదానికి బద్ధులై పనిచేయాలని, వైద్యుడుగా కనిపించే దేవుళ్ళని వైద్య శాఖకు తెలుపుతూ, వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ అతి సార టైఫాడ్లపై చికిత్స తో పాటు గ్రామాలలో గ్రామ పెద్దలు యువకుల సమూహంతో అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని, అప్పుడే ప్రజలు వ్యాధి నియంత్రణ పట్ల చైతన్యవంతులు అవుతారని తెలిపారు. దట్టమైన అడవి ప్రాంతాలు, రోడ్డు సౌకర్యం లేని గ్రామాలలో ఉదయాన్నే గ్రామాలకు వైద్య సిబ్బంది చేరి ఇంటింటి సర్వే చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సను అందించి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలని వైద్య సిబ్బందిని సూచించారు. గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వారికి పరీక్షలు, మందులు సకాలంలో అందించాలని అన్నారు. రాబోయే రెండు నెలలు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగి ముఖ్యుడే అని, మానవతా దృక్పథంతో పనిచేయాలని, రోగుల పట్ల ప్రేమ వాత్సల్యంతో వైద్యం అందిస్తే ప్రజలలో వైద్యుల పేర్లు చిరకాల నిలుస్తుందని, వైద్య సిబ్బంది సమయాన్ని పాటించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ములుగు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య సేవలను అందించాలని జనరల్ హాస్పిటల్ ములుగు అధికారులను సూచించారు.

**కలెక్టర్:**

వర్షాకాలం లో వచ్చే వ్యాధులను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఆరోగ్య కేంద్రానికి ముందస్తుగానే నిధులను మంజూరు చేశామని గత సంవత్సర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగానే వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై పటిష్టమైన ప్రణాళికలను తయారుచేసుకొని చివరి సర్వే, ఆంటీ లార్వా చర్యలను, నిర్వహిస్తున్నామని హైరిస్కు గ్రామాలను ముందస్తుగానే గుర్తించి ఆ గ్రామాలలో దోమల నియంత్రణకై యాంటీ లార్వా స్ప్రే మరియు ఫాగింగ్ లాంటి చర్యలు తీసుకున్నామని దానితోపాటు ప్రతి గ్రామం లో ఇప్పటి వరకే రెండు పర్యాయాలు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించామని ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, ఆశ్రమ స్కూల్లో కూడా వైద్య శిబిరాలను నిర్వహించి విద్యార్థులకు వైద్య చికిత్సలను అందించటంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పోషకాహార ప్రాముఖ్యత మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు,గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ చంద్రశేఖర్,ములుగు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ స్వర్ణ కుమారి, ఏటూరునాగారం డి సి హెచ్ డాక్టర్ జగదీష్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విపిన్ కుమార్, డాక్టర్ క్రాంతి,జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ రణధీర్, డాక్టర్ పవన్ కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు జనరల్ హాస్పిటల్ వివిధ విభాగాల అధికారులు మెడికల్ కాలేజ్ వివిధ విభాగాల ప్రొఫెసర్, డెమో సంపత్, ఆర్ బి ఎస్ కే టీం వైద్యాధికారులు ఎం సి హెచ్ టీం వైద్యాధికారులు, మిడ్ లేవల్ హెల్త్ ప్రొవైడర్స్, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

**బాన్సువాడ ప్రతినిధి : ప్రజాదర్బార్.** బాన్సువాడ పట్టణంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి నివాసంలో గురువారం బాన్సువాడ టౌన్, బాన్సువాడ గ్రామీణ, నసరుల్లాబాద్, బీర్కుర్ మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా మంజూరైన 99 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి. బాన్సువాడ పట్టణం, గ్రామీణ మండలం 46 మంది లబ్ధిదారులకు రూ.46,05,336, బీర్కూర్ మండలం 30 మంది లబ్ధిదారులకు రూ.30,03,480, నసరుల్లాబాద్ మండలం 23 మంది లబ్ధిదారులకు రూ.23,02,668 నగదు చెక్కులు పంపిణీ చేశారు.





ఈ కార్యక్రమంలో నసుల్లాబాద్ తహసీల్దార్ సువర్ణ, బాన్సువాడ తహసిల్దార్ వర ప్రసాద్, గిర్దవార్ లు విజయ్, సాయిలు, అశోక్, బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దుగ్గం శ్యామల, బీర్కూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయిని శంకర్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, నసురుల్లాబాద్ సొసైటీ చైర్మన్ గంగారాం, బుడిమి సొసైటీ చైర్మన్ గంగుల గంగారం, నస్రుల్లాబాద్ మాజీ ఎంపీపీ పాల్త్య విట్టల్, మాజీ ఎంపిటిసి కందిమల్లేష్, నాయకులు వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్, ఏబిబిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ మోహన్ నాయక్, ఏజాజ్, అంజిరెడ్డి, గౌస్ పాషా, మోహన్, భాస్కర్, రాజేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఆర్ఎస్ఐని సన్మానించి ఎస్పీ



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, జులై 31(ప్రజాదర్బార్):** పదవీ విరమణ పొందిన సంపత్ రావు కు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ డిపార్ట్మెంట్లో ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వహిస్తూ సర్వీస్ పూర్తి చేసుకుని గురువారం పదవీ విరమణ చేసిన ఆర్ఎస్ఐ సంపత్ రావు కు జిల్లా కేంద్రంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో ములుగు జిల్లా ఎస్పీ శాలువా కప్పి, జ్ఞాపికను బహూకరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరిష్.పి మాట్లాడుతూ ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వహిస్తున్న ఆర్ఎస్ఐ సంపత్ రావు పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సేవలందించి సర్వీస్ పూర్తి చేసుకుని ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందారని శుభాకాంక్షలు తెలియ జేశారు. సుధీర్ఘ కాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువ మని, ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్ర దించవచ్చని అన్నారు " పోలీసు రిటైర్ మెంట్ కేవలం వారి వృత్తికే, కాని వారి వ్యక్తిత్వానికి కాదు" అని కొనియాడారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్, ఆర్ఐ లు స్వామి, తిరుపతి, వెంకటనారాయణ, పదవి విరమణ పొందిన సంపత్ రావు కుటుంబ సభ్యులు, తోటి సిబ్బంది పాల్గొన్నారు.

## జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో వైద్యానికి ఆర్థిక సహాయం



**బెల్లంపల్లి, జూలై 31(ప్రజాదర్బార్)** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన మేడి వినయ్ అనే యువకుడి కుటుంబ సభ్యులకు 24వేల రూపాయల చెక్కును జనహిత సేవా సమితి సభ్యులు గురువారం అందజేసారు. ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతు బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన వినయ్ కు 27న ఆదివారం రాత్రి 7గంటల సమయంలో బెల్లంపల్లి సాయి బాబా గుడి దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయలై ప్రాణాపాయ స్థితిలో మంచిర్యాల లోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. తండ్రి శ్రీనివాస్ కూలి పని చేస్తు బాధితుడు వంట పని క్యాటరింగ్ చేస్తు జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. ఆ కుటుంబానికి వైద్య ఖర్చులు ఆర్థిక భారం కావడంతో జనహిత సేవా సమితి ద్వారా దాతల నుండి విరాళాలు సేకరించి 24వేల రూపాయల విలువైన చెక్కను బాదితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకారించిన దాతలు ప్రతి ఒక్కరికి పేరు పేరున జనహిత సేవా సమితి తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్,ఉపాధ్యక్షుడు కొట్టె రమేష్,గౌరవ సలహాదారులు పూదరి నగేష్ గౌడ్,సహాయ కార్యదర్శులు గుమ్మల చందు,ఆడె సురేందర్ కార్యవర్గ సభ్యులు గాజుల కైలాష్,మోటపలుకుల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక మరమత్తుల కోసం పది లక్షల రూపాయల చెక్కు

### అందజేసిన మై హోమ్ సిమెంట్



**హుజూర్నగర్ జులై 31 ప్రజా దర్బార్** మేళ్లచెరువు మండల పరిధిలోనిమై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా మేళ్లచెరువు గ్రామ మున్నూరు కాపు కమ్యూనిటీ కోసం కేటాయించిన హిందూ స్మశాన వాటిక ప్రహరీ అర్చి నిర్మాణం చేసినందుకు పది లక్షల రూపాయల చెక్కును సంస్థ ప్లాంట్ హెడ్ యన్. శ్రీనివాసరావు మున్నూరు కాపు కమ్యూనిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ యూనిట్ హెడ్ఎన్. శ్రీనివాసరావు మాట్లాడుతూ సంస్థ సామాజిక బాధ్యత నిధుల నుండి పది లక్షల రూపాయలు అందజేయడం జరిగింది, భవిష్యత్తులో పరిసర గ్రామాల అభివృద్ధి కోసం సంస్థ చేయూతను అందిస్తుందని గ్రామ ప్రజల సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి భిక్షమయ్య కొర్లపాటి లక్ష్మయ్య, కమతం శ్రీనివాసరావు బస్సా ఉపేందర్, బస్సా వెంకటరావు పసుపులేటి బాబు. సాధా కృష్ణయ్య, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రక్తదానం సామాజిక బాధ్యత

### జనచైతన్య ట్రస్ట్



**హుజూర్నగర్ జులై 31 ప్రజా దర్బార్** హుజుర్ నగర్ పట్టణంలోని సింధు హస్పటల్ నందు నేరేడుచర్ల కి చెందిన నకిరేకంటి ప్రసాద్ అనే వ్యక్తి కి సర్జరీ నిమ్మితం రెండు యూనిట్ల ఏ నెగటివ్ రక్తం అత్యవసరంగా కావాలి అని నగేష్ జనచైతన్య ట్రస్ట్ సభ్యులకి తెలియచేయడంతో, వెంటనే ట్రస్ట్ సభ్యులు స్పందించి ఏ నెగటివ్ బ్లడ్ గ్రూప్ డోనర్ లు అనిల్ సీతారాంపురం కి చెందిన రాజు లతో మాట్లాడి.. రెండు యూనిట్ల ఏ నెగటివ్ బ్లడ్ రక్తదానం చేపించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ రక్తదానం సామాజిక బాధ్యత, ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం ఉంటే రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలి. రక్తదానం చేయడం ద్వారా ప్రాణాపాయస్థితిలో ఉన్న వారినీ కాపాడుకోవచ్చు, కష్టాల్లో ఉన్న వారిని కాపాడుకోవడం మనిషి కనీస ధర్మం ఇది తెలుసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలి రక్తదానం అనేది చాలా గొప్ప పని ఎందుకంటే మనం రక్తాన్ని సృష్టించలేం దానం మాత్రమే చేయగలం ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రెండు మూడు సార్లు రక్తదానం చేయొచ్చు జిల్లా వ్యాప్తంగా మేము రక్తదానం చేస్తూ, చేపిస్తూ ముందుకు సాగుతున్నాంఅన్నారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ సభ్యులు పారా సాయి, పిల్లి శివశంకర్, దగ్గుపాటి రమేష్, నవీన్, కాశి విశ్వనాథ్, కె సాయి, జయంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ముమ్మరంగా వాహన తనిఖీలు



**పినపాక, జులై 31, ప్రజాదర్బార్:** అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మావోయిస్టులు తమ ఉనికి కోసం ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా కట్టడి చేయాలనే లక్ష్యంతో తనిఖీలు ముమ్మరం చేసామని ఈ. బయ్యారం సిఐ వెంకటేశ్వర్లు తెలియజేశారు. గురువారం పినపాక మండల వ్యాప్తంగా మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా పోలీసులు వాహనాల తనిఖీలను ముమ్మరంగా నిర్వహించారు. మావోయిస్టు పార్టీ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సోమవారం నుంచి మొదలుకావడంతో పోలీస్ స్టేషన్ల పరిధిలో వాహన తనిఖీలు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రధానంగా ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి మండలంలోకి వచ్చే వాహనాలను, ప్రతి వాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఇతర ప్రాంతాల ప్రవేశించే వాహనాల పైన, అనుమానితులపైనా పోలీసులు నిఘా పెట్టారు. వారోత్సవాల నేపథ్యంలో మావోయిస్టులు అపరిచితులకు ఆశ్రయం కల్పించవద్దని ప్రజలకు సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మల్సూరు, ఈ బయ్యారం పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ ఫర్ స్టేషన్‌ను తనిఖీ చేసిన మేయర్

### చెత్త తరలింపు ప్రక్రియ వేగవంతంగా కొనసాగాలని ఆదేశం



**వరంగల్ ప్రజాదర్బార్ జూలై 31** హన్మకొండ లోని బాలసముద్రం వెహికల్ షెడ్ లో బల్దియా నిర్వహిస్తున్న ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో చెత్త తరలింపు తీరు ను నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గురువారం ఆకస్మికం గా తనిఖీ చేసి చెత్త తరలింపు తీరును అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతం చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ద్వితీయ చెత్త తరలింపు కేంద్రం లోకి చేరే చెత్తను వేగవంతంగా తరలించాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ శానిటరీ ఇన్స్పెక్టర్లు భాషా నాయక్,సురేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

Publisher, Printer, Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad-39 Medchal Malkajgiri District, Telangana State., RNI No. 52925/94, EDITOR : GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax : 040-27201814, Cell: 9440391525, E-mail : prajadarbar94@gmail.com